ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 153 పేజీలు: 8+16 వెల: 6.50

నీట్ (యుజి) రీ ఎగ్జామ్ ఫలితాలు విడుదల 3లో

సిబిఐ అరెస్టుపై హైకోర్టుకు కేజ్రీవాల్ 7లో



## లేదు.. గౌరవించా

### రాహుల్‌కు జవాబిచ్చిన స్పీకర్ ఓం బిర్లా

### ప్రధానికి మీరు తలవంచడమా?

### లోక్‌సభలో స్పీకర్, ప్రతిపక్షనేత మధ్య ఆసక్తికర సంవాదం

**న్యూఢిల్లీ, జులై 1:** ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచినట్లు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక జరిగిన రోజున ఆ ఘటన జరిగినట్లు చెప్పారు. పోడియం వద్ద షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో మోడీ ముందు బిర్లా తలవంచినట్లు రాహుల్ ఆరోపించారు. కానీ తాను షేక్ హ్యాండ్ ఇచ్చిన సమయంలో బిర్లా నిటారుగా నిలుచున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, స్పీకర్ ఓం బిర్లా మధ్య లోక్‌సభలో వాగ్వాదం జరిగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడారు. ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచి నమస్కరించినట్లు రాహుల్ ఆరోపించారు. దానికి స్పీకర్ ఓం బిర్లా బదు లిస్తూ పెద్దలను గౌరవించే సంస్కృతిని తాను పాటిస్తున్నట్లు తెలిపారు. 18వ లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నుకున్న సమయంలో.. ప్రధాని మోడీతో కలిసి తాను కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లానని, షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో తాను ఓ విషయాన్ని >>2

## నీట్ లీకేజిలపై ఉభయసభల్లో విపక్ష కూటమి ధ్వజం 7లో

## 'విపత్తుల' సహాయంలో 'హైడ్రా' కీలకం

### జిహెచ్‌ఎంసి, 27 మున్సిపాలిటీలు, 33 గ్రామ పంచాయతీల పరిధిలో సేవలు

### ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యం.. మూసీ ప్రాజెక్టు పనులు వేగవంతం

### మున్సిపల్, హెచ్‌ఎండిఎ, మూసీ అభివృద్ధి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



సోమవారం అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై1:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు,బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం సాయంత్రం మున్సిపల్ ఆడ్మినిస్ట్రేషన్,హెచ్‌ఎండిఏ,మూసీ డెవెలప్మెంట్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని కూడా అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని ఆదేశించారు. జిహెచ్‌ఎంసీ దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు,33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్(హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డిఐజి స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్‌గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సిఎం చెప్పారు. జిహెచ్‌ఎంసీ,హెచ్‌ఎండిఏ, వాటర్ బోర్డు,సిటీ ట్రాఫిక్,వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్‌లు ఈ విభాగంలో నియమించాలని సూచించారు. కేవలం వరదలు,ప్రమాదాలు సంభవించినప్పుడే కాకుండా ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వ్యవస్థీకరణ జరాగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న చెర్వులు,కుంటలను పరిరక్షించటం,సిటీలోని నాలాలు,ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగ్‌లు,ఫ్లెక్సీల నియంత్రణ,తాగునీటి పైపులైన్లు,విద్యుత్ సరఫరా లైన్లు,డ్రైనేజీలు,వరద నిర్వహణ,ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాలన్నింటిలోనూ ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ,సిబ్బంది,విధులు,నిధుల కేటాయింపు,బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. మూసీ >>2

## వారంలో కేబినెట్ విస్తరణ?

### సీతక్కకు హోం, మరికొందరి శాఖల మార్పులు

### నాగేందర్, రాజగోపాల్ రెడ్డికి కూడా చోటు

### మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై1:** రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ, టిపిసిసి చీఫ్ అంశాలపై తెలంగాణ రాజకీయాల్లో తీవ్రఉత్కంఠ నెలకొంది. త్వరలోనే కేబినెట్ విస్తరణతో పాటు నూతన పీసీసీ చీఫ్ ప్రకటన కూడా ఉంటుందని రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది, ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ సీనియర్ నేత,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో సోమవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఐదారుగురికి కొత్తగా మంత్రివర్గంలో చోటు దక్కనుందన్నారు. శాఖల మార్పులకు సైతం అవకాశం >>2

## కవితకు ఢిల్లీ కోర్టులో నో బెయిల్

### రెండు పిటిషన్లు తిరస్కృతి



**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి మూడున్నర నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఢిల్లీ హైకోర్టులో కూడా ఊరట లభించలేదు. కవిత దాఖలు చేసుకున్న రెండు బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. కవిత బెయిల్ పిటిషన్లపై ఇప్పటికే వాదనలు పూర్తికాగా సోమవారం మధ్యాహ్నం దీనిపై న్యాయమూర్తి స్వర్ణకాంత్ శర్మ తీర్పు వెలువరిస్తూ ఈడీ, సిబిఐ కేసుల్లో ఆమెకు బెయిల్‌ను నిరాకరించారు. ఈ ఏడాది మార్చి నెల 15వ తేదీన కవితను ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదేరోజు కవితను ఢిల్లీకి తరలించి మరుసటి రోజున కోర్టులో హాజరు >>2

## కెసిఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

### విద్యుత్ కమిషన్ యధాతథం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై1:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు హైకోర్టులో చుక్కెదురైంది. జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు సీజే ధర్మాసనం సోమవారం నాడు కొట్టేసింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ కెసిఆర్ పిటీషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తరఫు న్యాయవాదుల వాదనతో హైకోర్టు విభేదించింది. కెసిఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆదిత్య సోంధి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. నిబంధనల మేరకే >>2



సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

## ఆగస్టు 15న ఖైదీల విడుదల

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్

### గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ.. పలు అంశాలపై విస్తృత చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై1:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో 2 గంటల పాటు భేటీ అయ్యారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో లంచ్‌కు భేటీ అయిన సందర్భంగా సిఎం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రి మండలి విస్తరణ,గవర్నర్ కోటాఎమ్మెల్సీల ఎంపిక వ్యవహారం, అసెంబ్లీ సమావేశాలు, యూనివర్సిటీల్లో వీసీల నియామకం, రాష్ట్ర విభజన అంశాలు, ఆర్డినెన్స్‌లు, పలు బిల్లులకు సంబంధించి చర్చించినట్లు సమాచారం. మధ్యాహ్నం 12.45 గంటలకు రాజ్‌భవన్ చేరుకున్న సిఎం రేవంత్‌రెడ్డి... 2.55 గంటల వరకు గవర్నర్‌తో చర్చించారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితుల దగ్గర నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐదు రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసిన రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,ఇతర మంత్రులు,కాంగ్రెస్ పెద్దలతో వరుస భేటీలు జరిపారు. నూతన పిసిసి అధ్యక్షుడి ఎంపిక,మంత్రి మండలి విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌తో సమావేశం కావడం,అదికూడా2గంటలపాటు సుదీర్ఘంగాచర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. >>2



## ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ ఐఎఎస్ శ్రీనివాసరాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై1:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ ఐఎఎస్ అధికారి కెఎస్ శ్రీనివాసరాజు నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మౌలిక వసతులు,ప్రాజెక్టుల సలహాదారుగా శ్రీనివాసరాజు నియామకం అయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం జెఈవోగా సుదీర్ఘ కాలంగా పనిచేసిన కెఎస్ శ్రీనివాస్‌రాజు విఆర్ఎస్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ఐఎఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టిటిడి జేఈవోగా నియమితులయ్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్‌వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా 8 ఏళ్ల రెండు నెలల పాటు పనిచేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలలో జేఈవోగా విధులు నిర్వహించి టిటిడిలో తనదైన ముద్ర వేశారు.


## 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

### విభజన సమస్యలపై చర్చిద్దామని సిఎం రేవంత్‌కు ఎపి సిఎం చంద్రబాబు లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై1:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం లేఖ రాశారు. రాష్ట్ర విభజన అంశాలపై ఈ లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన సమస్యలప పరిష్కారించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈనెల 6న మధ్యాహ్నం హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు. పరస్పర సహకారం తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. విభజన జరిగి పదేళ్ల దాటినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని, అంశాలు పరిష్కారం కాలేదని చంద్రబాబు పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారం అవుతాయని ఏపీ సిఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉమ్మడి అంశాల సామరస్య పరిష్కారానికి ఎదురు చూసున్నట్లు లేఖలో వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు. పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం >>2

## ఇక వడివడిగా ఘోష్ విచారణ



### కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై దర్యాప్తు జరుపుతున్న కమిషన్

### గడువు రెండు నెలలు పొడిగింపుతో 5న రానున్న జస్టిస్

### రూర్కీ, పుణే, ఢిల్లీ ఇంజినీర్ నిపుణులతో ముగిసిన సమాలోచనలు

**హైదరాబాద్, జులై1,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై దర్యాప్తు చేస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ జ్యూడిషియల్ కమీషన్ విచారణ ఇక వడివడిగా కొనసాగనుంది. పిసి చంద్రఘోష్ కమిటీ గడువు జూన్ 30తో ముగిసిపోగా మరో రెండు నెలలు ఆయన విచారణ కమిటి కాలపరిమితి పెంచి ఇటీవలనే తెలంగాణ ప్రభుత్వ క్యారదర్శి రాహుల్ బొజ్జ జివో ఎంఎస్ నెంబర్ 14ను విడుదల చేశారు. 2024మార్చి 14 పిసిఘోష్ విచారణ కమిటిని జూన్30 కాలపరిమితో వేయగా సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా 55 రోజులు ఏ కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేకుండాపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు,అవినీతిపై జూలై రెండోవారం నుంచి వేగం పెంచబోతున్నది. నీటిపారుదలశాఖ అధికారలు, కాంట్రాక్టు సంస్థలు, విజిల్‌బ్లోయర్స్‌నుంచి ఇప్పటికే మౌఖికంగా వాగ్మూలం స్వీకరించడంతోపాటు అఫిడవిట్లరూపంలో కూడా వాటిని రాతపూర్వకంగా నోటరి చేయించి మరీ సేకరించారు. జూన్27వరకు సుమారు 93కుపైగా అఫిడవిట్లుదాఖలు కాగా వాటిని పరిశీలించే పనిని మొదలుపెట్టబోతున్నారు. జూలై 6 తరువాత పిసి ఘోష్ రాష్ట్రానికి వచ్చి ఇక్కడే ఉండి వాటి పరిశీలనపై తన దృష్టిని సారించబోతున్నారని తెలిసింది. జూన్‌రెండోవారం నుంచిఆయన హైదరాబాద్‌కు దూరంగా ఉన్నా రూర్కీ,పూణే,ఢిల్లీలోని నీటిపారుదల నిపుణులు, ఇంజనీర్లతో సమాలోచనలు చేసి మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ళబ్యారేజిల యోగ్యత మరియు లోపాలను నివేదించడానికిఅనువైన సాంకేతిక పరిజ్ఞానం తెలసుకొన్నట్లు తెలిసింది. సాంకేతిక పటిష్టత కాదు ఆర్థికపరమై అవకతవకలపై కాగ్ విజిల్స్‌రిపోర్టును కూడా అధ్యయనం చేశారని తెలిసింది. వారిని కూడా విచారణకు అవసరమైన వివరాలు సేకరించే అవకాశం ఉన్నట్లు తెసింది. జూలై రెండోవారం నుంచి అఫిడవిట్లు పరిశీలిస్తూ బిఆర్‌కెఆర్ భవన్‌లోని కాన్ఫరెన్స్ హాలోలో బహిరంగ చర్చలకు నిపుణులను కూడా ఆహ్వానించి ప్రతివాద >>2

## కొత్త క్రిమినల్ చట్టాలు: హైదరాబాద్‌లో తొలికేసు నమోదు

**హైదరాబాద్,జులై 1, ప్రభాతవార్త:** జూలై ఒకటవ తేదీ అంటే ఆదివారం అర్థరాత్రి నుంచి దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల కింద తెలంగాణలో మొదటి కేసు సోమవారం ఉదయం నమోదయ్యింది. నంబర్ ప్లేట్ లేకుండా వెళుతున్న ద్విచక్ర వాహనదారులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్ 281 ఎంవి యాక్ట్ కింద డిజిటల్‌గా ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. చార్మినార్ పరిధిలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వెళుతుండడాన్ని గుర్తించారు. వీరిద్దరి పేర్లు గిల్, వీరు. వీరిద్దరు కార్మికులుగా తేలింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు >>2



సోమవారం న్యూఢిల్లీలో రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణం అనంతరం ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో జయాబచ్చన్

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

>> కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు(రేవంత్‌రెడ్డి) చేస్తున్న విశేషమైన కృషికి నా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, మీ నాయకత్వం తెలంగాణ ప్రగతికి,అభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతున్నాయని చంద్రబాబు ఆభిప్రాయపడ్డారు. తెలుగు మాట్లాడే రాష్ట్రాల సిఎంలుగా,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల సుస్థిరమైన పురోగతి,శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి,పురోగతికి మన నిబద్దత,సహకారం ఎంతో కీలకం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దకాలం పూర్తియ్యింది. పునర్వ్యవస్థీకరణ చట్టం నుంచి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి చాలా చర్చలు జరిగాయి, అవన్నీ ఒక ఎత్తయితే, ఇప్పుడు జరగబోయే మన మీటింగ్ మరో ఎత్తు, రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం,పురోగతికి సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది' అని చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. మరి చంద్రబాబు లేఖపై తెలంగాణ సర్కార్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేదీ ఆసక్తికరంగా మారింది,

# నన్ను బహిష్కరించినందుకు భారీమూల్యం చెల్లించుకున్న బిజెపి

## టిఎంసి ఎంపి మహువా మొయిత్రా

**న్యూఢిల్లీ, జులై 1:** పార్లమెంటులోప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే అభియోగాలపై తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను గత లోక్‌సభలో బహిష్కరణకు గురయిన సంగతి తెలిసిందే. మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి సభలో ప్రవేశించిన ఆమె నాటి విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపిపై విరుచుకుపడ్డారు. తన గొంతును అణిచివేసినందుకు ఆపార్టీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఎంపి మహువా మొయిత్రా సోమవారం స్పందించారు. గత లోక్‌సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, నా గళాన్నిఅణిచివేసేందుకే అధికారపార్టీప్రయత్నించిందని, సభ్యత్వాన్ని రద్దుచేసి బహిష్కరణవేటు వేయించిందని కానీ ఒక ఎంపిని అణగదొక్కినందుకు బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందని వారికిప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు.ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 63 మంది ఎంపిలను ప్రజలు ఇంటికి పంపించారని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంలో బిజెపికి స్పష్టమైన మెజార్టీలేదని మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థిత తలెత్తిందని ఎద్దేవాచేసారు. ఏదో ఒకరోజు సంకీర్ణ ప్రభుత్వం కూలిపోతుందని మహువా జోస్యం చెప్పారు. లోక్‌సభలోప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందానినుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్‌నుంచి యాక్సెస్‌చేసారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎథిక్స్ కమిటీ మహువా మొయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదుచేసిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబే న్యాయవాది జై అనంత్ దెద్రాయ్‌ను కమిటీ విచారించింది.

# ఎనిమిది మంది యువ ఐపిఎస్‌ల బదలీ

**హైదరాబాద్,జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎనిమిది మంది యువ ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ సర్కారు సోమవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని దక్షిణ, తూర్పు మండల డిసిపిగా పాటిల్ కాంతిలాల్, గవర్నర్ ఓఎస్‌డిగా పిరిశెట్టి సంకీర్త్, కొత్త గూడెం ఓఎస్‌డిగా పరితోష్ పంకజ్, ములుగు ఓఎస్‌డిగా గీతే మహేష్ బాబాసాహెబ్, వేములవాడ ఏఎస్‌పిగా శేషాద్రిని రెడ్డి, భద్రాచలం ఏఎస్‌పిగా అంకిత్ కుమార్, ఏటూరు నాగారం ఏఎస్‌పిగా శివం ఉపాధ్యాయ, భైంసా ఏఎస్‌పిగా అ వినాష్ కుమార్‌లను నియమించారు.

# ఖైదీల విడుదల

>> పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం మేరకు మంత్రివర్గ విస్తరణ విషయమై చర్చించినట్లు తెలుస్తోంది. ఈనెల 7 తర్వాత ఆషాడ మాసం వస్తుండటంతో అంతకు ముందే ప్రమాణ స్వీకారం చేయాలన్న భావనతో పార్టీ వర్గాలు ఉన్నాయి. ఎఐసిసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించి ఉంటే గవర్నర్ వద్ద ఇదే అంశం చర్చించి ఉండొచ్చని తెలుస్తోంది. మరోవైపు త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్ చట్టంతో పాటు భూ చట్టాలను అన్నింటినీ ఏకం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రవేశపెట్టనున్న బిల్లుపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆగస్టు 15న ఖైదీల విడుదలకు గవర్నర్ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు ఖైదీల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. గవర్నర్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ సందర్భంగా పలు అంశాలతో పాటు ఖైదీల విడుదల విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 161 ప్రకారం గవర్నర్ ఖైదీలకు క్షమాభిక్ష కల్పించడం, శిక్షల నుంచి ఉపశమనం కల్పించే అధికారం ఉన్నది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం,ఆక్టోబర్ 2 గాంధీ జయంతి,జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేస్తుంటారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:01/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 469280
2nd Prize Rs.7000/- 73728
3rd Prize Rs.3500/-
20357 29609 33697 50922 56463
67028 70245 81052 93074 96461
4th Prize Rs.200/-
0667 1136 2028 2960 3430
3574 7578 8593 8625 9735
5th Prize Rs.100/-
0525 0829 1451 1780 5483
5574 5578 7089 7845 9106
6th Prize Rs.50/-
012 022 050 051 095
383 589 693 796 996

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 775291
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
02183 28815 35249 46725 52746
86260 93213 95962 97519 98630
4th Prize Rs.200/-
0534 0553 4193 4583 4784
5680 7435 7604 8489 9863
5th Prize Rs.100/-
0777 1257 1659 1698 2168
5621 6611 6683 7308 9327
6th Prize Rs.50/-
068 161 380 522 530
639 882 909 953 984

DrawDate on:01/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 982643
2nd Prize Rs.7000/- 67321
3rd Prize Rs.3500/-
00571 01274 11802 19334 43726
45790 53631 64507 78994 89970
4th Prize Rs.200/-
0842 1917 2343 2571 5943
6583 7695 8560 9395 9595
5th Prize Rs.100/-
1003 1191 2068 2414 3120
3289 5635 7572 7957 8547
6th Prize Rs.50/-
035 305 335 380 456
465 484 687 852 897

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546608
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
18693 20096 22893 33051 43161
45171 57599 58271 74846 80353
4th Prize Rs.200/-
0049 0365 0466 0760 1727
5054 6538 6898 7462 9274
5th Prize Rs.100/-
0141 0622 2059 5387 5892
7347 8190 8468 9223 9888
6th Prize Rs.50/-
136 140 303 376 379
469 501 653 912 935

DrawDate on:01/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 929203
2nd Prize Rs.7000/- 31581
3rd Prize Rs.3500/-
18411 31225 42814 53412 64166
64686 75641 86193 86530 97440
4th Prize Rs.200/-
1464 2117 2158 4232 4564
6065 6493 7327 7860 9332
5th Prize Rs.100/-
0386 0579 1101 2048 3071
4089 4249 5799 8401 9376
6th Prize Rs.50/-
037 074 176 270 278
488 492 640 700 987

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 139174
2nd Prize Rs.7000/- 74202
3rd Prize Rs.3500/-
17546 28707 39528 41533 52364
63233 74321 85231 85820 96821
4th Prize Rs.200/-
0535 0643 3037 3164 3304
4127 5031 5091 5897 6607
5th Prize Rs.100/-
3043 3432 3860 4149 4189
4810 5245 5550 6759 9760
6th Prize Rs.50/-
428 558 617 624 777
880 932 957 969 977

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:01/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 821783
2nd Prize Rs.1000000/- 177544
3rd Prize Rs.7000/- 58194
4th Prize Rs.3500/-
02254 20956 27392 63115 63582
70827 72445 77062 88835 96677
5th Prize Rs.200/-
1893 2004 3434 3870 4490
5620 6420 6545 7524 8905
6th Prize Rs.100/-
0035 0686 0911 2335 5022
7881 8371 9253 9295 9714
7th Prize Rs.50/-
000 060 162 275 314
501 688 841 939 988
8st Prize Rs.100000/- 821783
9st Prize Rs. 50000/- 21783
10st Prize Rs. 30000/- 1783
11st Prize Rs. 1000/- 783
12st Prize Rs. 100/- 83
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 119904
2nd Prize Rs.1000000/- 358897
3rd Prize Rs.7000/- 85194
4th Prize Rs.3500/-
04644 25645 40854 47879 63877
64365 70731 71005 77492 82087
5th Prize Rs.200/-
0379 1045 1049 1269 4622
5998 7440 7541 8869 9025
6th Prize Rs.100/-
1163 2022 3036 3445 3501
4670 7403 7849 8236 8665
7th Prize Rs.50/-
119 317 410 447 652
703 816 820 821 961
8st Prize Rs.100000/- 119904
9st Prize Rs. 50000/- 19904
10st Prize Rs. 30000/- 9904
11st Prize Rs. 1000/- 904
12st Prize Rs. 100/- 04
13st Prize Rs. 10/- 4

DrawDate on:01/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KB 233533
2nd Prize Rs.1000000/- 825615
3rd Prize Rs.7000/- 75841
4th Prize Rs.3500/-
06094 06333 08529 14676 16556
20120 25515 30722 92711 99209
5th Prize Rs.200/-
0121 0866 1063 1217 1352
2232 2308 3697 4137 4191
6th Prize Rs.100/-
0219 1836 2304 2632 4868
5437 6305 6361 6558 8581
7th Prize Rs.50/-
176 344 345 444 679
746 782 840 902 920
8st Prize Rs.100000/- 233533
9st Prize Rs. 50000/- 33533
10st Prize Rs. 30000/- 3533
11st Prize Rs. 1000/- 533
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TE 935800
2nd Prize Rs.1000000/- 273773
3rd Prize Rs.7000/- 63673
4th Prize Rs.3500/-
12158 16002 27552 43404 48975
52480 61503 66990 68343 76991
5th Prize Rs.200/-
1088 1846 2070 2554 3600
5423 5777 6399 8831 9416
6th Prize Rs.100/-
0431 0555 0781 0836 1068
1534 2501 4480 6453 9980
7th Prize Rs.50/-
047 181 260 279 283
303 505 752 802 971
8st Prize Rs.100000/- 935800
9st Prize Rs. 50000/- 35800
10st Prize Rs. 30000/- 5800
11st Prize Rs. 1000/- 800
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

DrawDate on:01/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 259194
2nd Prize Rs.1000000/- 762396
3rd Prize Rs.7000/- 42132
4th Prize Rs.3500/-
07117 09492 20915 29723 34399
42959 74450 76784 84701 84717
5th Prize Rs.200/-
0975 1812 3089 3090 3880
4133 4654 5168 6223 9705
6th Prize Rs.100/-
0103 1406 3699 4457 5774
6400 6826 7244 8581 9450
7th Prize Rs.50/-
035 186 334 355 514
625 636 724 891 944
8st Prize Rs.100000/- 259194
9st Prize Rs. 50000/- 59194
10st Prize Rs. 30000/- 9194
11st Prize Rs. 1000/- 194
12st Prize Rs. 100/- 94
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- CG 063818
2nd Prize Rs.1000000/- 653672
3rd Prize Rs.7000/- 45632
4th Prize Rs.3500/-
11232 31518 41848 55364 78800
79878 80671 82043 89492 98602
5th Prize Rs.200/-
0473 2017 4342 5094 6380
6819 7222 7751 8980 9267
6th Prize Rs.100/-
0130 0834 1012 1265 3660
6305 7735 7935 8596 9104
7th Prize Rs.50/-
328 335 407 568 631
752 861 891 911 961
8st Prize Rs.100000/- 063818
9st Prize Rs. 50000/- 63818
10st Prize Rs. 30000/- 3818
11st Prize Rs. 1000/- 818
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

# ప్రధానికి మీరు తలవంచడమా?

>> గమనించినట్లు రాహుల్ తెలిపారు. తాను చేయి ఇచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు నిటారుగా నిలబడ్డారని, కానీ ప్రధాని మోడీ షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు ఆయన ముందు తలవంచారని రాహుల్ ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఓం బిర్లా స్పందించారు. పెద్దలను గౌరవించాలన్న సంప్రదయాన్ని తాను పాటిస్తున్నట్లు బిర్లా పేర్కొన్నారు. ప్రధాని మోడీ.. సభా నేత అని, సంస్కృతీ సంప్రదాయాల ప్రకారంతో పాటు వ్యక్తిగతంగా.. పెద్దలను గౌరవించడం తన ఉద్దేశం అని, సమ ఉజ్జీలను సమానంగా చూస్తానని, అదే తాను నేర్చుకున్నట్లు బిర్లా తెలిపారు. చైర్‌లో ఉండి కూడా ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, పెద్దల ముందు తలవంచడం తన సంస్కృతి అని, అవసరం అయితే వారి పాదాలను తాకనున్నట్లు కూడా బిర్లా వెల్లడించారు.
రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ సభలో స్పీకర్ కన్నా ఎవరూ పెద్ద కాదు అని, ఆయన ముందు అందరూ తల వంచాలన్నారు. నేను మీ ముందు తల వంచుతానని, యావత్ ప్రతిపక్షం కూడా అలాగే చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. స్పీకరే కస్టోడియన్ అని, ఆయన మాటే లోక్‌సభలో తుది అంశమన్నారు. లోక్‌సభ సభ్యులుగా తాము స్పీకర్ సేవలో ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మీరు ఏం చెప్పినా వింటామని, కానీ సభలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాహుల్ కోరారు. తొలుత రాహుల్ తన ప్రసంగంలో మాట్లాడుతూ శివుడి ఫొటోను చూపించారు. అయితే రూల్స్ ప్రకారం ఫొటోలను చూపించడం కుదరదు అని స్పీకర్ పేర్కొన్నారు.

# వారంలో కేబినెట్ విస్తరణ?

>> ఉందన్నారు, కీలకమైన హోం మంత్రి పదవి ప్రస్తుతం మహిళా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న సీతక్కకు ఇచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రివర్గంలో కుల సమీకరణాల ఆధారంగా ఓ ముదిరాజ్‌కు,రెడ్డికి సైతం స్థానం ఉంటుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో స్థానం ఉంటుందన్నారు. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్‌కు చోటు కల్పించే అస్కారం ఉందన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరొకరికి చోటు దక్కనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలు మారిన వారికి మంత్రివర్గంలో చోటు ఇవ్వొద్దనుకున్నప్పటికీ... రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బయట నుంచి వచ్చిన వారికి సైతం మంత్రివర్గంలో చోటు దక్కనుందని స్పష్టం చేశారు. త్వరలోనే వైద్య శాఖలో ప్రక్షాళన ఉంటుందని తెలిపారు. కేబినెట్‌లో మరో నలుగురికి చోటు దక్కుతుందని ఇప్పటి వరకు ప్రచారం జరగగా మంత్రుల పోర్టు ఫోలియోల్లోనూ మార్పులుచేర్పులు ఉంటాయని దామోదర రాజనర్సింహ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశపెట్టుకున్న హోం మినిస్టర్ పోస్ట్ సీతక్కకు ఇచ్చే ఛాన్స్ ఉందని చెప్పడంతో అధికార పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఐదు రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసిన రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,ఇతర మంత్రులు,కాంగ్రెస్ పెద్దలతో వరుస భేటీలు జరిపారు. నూతన పిసిసి అధ్యక్షుడి ఎంపిక,మంత్రి మండలి విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సోమవారంనాడు మధ్యాహ్నం గవర్నర్‌తో సిఎం భేటీలోనూ కేబినెట్ విస్తరణపైనే చర్చించినట్లు పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. ఈనెల 7 తర్వాత ఆషాడ మాసం వస్తుండటంతో అంతకు ముందే ప్రమాణ స్వీకారం చేయాలన్న భావనతో పార్టీ వర్గాలు ఉన్నాయి. ఎఐసిసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించి ఉంటే గవర్నర్ వద్ద ఇదే అంశం చర్చించి ఉండొచ్చని తెలుస్తోంది. కాగా, ఈనెల 4వ తేదీన మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చునని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# 'విపత్తుల' సహాయంలో 'హైడ్రా' కీలకం

>> రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని అధికారులను సిఎం అప్రమత్తం చేశారు. హైదరాబాద్ సిటీలోని చారిత్రక ప్రాధాన్యమున్న కట్టడాలు,శిథిలమైన నిర్మాణాలను పునరుద్దరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. సిటీ లైబరీ,చార్మినార్ సమీపంలోని ఆయుర్వేద హాస్పిటల్,నిజామియా అబ్జర్వేటరీ,గుడిమల్కాపూర్ కోనేరు లాంటి వివిధ చారిత్రక ప్రదేశాలపై జిహెచ్ఎంసీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చింది. వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న వివిధ మార్గాలను అన్వేషించాలని సిఎం సూచించారు. వీటిలో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అనుసంధానం చేసేందుకు వీలైన వాటిని గుర్తించి, అందులోనే జోడించాలని సిఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్,జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి,జిహెచ్ఎంసీ విజిలెన్స్ కమిషనర్ ఏవీ రంగనాథ్,వాటర్ బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొలికేసు నమోదు

>> వాహనంపై ప్రయా ణిస్తున్న ఇద్దరికి నోటీసులు జారీ చేసి పంపించి వేశారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని డిజిపి రవి గుప్తా ట్విటర్ ద్వారా వెల్లడిం చారు. కాగా సైబరాబాద్ పరిధిలో సెక్షన్ 194 కింద రెండు ఆత్మహత్యల కేసులు నమోదు చేశారు. గతంలో ఈ తరహా కేసులను సెక్షన్ 174 కింద నమోదు చేసి వి చారించేవారు. దేశ వ్యాప్తగా ఇప్పటి వరకు వున్న ఐపిసి, సిఆర్‌పిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టల స్థానాలలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఎ)లు ఆదివారం అర్థరాత్రి నుంచి అమల్లోకి రావడం తెలిసిందే. కొత్త చట్టాలలో జీరో ఎఫ్ఐఆర్‌ల నమో దు, పోలీసు స్టేషన్‌లకు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్ఎంఎస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా నిందితులకు సమన్ల జారీ వంటివి ముఖ్యమైన విగా వున్నాయి.



1965 ఇండియా-పాక్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన హవల్దార్ అబ్దుల్ హమీద్ విగ్రహానికి ఘజీపూర్‌లో సోమవారం పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

# వడివడిగా ఘోష్ విచారణ

>> పరీక్షలు కూడా చేసే అవకాశం ఉందని తెలిసింది. డ్యామ్‌సేఫ్టీ అథార్టీ నిపుణులతో నిర్మాణానికి అవసరమైన అనుమతుల చేయాల్సిన పరీక్షలు జరిగాయో లేదో కూడా నిర్థారించుకోవడానికి చర్చించనున్నారు. తెలంగాణ నీటిపారుదలశాఖ ఇఎన్‌సి అనిల్‌కుమార్ నాయకత్వంలో ఐఐటి ప్రొఫెసర్లు, ఇంజనీర్లు రూర్కీ వెళ్ళినారు.మేడిగడ్డ డిజైన్‌పై మోడల్‌స్టడీస్ చేశారు. ప్రాణాహిత వద్ద ఎందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టలేదు వాప్కో సంస్థ కూడా తాను ఏలాంటి నివేదిక నీళ్లు తక్కువ వుంటాయని ఇవ్వలేదని చెబుతోన్నది తెలంగాణ ప్రభుత్వం చూపే నివేదిక ఏమైనా ఫోర్జరీ డాక్యుమెంటా అనేది కూడా తేల్చాల్సి ఉందని తెలిసింది. ఏప దశలో ప్రాజెక్టు నిర్మాణ స్థల మార్పులో ఉల్లంఘన జరిగింది, తప్పిదం ప్రభావం ఏమేరకు ఉంది అనే అంశంపై విచారణ చేయడానికి నిపుణుల అభిప్రాయలను స్వీకరిస్తూ జూలై మూడోవారం వరకు వేగంగా విచారణ జరుపాలని చూస్తున్నది. సాంకేతిక అంశాలపై లోతుగా విచారణ జరుపడానికి కాంట్రాక్టు సంస్థలు సబ్‌కాంట్రాక్ట సంస్థలు వ్యవహారాలను తేల్చడానికి దృష్టిసారించనుంది. బ్యాంకుల స్టేట్‌మెంట్లు ఆధారంగా ఎంత మొత్తం బదిలీ అయ్యాయి అంశంలోకూడా విచారణ చేయనున్నారు. ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంపుకు దారి తీసిన పరిణామాలు అనే అంశం కూడా నిగ్గు తేల్చనున్నారు. మూడు బ్యారేజినిర్మాణ సంస్థలు ఇచ్చిన అఫిడవిట్లు మౌఖిక వివారలు పూర్తిగా విచారణచేసి మళ్ళీ నిర్మాణ సమయంలో ఉన్నవారిని క్రాస్ ఎగ్జామిన్ చేస్తారు.

**రెండోదశలో సాగునీటి మాజీ మంత్రులకు నోటిసులు**

బ్యారేజి నిర్మాణంలో ఆర్థికంగా జరిగిన అవకతవల్లో అధికారులు, ఇంజనీర్లు,కాంట్రాక్టు కంపెనీలు ప్రతినిధులను మొదటి దశలో విచారణ సందర్భంగా పిసిఘోష్ విచారన కమిటి సమన్ చేశారు. ఇప్పుడు గత 10ఏళ్ళుగా నీటిపారుదల మంత్రిత్వశాఖలను చూసిన వారిని కమిషన్ నోటిసులు జారీచేసి పిలిచే అవకాశం ఉందని భావిస్తునాననరు. ఎవరెవరికి నోటిసులు ఇస్తారనే అంశంపై ఆసక్తితో కూడిన చర్చ బయట జరుగుతోన్నది. ఆనాటి తొలి ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావుతోపాటు ఆర్అండ్‌బి మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ప్రశాంత్‌రెడ్డిని, అంతేకాదు గత ఐదేళ్ళు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన వద్దే నీటిపారుదలశాఖ పెట్టుకొనడంతో ఆయనను కూడా విచారణకు పిలుస్తారని సాగునీటిరంగం నిపుణులలో చర్చ కొనసాగుతోన్నది. ఆగస్టు 30లోగా నివేదిక ఇచ్చేందుకు వీలుగా స్పీడ్‌స్పీడ్‌గా ఇక విచారణ జరుగబోతున్నది.

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి ఉ.8.43
కృత్తిక తె.4.39
వర్జ్యం సా.5.03-6.36
దు.సా.ఉ.8.23-9.16,
2) రా.12.10-1.03
రాహుకాలం - సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు వేస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రగా వుంటుంది. శ్రమాధికంగా ఉంటుంది.

**సింహం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ద చూపుతారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:**రుణ వత్తిడుల నుండి బయట పడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కుంభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి చెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కవితకు ఢిల్లీ కోర్టులో నో బెయిల్

>> పరిచి నేరుగా తీహార్ జైలుకు రిమాండుకు పంపడం విదితమే. ఆ తరువాత సిబిఐ అధికారులు కూడా కవితను అరెస్టు చేశారు. ఈడీతో పాటు సిబిఐ కేసుల్లో అరెస్టయిన కవిత మూడున్నర నెలలుగా జైల్లో వున్నారు. తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని, అలా కుదరకుంటే మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్లను సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మే ఆరవ తేదీన తిరస్కరించడంతో ఆమె దీనిని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కవిత తరఫున ఆమె న్యాయవాది వాదనలు వినిపించగా ఈడీ, సిబిఐ తర పున ప్రత్యేక ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది కోరగా దీనిని సిబిఐ, ఈడీ తరపున వాదించిన ప్రత్యేక ప్రాసిక్యూటర్ వ్యతిరేకించారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై కచ్చితమైన ఆధారాలు వున్నాయని, మనీలాండరింగ్‌లో కూడా ఆమె పాత్ర వుందని ప్రత్యేక ప్రాసిక్యూటర్ తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయ మూర్తి దీనిపై తీర్పు ఇస్తూ కవిత బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేశారు.

# కెసిఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు

>> విద్యుత్‌కమిషన్ వ్యవహరిస్తోందని ఏజీ తెలిపారు. కెసిఆర్ దాఖలు చేసిన పిటీషన్‌కు విచారనార్హత లేదని చెప్పారు. ఏజీ వాదనలను హైకోర్టు సమర్థించింది. జస్టిస్ నర్సింహారెడ్డి విద్యుత్ కమిషన్ విచారణను కొనసాగించొచ్చంటూ స్పష్టం చేసింది. జస్టిస్ నరసింహారెడ్డి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని వాదనల సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. విద్యుత్ కమిషన్ ముందే ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఆధారాలు లేవని చెప్పింది. కేవలం విలేకరుల సమావేశం నిర్వహించారనే కారణంతో జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి పక్షపాత ధోరణితో వ్యవహరించారని అంటున్నారన్నారు. అనుమానించడం కాదని, దానికి తగిన ఆధారాలు చూపించాలని హైకోర్టు కోరింది. జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిపై చేసిన ఆరోపణలను నిరూపించడంలో కెసిఆర్ విఫలమయ్యారని పేర్కొంది. కెసిఆర్‌కు జారీ చేసిన నోటీసుల్లో కమిషన్ ఛైర్మన్ ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది. విద్యుత్ కొనుగోళ్ళ,పవర్ ప్లాంట్ల నిర్మాణం గురించి తెలుసుకోవడానికే ఆయనకు నోటీసులు జారీ చేశారని స్పష్టం చేసింది. ఇవన్నీ పరిశీలించిన తర్వాత పిటీషన్‌కు విచారణ్హత లేదని తేల్చినట్లు హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. గత ప్రభుత్వ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు,యాదాద్రి, భద్రాద్రి థర్మన్ ప్లాంట్ల ఏర్పాటులో అక్రమాలు జరిగాయంటూ వాటిని నిగ్గుతేల్చేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

## కేన్సర్ బాధిత బాలుడు అదిల్‌అహ్మద్ చికిత్సకు సిఎం ఆర్థిక సాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** వరంగల్‌లో తనను కలవలేకపోయిన క్యాన్సర్ బాధిత బాలుడు మహమ్మద్ అదిల్ అహ్మద్ ఉదంతంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పందించారు. తక్షణమే వైద్య సహాయం అందించాలని సిఎంవో అధికారులను ఆయన ఆదేశించారు. సిఎం రేవంత్‌రెడ్డి సూచనలతో సిఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు బాలుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. నెల రోజుల క్రితం అదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి లక్ష రూపాయల ఎల్వోసి మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితిపై వేముల శ్రీనివాసులు ఆరా తీశారు. సిఎం ఆర్ఎఫ్ ద్వారా కావాల్సిన మరింత సాయం అందిస్తామని ఆయన అదిల్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



## ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంచి స్టాండప్ కమెడియన్

### మండి ఎంపి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, జులై 1:** లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత కాంగ్రెస్ ఎంపిరాహుల్‌గాంధీపై బిజెపి ఎంపి సినీ నటి కంగనా రనౌత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగించిన తారు మాంచి స్టాం డప్ కమెడియన్‌ను తలపించిందని ఆమె ఎద్దేవా చేసారు. ఆయన దేవుళ్ల దేవ తలను కూడా కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అం బాసిడర్‌లుగా మార్చేశాడని వ్యాఖ్యా నించారు. చివరికి పరమశివుడి అభయహస్తాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ హస్తమే అని ఆయన చెప్పడం హాస్యాస్పదం అన్నారు. రాహుల్‌గాంధీ మంచి స్టాండప్ కెమెడియన్. ఈ విషయాన్ని ఇంతకుముందే చెప్పా. ఆయన దేవుళ్ల దేవతలుఅందరినీకాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్‌లుగా మార్చేశారు. చివరికి పరమ శివుడి అభయహస్తం కూడా కాంగ్రెస్ పార్టీ హస్తమే అని ఆయన చెప్పడం హాస్యాసనపదం అని కంగనా ఎద్దేవాచేసారు. ఇవీ ఆయన మాటలు. ఇదీ ఆయన ప్రసంగం. అందుకు మేం ఇప్పటికే నవ్వుకుంటున్నాం. అయితే ఈ వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలి అని ఆమె డిమాండ్ చేసారు.

# హిందూత్వ పేరుతో అందరినీ భయపెడుతున్నారు

### లోక్‌సభలో శివుడి ఫొటోతో రాహుల్



**న్యూఢిల్లీ, జులై 1:** ఉభయసభల నుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసం గానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రాహుల్‌గాంధీ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై ధ్వజమెత్తారు. శివుడి ఫోటో చూపిస్తూ తమని తాము 24 గం టలపాటు హిందువులం అని చెప్పుకునే వారిలోనే హింస, ద్వేషం, అసత్యం కలిసిపోయాయని, హిందూత్వ పేరు చెప్పి బిజెపి అందరినీ భయపెడుతున్న దన్నారు. తమని తాము హిందువలని ప్రచారం చేసుకునేవారు విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. అలాంటి వాళ్లు హిందువులే కాదు. అసలు హింసని ప్రేరేపించే వాళ్లను హిందువులని ఎలా అంటామని, శివుడి మెడలో ఉన్న పాము మరణానికి భయపడవద్దని సూచిస్తుందని, అదే నమ్మకంతో మేం ప్రతిపక్షంలో పోరాడతామని, సత్యం కోసం పని చేస్తామన్నారు. రాజ్యాంగంపై దాడిని ఖండించిన వారిపై ఎన్డీయే సర్కార్ దాడులకు దిగుతోందని, కొందరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసారన్నారు. చేయని తప్పులకు శిక్ష అనుభవిస్తూ ఇప్పటికీ కొందరు జైళ్లలో ఉన్నారని, పేదలు, దళితులు, మైనార్టీలు, వివిధ వర్గాల ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలు ప్రశ్నించినందుకు దర్యాప్తు సంస్థలతో నాపై దాడులు తెగబడ్డారని, ఇడితో 55 గంటల విచారణ చేసారన్నారు. తమను తాము హిందువులుగా చెప్పుకునేవారు హింస, ద్వేషం, అసత్యం గురించి మాత్రమే మాట్లాడతారన్నారు. మీరు హిందువులా కాదా అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని రక్షించుకున్నామని, ఇపుడు బిజెపి నేతలు రాజ్యాంగం ముందు తలవంచి జై సంవిధాన్ అనడం ఆనందంగా ఉందన్నారు. రాజ్యాంగానికి రక్షణగా ఉంటామని, అధికారం కంటే సత్యం గొప్పదన్నారు. అన్ని మతాల్లోను ధైర్యం గురించే ఉంటుందని, హిందూ, ఇస్లాం, సిక్కు ఇలా అన్ని మతాలు ఎన్నో అంశాలు బోధిస్తాయన్నారు. అయోధ్య విమానాశ్రయం కోసం భూసేకరణ చేసి రైతులకు పరిహారం ఇవ్వలేదని, ఎయిర్‌పోర్టు ప్రారంభం కోసం ఆదానిని పిలిచారన్నారు. సామాన్య ప్రజలు మోడీకి గుర్తుకురాలేదని, అయోధ్య ప్రజలు ఆయనకు భయపడుతున్నారన్నారు. రాములోరి ప్రాణప్రతిష్ఠకు కూడా మోడీ ఇదే ధోరణి అవలంబించారన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం చిరువ్యాపారుల పొట్టకొట్టారని, అయోధ్య ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి నేత ఘనవిజయం సాధించారన్నారు. రాముడి జన్మస్థలం బిజెపికి గుణపాఠం నేర్పిందని, అయోధ్యలో పోటీచేయాలని మోడీ అనుకున్నారని, కానీ సర్వేలన్నీ వ్యతిరేకంగా రావడంతో వారణాసి నుంచి పోటీ చేసారని ఎద్దేవా చేసారు.


# శ్రీరాంపూర్‌లో కాంట్రాక్టర్లు పరస్పరం దాడి

### డిజిపి రవిగుప్తాకు బాధితుడి ఫిర్యాదు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో సింగరేణి కాలరీస్ సంస్థలో రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై సహచర కాంట్రాక్టర్లు దాడ చేసిన విషయమై బాధితుడు సోమవారం డిజిపి రవి గుప్తాకు ఫిర్యాదు చేశారు. పనులు జరిగే ప్రాంతం నుంచి ఐదు లక్షల రూపాయలకు పైగా విలువచేసే నిర్మాణ సామాగ్రిని కాంట్రాక్టర్ల తరపున వచ్చిన గుండాలు కార్మికులపై దౌర్జన్యం చేసి బలవంతంగా ఎత్తుకు వెళ్లారని బాధిత కాంట్రాక్టర్ కుర్మ సతీష్ కుమార్ తెలిపా రు. సింగరేణి సంస్థలో నస్పూర్‌లో రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి సర్కారు టెండర్‌లో తాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయగా తక్కువ బిడ్ కోడ్ చేసిన తనకు కాంట్రాక్ట్ దక్కిందని, దీనికి సంబంధించిన పనులు వారం రోజులుగా జరుగుతుండగా శనివారం నాడు కొందరు గుండాలు పట్టపగలు వచ్చి తన వద్ద పనిచేసే కార్మికులపై దాడిచేశారని బాధితుడు డిజిపి రవిగుప్తాకు తెలిపాడు. దాడిచేసిన వారు సహచర కాంట్రాక్టర్లేనని, వారి తరపున కొందరు గుండాలు వచ్చి పనులు జరుగుతున్న ప్రాంతం నుంచి ఐదు లక్షల రూపాయల విలువచేసే కంకర, ఇసుక, సి మెంట్ కాంక్రీట్ మిల్లర్‌ను దౌర్జన్యంగా ఎత్తుకు పోయారని బాధితుడు తన పిర్యాదులో వివరించారు. దీనికన్నా ముందు ఇంకొందరు కాంట్రాక్టర్లు అధికారికంగా టెండర్లు దక్కించుకుంటే వారిపైన కూడా వీరు ఇలాగే దాడులకు పాల్పడి, గుండాయిజం చేసి ఆస్తులను దోచుకున్నారని సతీష్ కుమార్ తెలిపారు. దీనిపై తాను దాడికి పాల్పడ్డ కాంట్రాక్టర్లతో మాట్లాడగా ఎక్కువగా మాట్లాడితే చంపుతామని బెదిరించారని ఆయన తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అయితే తనపై దాడులకు పాల్పడ్డ కాంట్రాక్టర్లు, వారి అనుచరులుగా వున్న గుండాలకు రాజకీయ ప లుకుబడి వుండడంతో తాను ఈ విషయాన్ని డిజిపి రవి గుప్తా దృష్టికి తెచ్చి రక్షణ కోరినట్లు బాధితుడు డిజిపి కార్యాలయం వద్ద మీడియాతో తెలిపారు. తనపై దాడి చేసిన కాంట్రాక్టర్లు, వారి తరపున వచ్చిన గుండాలు తాము ఎంఎల్ఎ ప్రేంసాగర్ మనుషులుగా చెప్పుకుంటున్నారని, మొత్తం 9 మంది కాంట్రాక్టర్లు ఈ దాడిలో పాల్గొన్నారని బాధితుడు తెలిపారు. గుండాలు దాడిచేసిన సమయంలో కొందరు స్థానికులు ఫోటోలు తీయగా వాటిని డిజిపికి అందించానని, వీటిని సింగరేణి సిఎండి బలరాం నాయక్‌తోపాటు మంత్రి శ్రీధర్‌బాబుకు అందించానని ఆయన వెల్లడించారు. తన కార్మికులపై దాడికి పాల్పడ్డ తోటి కాంట్రాక్టర్లతోపాటు వారి గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కలిగించాలని ఆయన కోరారు

# నీట్ యుజి 2024 రీఎగ్జామ్ ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, జులై 1:** వైద్యవిద్యాకోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించిన నీట్‌యుజి 2024 పరీక్షల్లో అక్రమాలు చోటుచేసుకుని తీవ్ర దుమారం రేపడం ఈక్రమంలోనే గ్రేస్‌మార్కులు పొందిన అభ్యర్థులకు సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు వాటిని రద్దుచేసి మళ్లీపరీక్షను నిర్వహించడం జరిగిన సంగతి తెలిసిందే. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాటి ఫలితాలను సోమవారం విడుదలచేసింది. వాటితోపాటే నీట్‌యుజి2 024 అభ్యర్థులందరి ర్యాంకులను సవరించినట్లు తెలిపింది. మొత్తం 1563 మందికి మళ్లీపరీక్ష నిర్వహించగా 813 మంది మాత్రమే హాజరయ్యారు. 750 మంది గైర్హాజరయినట్లు ఎన్టీయే ప్రకటించింది. ఆరీ ఎగ్జామ్ ఫలితాలు ఇపుడు విడుదలయ్యాయి. ఈ పరీక్ష ఫైనల్ ఆన్సర్‌కీని నీట్




అధికారిక వెబ్‌సైట్‌లోప్రచురించారు. ఈ ఫలితాల త్వాత నీట్ యుజి పరీక్షరాసిన అందరి ర్యాంకులు మారినట్లు ఎన్టీయే వెల్లడించింది. సవరించిన స్కోరు కార్డులను నీట్ వెబ్‌సైట్‌లోచూసుకోవచ్చు. త్వరలోనే నీట్‌కౌన్సెలింగ్ జరగనుంది. నీట్ యుజి 2024 పరీక్షల ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపై అనుమానాలు వ్యక్తమయిన సంగతి తెలిసిందే. దీనితో కొందరు అభ్యర్థులు పలు సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పరీక్షరోజున కొన్ని కేంద్రాల్లో సమయం కోల్పోయిన అభ్యర్థులకు గ్రేస్‌మార్కులు కలపడం కూడా వివాదాస్పదం అయింది. దీనిపై సుప్రీంకోర్టులోపిటిషన్లు దాఖలయ్యాయి. గ్రేస్‌మార్కులు కలిపినఅభ్యర్థులకు మళ్లీ పరీక్షలునిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇలా ఉంటే నీట్‌పరీక్షలో పేపర్‌లీక్ ఆరోపణలు కూడా దుమారం రేపుతున్నాయి. వాటిపై ఇపుడు సిబిఐ దర్యాప్తుచేస్తోంది.

# విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఎం హరిత

### నియామక ఉత్తర్వులిచ్చిన సర్కార్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఎం హరితను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం రాష్ట్రంలో ఇద్దరు ఐఏఎస్‌లకి ఎఫ్ఏసీ బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులిచ్చారు. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 905ను సీఎస్ సోమవారం జారీ చేశారు.

ప్రస్తుతం జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్న 2013 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన ఎం హరితను విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. అలాగే 2016 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి పి ఉదయ్ కుమార్‌ని కోఆపరేషన్ మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ డైరక్టర్, మరియు టీజీ సీడ్స్ డెవలప్‌మెంటన కార్పొరేషన్ ఎండీగా ఎఫ్ఏసీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రెండు శాఖలను హరిత ఎఫ్ఏసీగా కొనసాగుతుండగా.. ఎఫ్ఏసీ బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్లకు పెద్దపీట

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందిస్తాం

### హౌసింగ్‌పై సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పేదవాడికి ఆకలి తీర్చడం ఎంత ముఖ్యమో తలదాచుకోవడానికి నీడ అంతకన్నా ముఖ్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో హౌసింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రాధాన్యత ఇస్తున్నామనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామనీ, అయితే, పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆలసమైందన్నారు. ఈ పథకం అమలుకు అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 22.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున 4, 16, 500 ఇండ్లు, రిజర్వ్ కోటా కింద 33,500 ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన రూ.22,500 కోట్లను బడ్జెట్‌లో కేటాయించాలని సోమవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పదేళ్లలో సొంత ఇంటి సాకారం పేదవానికి అందని ద్రాక్షలా మారిందనీ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లే ఇప్పటికీ దర్శనిస్తున్నాయని పేర్కొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టామనీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి పనిచేయాలని అధికారులకు సూచించారు. గడచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారు ? ఎంతమంది లబ్దిదారులకు ఇచ్చారు ? ఎంతమంది లబ్దిదారులకు ఇచ్చారు ? ఎన్ని నిర్మాణదశలో ఉన్నాయి ? అట్లాగే జీహెచ్ఎంసి పరిధిలో ఎన్ని ఇండ్లు నిర్మంచి ఎంతమంది లబ్దిదారులకు ఇచ్చారు వంటి పూర్తిస్థాయి సమాచారంతో రావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాల ఆర్థిక సాయంలో నిబంధనలు

### వ్యవసాయ మౌలిక సదుపాయ నిధిలో మార్పులు

### బలహీనవర్గాల రైతాంగానికి మేలు

### కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రతిపాదన

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రైతులకు ప్రయోజనాన్ని కలిగించే మౌలిక సదుపాయాల నిధి పథకంలో కేంద్రం మార్పులు తీసుకు వస్తోంది. ప్రధానంగా చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపట్టింది. వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి కింద రాష్ట్రాలకు అందించే ఆర్థిక సహాయం విషయంలో మార్పులు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి పథకం కింద గల అర్హతను రాష్ట్ర ఏజెన్సీలు, ఏపీఎంసీలకు, జాతీయ, రాష్ట్ర సహకార సమాఖ్యలు, రైతు ఉత్పత్తి సంస్థల సమాఖ్యలు, స్వయం సహాయక బృందాల సమాఖ్యలకు విస్తరించడం జరిగింది. ఇప్పటి వరకూ 2 కోట్ల రూపాయల మేర రుణానికి సంబంధించిన నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఇచ్చే వడ్డీ సహాయాన్ని ఒక ప్రాంతంలో పని చేసే సంస్థకే ఇవ్వడం జరుగుతోంది. ప్రస్తుతం తీసుకురాబోతున్న మార్పుల ప్రకారం ఈ వడ్డీ సహాయాన్ని వివిధ ప్రాంతాల్లో పని చేసే అటువంటి అన్నిప్రాజెక్టులకు కూడా ఇవ్వడం జరుగుతుంది. అయితే ప్రైవేటు రంగ సంస్థ విషయంలో మాత్రం ఇటు వంటి ప్రాజెక్టులు 25కు మించి ఉండకూడదు. కానీ 25 ప్రాజెక్టు నిబంధన అనేది రాష్ట్ర సంస్థలు, జాతీయ సంస్థలు, రాష్ట్ర సహకార సమాఖ్యలు, ఎఫ్‌పివో సమాఖ్యలకు ఎస్‌హెచ్‌జి సమాఖ్యలకు వర్తించదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ పథకానికి సంబంధించి ఏపీఎంసీల విషయంలో 2 కోట్ల రూపాయల వరకూ ఉండే రుణాలకు సంబంధించిన వడ్డీ సహాయాన్ని వివిధ మౌలిక సదుపాయల ప్రాజెక్టులకు ఇవ్వడం జరుగుతుంది. ఒకటే మార్కెట్ యార్డులోని కోల్డ్ స్టోరేజ్, సార్టింగ్, గ్రేడింగ్, అస్సేయింగ్ యూనిట్లు, సిలోస్ తదితర మౌలిక సదుపాయల ప్రాజెక్టుల కిందకు వస్తాయని తెలిపారు. కాగా లబ్దిదారులను తొలగించడం, చేర్చడానికి సంబంధించి స్ఫూర్తికి దెబ్బ తగలకుండా ఆయా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మార్పులు చేసే వీలును కల్పిస్తోంది. అదే విధంగా ఆర్థిక సదుపాయ సమ యాన్ని 4-6యేళ్లకు అంటే 2025-26 వరకూ పెంచడం జరిగింది. మార్కెట్ లింకేజీ లను అందించడానికి, కోతల అనంతరం అవసర మయ్యే ప్రజామౌలిక సదుపాయల వాతావర ణాన్ని ఏర్పాటు చేసుకోవడానికిగాను ఎంపిఎంసీ మార్కెట్లను స్థాపించడం జరిగిందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.



వనపట్లలో వర్షానికి కుప్పకూలిన మట్టిమిద్దె

## మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి

### తల్లి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు అనంతలోకాలకు

### వనపట్ల గ్రామంలో విషాదఛాయలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 1, ప్రభాతవార్త:** అభంశుభం తెలియని చిన్నారులు.. తల్లి ఒడిలో హాయిగా నిద్రిస్తున్న చిన్నారులుసహా తల్లి మట్టి మిద్దె కూలిపోవడంతో నిద్రలోనే మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే.. నాగర్‌కర్నూల్ జిల్లా వనపట్ల గ్రామానికి చెందిన గొడుగు భాస్కర్, పద్మ (28) భార్యభర్తలకు ఇద్దరు కుమార్తెలు పుష్ప (6), వసంత (7), కుమారుడు విక్కి (15 నెలల) బాబు ఉన్నాడు. భాస్కర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజులాగే ఆదివారంరాత్రి ఇంట్లో కుటుంబసభ్యులంతా కలిసి భోజనం చేసి నిద్రించారు. రాత్రి కురిసిన వర్షానికి అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలి తల్లి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండటంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన రైతు

### తన భూమిని కబ్జా చేశారంటూ

### మనస్తాపానికి గురైన పరుశరాముడు

### రైతు పరుశరాముడుని హస్పిటల్‌కు తరలించిన పోలీసులు

**గద్వాల ప్రతినిధి, జులై 1, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం, ఐజ మండలం, గుడిదొడ్డి గ్రామంలో రైతు పరుశురాముడుకు చెందిన సర్వే నెంబర్ 321 లో 5 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, ఇట్టి విషయాన్ని ఐజ తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు పలు సందర్భాలు ఫిర్యాదు చేసినప్పటికి ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి ముందు రైతు పరుశురాముడు తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు గమనించి రైతు పరుశరాముడు కు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేయడంతో, పలు మార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించినాను అని, మాకు న్యాయం జరగలేదంటూ రైతు పరుశురాముడు వీరి కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పురుగుల మందు తాగిన రైతు పరుశరాముడిని పోలీస్ బైక్ పై హస్పిటల్‌కు తరలించారు.

## పిడుగు ప్రమాద ఘటనలో భద్రాద్రి థర్మల్‌కు రూ.25 కోట్లు నష్టం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో పిడుగు పాటుకు జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో 25 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. కొత్తగూడెం జిల్లా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీటీపీఎస్) యూనిట్-1 వద్ద పిడుగు పడటం వల్లనే అగ్రి ప్రమాదం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో జనరేటర్ ట్రాన్స్ఫార్మర్-3 (320, 420/16.5 కెవి) పూర్తిగా కాలిపోయింది. దీంతో యూనిట్-1 ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పిడుగు పాటుకుతో ట్రాన్స్ఫార్మర్ బుష్‌లు పేలిపోయి తునాతునకలయ్యాయి. ట్రాన్స్ఫార్మర్‌లో ఉన్న ఆయిల్‌కు నిప్పంటుకోవడం వల్లే మంటలు ఎగిసిపడినట్లు గుర్తించారు. ఆ సమయంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పినట్లు తేల్చారు. ఆ డైరక్టర్ లక్ష్మయ్య, హైదరాబాద్ ట్రాన్స్కో, జన్కో ప్రధాన కార్యా లయం విద్యుత్ సౌధ ఎస్ఇ రత్నా కర్ అగ్ని ప్రమాదం సంభవించిన థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రమాదం వల్ల దాదాపు 25 కోట్ల రూపాయల మేర భద్రాద్రి విద్యుత్ కేంద్రానికి నష్టం సంభవిం చిందన్నారు. అంతేకాకుండా 270 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు.



## కార్యకర్తలు అధైర్య పడవద్దు

### పార్టీ మారిన వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు

### అవకాశవాద రాజకీయాలు చేయవద్దు

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కార్యకర్తలు అధైర్య పడవద్దని పార్టీ మారిన వాళ్లకు ప్రజలు బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉందని, జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారన్నారు. కష్టాలు వచ్చినప్పుడే నాయకుల విలువ తెలుస్తుందని జగిత్యాలలో కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానన్నారు. కాంగ్రెస్‌పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతుందని ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయంలోని కాంగ్రెస్‌పార్టీ. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పనిచేసింది. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కెసిఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. 2015లో ఇప్పుడున్న సిఎం రేవంత్‌రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారన్నారు.. తెలంగాణను నడిపియ్యలేక పోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్‌ను పడగొట్టే ప్రయత్నం చేశారని ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరినప్పుడు ఇదే రేవంత్‌రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలె? ఎవరు పిచ్చికుక్క? అని నిలదీశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డిని కొటాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్‌ను కొట్టాలా? రేవంత్‌రెడ్డి నీకు దమ్ముంటే నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యే లతో రాజీనామా చేపియ్. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మోనోడివి ఒక్క రేవంత్‌రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలే ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమెటిక్‌గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్‌లోనే చెప్పిండన్నారు. పాంచ్ న్యాయ్ పేరు తో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండని, కానీ ఇప్పు డు రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి చేస్తుందేమెమిటీ ప్రజలుగుర్తించాలే అని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్‌రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీపై విమర్శలు చేశాడని, బిఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బిఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచిందని, 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయిందని అన్నారు.

## కళాశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డిది ముఖ్యపాత్ర

### కేంద్ర సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు, ప్రొ. నందిని సిధారెడ్డి

**గజ్వేల్, జులై 1, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తనవంతు కృషి చేస్తూ ముఖ్య పాత్ర పోషించారని కేంద్ర సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ నందిని సిధారెడ్డి అన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్‌రెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ బిడ్డగా, సిద్దిపేట డిగ్రీ కళాశాల విద్యార్థిగా, అదే కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి సమయపాలన పాటిస్తూ తనదైన శైలిలో విద్యార్థులకు విద్యాబోధన చేశారన్నారు. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస్‌రెడ్డి విజయాలను గుర్తుచేసి వారికి అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ తేదీ ఖరారు అవుతుందని, శ్రీనివాస్‌రెడ్డి పదవి విరమణ అవుతున్న సందర్భంలో ఒకింత విచారంగాను, సంతోషంగాను ఉందని తెలిపారు. కళాశాల శానిటేషన్ విభాగంలో మున్సిపల్ పాలకవర్గంతో మాట్లాడి కళాశాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారని తెలిపారు. కళాశాల సమస్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్ళి ఎన్నో సమస్యలు పరిష్కరించాడని, అందరితో కలవడిగా ఉంటూ మంచి మనసున్న వ్యక్తి శ్రీనివాస్‌రెడ్డి అని, తన రిటైర్మెంట్ జీవితాన్ని ఆస్వాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల బృందం, అతిథులు అందరూ శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ భవాని స్వాగతపలుకులు అందించగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గణపతిరావు అధ్యక్ష పలుకులు తెలిపారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services Ltd. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 05.07.2024 వ సమయం 10 గంటలకు Augmont Gold For All H No 11-2-30, 1st floor, Near congress Bhavan, Wyra Road, Khammam-507001. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**SREE MAHEERA KHAMMAM :**
**SREE-48458, SREE-02969, SREE-04892.**

For More Details, Please Contact :
Kakkerla Sukumar : Mob. 9704858037

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

పనిచేసే తత్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

-హెన్రీఫోర్డ్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధివిధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనల్లో చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారిపోతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేకవ్యాధులకు లోనవుతున్నారు.మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలం వస్తుందంటే కాలుష్య రక్కసి విసురుతున్న పంజాకు వారూవీరు అని తేడాలేకుండాఅందరూ చిక్కుకుపోతున్నారు. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో యేటా వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంగా విధిస్తున్న నిబంధనలను కొందరు పాటించకపోవడంతో పరిస్థితి ప్రతి యేడాది పరాకాష్టకు చేరుకుంటున్నది. దాదాపు పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు వస్తున్నాయంటే ఏస్థాయికి చేరిందో ఊహించుకోవచ్చు. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు అందుతున్నాయి.ముఖ్యంగా కోల్‌కతా,ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తున్నది.ఢిల్లీ పొరుగునున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనేవార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు ముంబాయి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీల్లో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలినాణ్యత,వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన సర్వేలో వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు వెల్లడికాగా మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి,వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాలనుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి.మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడ విస్తరించిపోతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2019లో భారత్ ఎంపికచేసిన 102నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పైశాతం మేర తగ్గించడానికి జాతీయ వాయు సూచికార్యక్రమం ఆరంభించారు.ఆ తర్వాత అదిక్రమేపీ 30నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభైశాతం దాకానియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా పాలకులు తీసుకున్నచర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు ఎన్నో దేశాలు ఫుల్‌స్టాప్ పెట్టించాయి.అడవులసంరక్షణకుప్రత్యేక దృష్టి సారించి పర్యావరణాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలను ఆయాదేశాలు తీసుకుంటూపురోగాభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యంచేస్తూ మోతాదుకు మించినపొగను వదులుతున్న వాహనాలు కోట్లసంఖ్యలో ఉండొచ్చు.వాటినినియంత్రించేందుకు ఎన్నోచట్టాలుతీసుకువచ్చారు.మరెన్నో నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్‌దుమ్ము ధూళి పెరుగుతున్నది. పెట్రోల్, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా కాలుష్యాన్ని మరింతపెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువులవల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పరిశోధన శాస్త్రజ్ఞులు చేసినఅధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడైంది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది.ప్రధానంగా భావితరం బాలికలబతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతున్నది. పక్షవాతం, ఊపిరితిత్తుల కేన్సర్‌కు ఈకాలుష్యమే మూలమవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలు ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలి.

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



తిరువళ్లువర్

# ప్రజావాక్కు



## సినిమా టిక్కెట్ ధరలు చుక్కల్లో..

సామాన్యుడు టిక్కెట్‌కొని సినిమాచూసే రోజులు ఎప్పుడో పోయాయి. ఇటీవల కొత్త సినిమాలు విడుదలైతే టిక్కెట్ల రేట్లు భారీగా పెంచడం సరైన పద్ధతి కాదు. చిన్న హాల్స్ నుండి పెద్ద హాల్స్ వరకూ అన్ని చోట్లా ధరలు పెరగడం వలన ప్రేక్షకుడి జేబుకు చిల్లుపడుతుంది. దీనికితోడూ పార్కింగ్‌గేట్లు, క్యాంటీన్‌లో కూల్‌డ్రింక్స్ తిను బండారాలపై అధికధరలు.మరోపక్క బ్లాక్‌టిక్కెట్స్ జోరుగా అమ్మకాలు ఇవ్వన్నీ కలగలసి పేద, మధ్య తరగతి ప్రేక్షకుడికి వినోదాన్ని దూరంచేస్తాయి.కావునా ప్రభుత్వం తక్షణం వీటిపై తీవ్రంగా స్పందించాలి. టిక్కెట్ ధరలు తగ్గించాలి. థియేటర్లో శుభ్రత సదుపాయాలు ఫైర్‌సేఫ్టీపై దృష్టి పెట్టాలి. క్యాంటీన్లో ధరలను ఎంఆర్పి ధరలకే అమ్మాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## హోటళ్లలో లోపించిన పరిశుభ్రత

చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు,ఇతరత్రా ప్రైవేటు ఉద్యోగాలు చేసే దంపతులు వంటకు సమయం వెచ్చించలేకపోతున్నారు.నాన్ వెజిటేరియన్ కాకుండా వెజిటేరియన్ వంటలు కూడా రకరకాల పద్ధతుల్లో మనకు తెలియని పేర్లతో, కల్తీ పొడర్లతో తయారై నాణ్యతలేని మసాలా వంటకాల తాత్కాలికరుచికి అలవాటుపడి అపరిశుభ్రాన్నికడుపులో నింపుతున్నారు.ఇటీవల తెలంగాణాలో60కిపైగా పెద్ద హోటళ్లలో ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేసినప్పుడు కుళ్లబెట్టిన మాంసాలు, పాడైపోయినగుడ్లు, బూజుపట్టిన, పుచ్చిపోయిన కూరగాయలవంటలు వండుతున్నట్లు గమనించారు. ఫుడ్‌సేఫ్టీపై అధికారుల తనిఖీలు,ఫైన్‌లు,శిక్షలు ఇవన్నీ చట్టాల్లోని లొసుగులతో చూసిచూడనట్లుపోతే అలసత్వంతో కఠిన శిక్షలు కరవైతే ప్రజలకు బతుకు భారమవుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## గట్టి చర్యలు చేపట్టాలి

ప్రపంచవ్యాప్తంగా అనేకనగరాలు,పట్టణాలుకాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. మానవ చర్యలవల్ల వాయుకాలుష్యం అంతకంతకు పెచ్చుమీరుతున్నది. ఒక్క వాయుకాలుష్యం కారణంగానే యేటాసుమారు 67లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ హెచ్చరించింది.ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వాలు, వ్యవస్థలు, ప్రజలు చురుగ్గా కృషి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సీరియల్ నంబర్ ముద్రించాలి

రేషన్ కార్డులపై సీరియల్ నెంబర్ ముద్రించాలి. ప్రతి నెలా రేషన్‌కార్డుదారులసెల్‌నెంబర్‌కు ఫలానానెంబర్ నుండి ఫలానా నెంబర్ వరకు ఈ తేదీలో రేషన్ ఇవ్వబడును అని ప్రతిరేషన్ డీలర్‌నుండివారి కార్డుదారులకు ఎస్ఎమ్ఎస్‌ల ద్వారా తెలియచేయడం వలన ఆయా తేదీలలో కార్డుదారులకు సులభంగా రేషన్ తీసుకోగలరు. పై పద్ధతులు ద్వారా రద్దీని తగ్గించవచ్చు. టెక్నాలజీని ఇందుకు ఉపయోగించుకోవడం వలన, పేదలు రేషన్‌కార్డుదారులు, ఆయా తేదీలలో సులభంగా రేషన్ పొందగలరు.వ్యాన్‌ల ద్వారా రోడ్లపై రేషన్ ఇవ్వడం అంటే ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లే అవుతుంది. వ్యక్తిగత గోప్యత అనే ఆర్టికల్ గురించి తెలుసుకోకుండా గత ప్రభుత్వం వ్యాన్‌ల ద్వారా రోడ్లలో రేషన్‌డెలివరీ ఇచ్చిప్రజల మనోభావాలను ఇబ్బంది పెట్టారు.

-అలహరి వెంకటేష్, ఆంధ్రప్రదేశ్

## నీటి ఒప్పందం శాంతియుతంగా జరగాలి

తీస్తానీటిఒప్పందం అనేదిశాంతియుతంగా జరగాలి.8.5 శాతం జనాభాకు ప్రధాన నీటి వనరుగా 14.5శాతం పంటలకు ప్రధాన జీవి గంజిగా ఉన్న ఈ నది నీటిని ఉమ్మడిగా పంచుకోవాలి అనిబంగ్లాదేశ్ అనుకోవడంలో ఎటువంటితప్పులేదు. మరోవైపు ఈ నీటిని పంచుకోవడం వలన ఉత్తరబెంగాల్ తీవ్రంగా నష్టపోతోందిఅని మమతచేస్తున్న వాదనలను సమగ్రంగా పరిశీలించవలసిన బాధ్యత ఉంది. 83 శాతం నది భారత్‌లోనే ప్రవహిస్తున్నప్పుడు సిక్కింలో150కిమీ.పశ్చిమ బెంగాల్‌లో123 కి.మీ ప్రవహిస్తున్నా నది నీటినివదులుకోవాలి అని ఏదేశం అనుకోదు. సిక్కింలోను, పశ్చిమబెంగాల్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టుసహజ పరికరాలకు లేదా ప్రకృతికి విఘాతం కలుగకుండా చూసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## పరీక్షల్లో తప్పిదాలు

ఈ యేడాది జరిగిన నీట్ 24 ర్యాంకులు వెలువడిన తర్వాత బయటపడిన దారుణ అక్రమాలు, ఉన్నత చదువుల వ్యాపారంలో పేపర్‌నీ సినిమాటిక్కెట్ బ్లాక్‌లో తీసుకున్నట్లు, తద్వారా వైద్యుడుగా మారడమే అభ్యర్థుల కోర్కెఅయితే, వారు భవిష్యత్తులో రోగుల ప్రాణాలు గాలిలో వదలరు అని భావించడం ఎంత మాత్రం నిజం. ఎంతో ప్రతిభతో ఉన్నత ర్యాంక్ వచ్చిన వ్యక్తులే పటిష్టమైన రోగ నిర్ధారణ చేయడం ఎంతో కష్టం. శిక్షపడడం జరిగినా, లేక తప్పించుకున్నా అది యావత్తు దేశానికి చేసిన అన్యాయం ఆనక తప్పదు.

-బొల్లోజు హేమకుమారి, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆస్పత్రుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత దక్కేనా?

**ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టిమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది.**

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

ఉస్మానియా, గాంధీలు తెలంగాణకే తలమానికం. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈవైద్యఆస్పత్రులు సమస్యల నిలయంగా నేడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం సహకారం అయిన తర్వాత వైద్యానికి పెద్దపీట వేస్తారని పేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. గాంధీ ఆస్పత్రికి సుమారు 170 సంవత్సరాల ఘనమైన చరిత్రఉంది. ఇది తెలంగాణలో రెండవ పురాతనమైన ఆస్పత్రి. భారతదేశంలో ఏడవ పురాతనమైన ఆస్పత్రిగా చరిత్ర కలిగిన దావకాన. నాణ్యమైన వైద్యాన్ని ప్రతి రోజూ వందల మందికి వందేళ్లకుపైగా అందిస్తూ వస్తున్న ఘన చరిత్ర కలిగిన గాంధీ ఆస్పత్రి. ఇది తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల వైద్య, ఆరోగ్య అవసరాలను కూడా తీరుస్తోంది. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2022-23 స్టేట్ ఫైనాన్స్ ఆడిట్ నివేదిక ప్రకారం ఆరోగ్యరంగ వ్యయంలో తెలంగాణ నిరంతరం వెనుక బడిఉంది.రాష్ట్రమొత్తం వ్యయంలో నాలుగుశాతం మాత్రమే ఉంది. 2017-18లో మిగతా రాష్ట్రాల్లో ఆరోగ్యానికి సగటు కేటాయింపులు 5.09 శాతం కాగా తెలంగాణలో 4.59 శాతం మాత్రమే కేటాయించింది. 2021-22లో సైతం మిగతా రాష్ట్రాలు ఆరోగ్యానికి 6.2 శాతం కేటాయించగా, తెలంగాణ కేవలం 4.19 శాతం మాత్రమే కేటాయించింది. తెలంగాణలో ఏర్పడిన కొత్త రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ బడ్జెట్ కేటాయింపులు గత యేడాదితో పోలిస్తే తగ్గించింది. ఈ సంవత్సరం బడ్జెట్ రూ.11,500కోట్లు కాగా, 2023-24 బడ్జెట్ రూ.12,161 కోట్లు కేటాయించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే రూ.661 కోట్లు తగ్గింది. గత వందేళ్ల కాలంలో హైదరాబాద్ నలుమూలలో నాలుగు వెయ్యిపడకల హాస్పిటల్స్ నిర్మిస్తున్నామని ప్రకటించి గొప్పగా శంకుస్థాపనలు చేసినప్పటికీ వాటిని పూర్తి చేయకుండా వదిలేయడం వారికి ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యమే ప్రాథమిక అవసరం. అత్యంత ప్రాధాన్యతతో చేయవలసిన అవసరం ఉండే కానీ నిర్లక్ష్యంతో కాలం వృధా చేస్తూ వాటిని పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ఎల్బీనగర్ గడ్డిఅన్నారంలో 21 ఎకరాల స్థలంలో 14 అంతస్తులు వెయ్యి పడకలతో ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్ ప్రాంతంలో 17 ఎకరాల్లో 14 అంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు. దీనితోపాటు ఆల్వాల్‌లో 29 ఎకరాల్లో ఐదంతస్తులలో మరొక వెయ్యి పడకల ఆస్పత్రి వస్తుందని ప్రకటన చేయడం జరిగింది. అంతేకాకుండా కరోనా సమయంలో అత్యవసర వైద్య సదుపాయాలు అందించిన టిమ్స్ హాస్పిటల్ కూడా వెయ్యిపడకలుగా మార్చి అన్ని రకాల కీలక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెస్తామని ప్రకటించడం జరిగింది. ఈ నాలుగు హాస్పిటల్స్ కనుక పూర్తి అయిపోయి ఉంటే ఉస్మానియా, గాంధీ లాంటి హాస్పిటల్స్‌పైన ఒత్తిడి కూడా కొంతమేరకు తగ్గి పేద ప్రజలకు



నాణ్యమైన వైద్యంఅందే అవకాశముండేది. టిమ్స్ హాస్పిటల్ 13 అంతస్తుల్లో ఉన్నప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో వైద్య పరికరాలను పెట్టకపోవడం వైద్యులను ఉంచకపోవడంతో క్రమక్రమంగా రోగులసంఖ్య తగ్గిపోయి హాస్పిటల్ మూసివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ టిమ్స్ హాస్పిటల్స్‌లో కేవలం ప్రతిరోజూ 15 నుంచి 20 మంది రోగులకు ఔట్ పేషెంట్ ద్వారా జ్వరం, జలుబు, దగ్గు లాంటి చిన్నచిన్న సమస్యలకు వైద్యాన్ని మాత్రమే అందించే ఆస్పత్రిగా తయారైంది. ఆర్భాటంగా ప్రకటించిన కొత్త ఆస్పత్రులు నేటికీ కూడా పూర్తికాకుండా అసంపూర్తిగానే మిగిలిపోయినటువంటి పరిస్థితిని రాష్ట్రప్రజల ముందు కనబడుతుంది. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రైవేట్ హాస్పిటల్స్ పరిగెత్తిన ఆ వైద్యబిల్లుల మోతచూసి గాంధీ, ఉస్మానియాలకు చేరుకుంటున్న పేద బిడ్డలు ఎంతో మంది. ఎంతో గణనీయమైన చరిత్ర కలిగిన ఈ ఆస్పత్రులు పేద ప్రజలకు ఊపిరిపోయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. మారుతున్న జీవనశైలిలో, పర్యావరణంలో వస్తున్న మార్పులతో ప్రజలు నిత్యం వివిధ రకాలైన అనారోగ్యాల పాలవుతుండడం సహజంగా కనిపిస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రులలో చిన్న జబ్బులకు సైతం లక్షల రూపాయల్లో బిల్లు వస్తుండడంతో పేద ప్రజలకు గాంధీ, ఉస్మానియాలే దిక్కవుతున్నాయి. జనాల తాకిడి పెరగడంతో వైద్యులు, వైద్యసిబ్బంది కూడా తీవ్ర ఒత్తిడితో, ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. ఒకే బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు రోగులను ఉంచి వైద్యమందించాల్సిన దుస్థితి కూడా నేటికీ కొనసాగుతుండడం దురదృష్టకరం.అనేక సందర్భాల్లో హాస్పిటల్‌సలో వరండాలే వార్డులుగా నేలపైన కూడా రోగులను ఉంచి అత్యవసర సేవలను అందించవలసిన పరిస్థితులను కూడా ఈ ఆస్పత్రులలో అనేక మార్లు కనిపించాయి. ఆస్పత్రులలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి అవసరమైన నిధులు, బాధ్యతాయుతమైన నిర్వహణ అవసరమైన విధంగా చర్యలు చేపట్టకపోవడం చాలా బాధాకరం. నిత్యం రద్దీగా ఉండే ఈ ముఖ్య ఆస్పత్రులలో డ్రైనేజీలు పొంగిపొర్లడం, టాయిలెట్ల నిర్వహణ చాలా దారుణంగా ఉండటం, పరిశుభ్రత లోపించడం, అవసరమైన మేరకు ఫ్యాన్లు, లైట్లు రోగులకి ఉండకపోవడం, అత్యవసర సేవల విషయంలో సైతం పలుమార్లు ఎసిలు మొరాయించడం లాంటి అనేక సమస్యలతో నేటికీ ఇబ్బందులుపడుతున్నారు. పేషంట్లతో పాటుఉండే అటెండర్లకు కనీస వసతిభోజన సదుపాయాలు లేక ఎంతో గోసపడుతున్నారు. వీటికితోడు రోగుల రద్దీని తట్టుకునే స్థాయిలో పెద్దభవనాలు మిగతా సదుపాయాలు కల్పించలేకపోవటమనేది ఖండించదగిన విషయం. పురాతనమైన భవనాల్లోనే వైద్యసేవలు కొనసాగించడం ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి చాలా స్పష్టంగా కనబడుతోంది. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య చేయించుకోవడానికి పేద ప్రజలకు అవకాశం ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులు కొన్నిరకాలైన జబ్బులు, జబ్బును నిర్ధారించుకునేందుకు చేసే పరీక్షలు, కొన్ని మెడిసిన్స్, ఇంజక్షన్స్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావు అని అదనపు ఛార్జీల భారం పేద ప్రజలపైన వేస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండటం అనేకసందర్భాల్లో కనిపిస్తోంది. అంతేకాకుండా ఈ పథకంలో భాగంగా కేటాయించిన బెడ్లు అయిపోయాయి.ఎవరైనా పేషంటు డిస్చార్జ్ అయిన తర్వాతమీకు ఇస్తాం, మీరు మళ్లీరండి అని చెప్పడం జరుగుతుండటంతో సరైన సమయంలో వైద్యం అందక, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.కాబట్టి ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి వాటి పటిష్టమైన నిర్వహణ చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. ఇప్పటి ప్రభుత్వమైనా కనీసం ప్రధాన బాధ్యతగా తీసుకొని వేలాదిమంది పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న ఉస్మానియా, గాంధీఆస్పత్రులకు కొత్త భవనాలు నిర్మించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే టిమ్స్‌ను పునరుద్ధరించడంతోపాటు గత ప్రభుత్వం ప్రకటించిన మూడు పెద్ద ఆస్పత్రుల నిర్మాణానికి కూడా కార్యాచరణ ప్రకటించి, సకాలంలో ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత నేటి కొత్త ప్రభుత్వంపైన ఉంది.

# మెట్రో నగరాల్లో తాగునీటికి కటకట!

రావుశ్రీ


దాదాపు గత ఐదు దశాబ్దాలుగా ధరిత్రి దినోత్సవం అని, ప్రపంచ జల దినోత్సవం అని, పర్యావరణ దినోత్సవం అని ప్రపంచదేశాలతో సహా మన భారతదేశంలోనూ జరుపుకుంటున్నారు. కానీ ఆ దినోత్సవాల ఆశయాలు దిశగా పయనంఉన్నదా? అంటే దాదాపు లేనట్లే కనపడుతుంది. దీంతో భూమిమీద అనేక విపత్తులు సంభవిస్తున్నాయి. పారిశ్రామికీకరణ వలన అడవులు నరికివేత, వివిధ రకాల కాలుష్యాలు పెరగడం, ఆధునీకరణ పేరుతో పట్టణాలు నగరాలు జనాభాతో కిటకిట హరిత విప్లవం ద్వారా అధికదిగుబడులు నిమిత్తం వాడే ఫెర్టిలైజర్స్ వాడకం, పెస్టిసైడ్స్‌వలన భూగర్భజలాలు కలుషితం, అవసరాలకు మించి భూగర్భజలాలు తోడి వేయడం, ప్లాస్టిక్ వాడకం పెరుగుట ద్వారా మొత్తం జలవ్యవస్థని ప్రశ్నార్థకం చేస్తుంది. దీనికి తోడు, చెరువులు కుంటలు, బావులు ఆక్రమాలకు గురవడం వల్ల భూగర్భజలాలు కనిష్టస్థాయికి పడిపోయినాయి. దీంతో మొత్తంమెట్రోనగరాల్లో తాగునీటికి కటకటఏర్పడింది. బిందెడు నీళ్లకోసం గంటల తరబడి వేచిచూసే పరిస్థితి. దీనికి కారణం మానవతప్పిదాలే అని ఇకనైనా అందరూ గుర్తించాలి.దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ ఎంత నీటి ఎద్దడిని అనుభవిస్తుందో, త్వరలో మనదేశంలో చాలా నగరాలు, పట్టణాలు నీటి బాధితనగరాలుగా ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే బెంగళూరు, చెన్నై,దేశ రాజధాని న్యూఢిల్లీలో మంచినీరు కొరకు ఎంత ఇబ్బంది పడుతున్నాయోఅందరం చూస్తూనేఉన్నాం. దీనికి ప్రధాన కారణం భూగర్భజలాలు అడుగంటిపోవడమే. మితిమీరిన జనాభా పెరగడం, అవసరాలకు మించి నీటివినియోగం పెరగడడం, బోరుబావులు ఎక్కువగావేయడం. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఉత్తరభారతదేశంలో పగటిఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో కూడా గత 120 సంవత్సరాల క్రితం రికార్డుఅయిన ఉష్ణోగ్రతలను బ్రేక్ చేసి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయి. భవిష్యత్తులో మరింత నీటిఎద్దడిని ఎదుర్కొనే పరిస్థితులు కనపడుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు,స్థానిక పాలనా యంత్రాంగం, నీటి వనరుల శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా అడవులు రక్షించుకోవాలి. మొక్కలు పెంచాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలి. బోరుబావులపై నియంత్రణ ఉంచాలి. పట్టణ పరిపాలనశాఖ, టౌన్‌ప్లానింగ్, నీటి సరఫరా వ్యవస్థ పకడ్బందీగా పనిచేయాలి. ప్రతీ పౌరుడు నీటిని సక్రమంగా వినియోగించుకోవాలి. నీటిని వృధా చేయరాదు. చెరువులు కుంటలు పూడికలు తీయాలి.అక్రమాలను తొలగించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం, నియమనిబంధనలు అనుసరించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి. ప్రకృతివనరుల దోపిడీపై నిఘా పెంచాలి. వ్యర్థాలు నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. వలసలు నియంత్రణ చేయగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు, ప్రజలు, వివిధశాఖల అధికారులు సమన్వయంతో, సహకారంతో పనిచేయడంద్వారానే నీటి సమస్యలను అధిగమించగలం. అదే విధంగా రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ సక్రమంగా జరగాలి. సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. నదుల కాలుష్యం తగ్గించాలి.పూడికలు తీయాలి. కాలువలు చెరువుల నిర్వహణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

# ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయని రాజకీయ పార్టీలు



శ్రీనివాస గుండోజు

రాజకీయ నాయకులు పదవుల కోసం వారు అప్పటికే ఉన్న పార్టీ సిద్ధాంతాలకు, ఎన్నికల్లో ప్రజాతీర్పుకు విలువ ఇవ్వకుండా పార్టీలు మారుతుంటారు. అందుకు వారికున్న కారణాలు వారి అంతర్గత విషయం. రాజకీయ నాయకులు స్వలాభంకోసం పార్టీలు మారుతున్నారు. ఇక ప్రజల విషయానికి వస్తే ఫలానా పార్టీ సిద్ధాంతాలు, పార్టీ నాయకుని నాయకత్వాన్ని విశ్వసించి ఆ పార్టీ లేదా ఆ నాయకుడు అధికారపగ్గాలు చేపడితే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని భావించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారు. వారి తీర్పు ప్రకారం స్పష్టమైన మెజారిటీ స్థానాలను గెలిచిన పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఇది ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పుకు ఇచ్చిన విలువ. దీనిని అతిక్రమించిన రాజకీయ నాయకులకు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం శిక్షలుంటాయి. కానీ ఆ ఫిరాయింపుల చట్టంలో ఎన్నోలొసుగులు ఉండడంతో ఆచట్టాన్ని రాజకీయ వ్యభిచారులు లెక్కచేయకుండా చట్టంలో ఉండే లొసుగులను వాడుకొని ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కేసి యధేచ్ఛగా పార్టీలు మారుతున్నారు.ఒక ఎమ్మెల్యే తాను గెలిచిన పార్టీ అధికారంలో లేకపోతే, ప్రతిపక్షపాత్ర పోషించాలి. కానీ ప్రస్తుతం అలా జరగడం లేదు. ఎమ్మెల్యేలు ఎందుకు అధికారం ఉన్న పార్టీలోకి మారాల్సిన పరిస్థితి వస్తోంది? అధికారంలో లేకపోయినప్పటికీ తాను గెలిచిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్షంలో నిలవలేనిస్థితి దాపురిస్తోంది. కేవలం ఎమ్మెల్యేలకే కాదు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ పాలక పదవులలో ఉన్న ఎవరైనా సరే ఐదేళ్ల ప్రజాతీర్పును గౌరవించి ప్రతిపక్ష పార్టీలో ఎందుకు కొనసాగలేకపోతున్నారు? అసలు ఇలాంటి విచ్చలవిడి పార్టీ మార్పులు ఎందుకు మొదలయ్యాయి? ఎవరు దీనికి ఆద్యులు? దీనికి ఎక్కడ, ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుంది? అనే ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలను అన్వేషిద్దాం. పూర్వం ప్రజాతీర్పుకు విలువనిచ్చి ప్రజాతీర్పును గౌరవించి సిద్ధాంతపరంగా పార్టీలను నమ్ముకుని ప్రజాక్షేత్రంలో పనిచేసేవారు. ఒకపార్టీ అధికారం కోల్పోయినంతమాత్రాన అధికారంలో లేని పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న పార్టీలోకి మారకపోయేవారు. ప్రతిపక్షనేతగా ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన అధికార పార్టీతో సైద్ధాంతికపరంగా పోరాడుతూ ప్రజలకు మరింత చేరువఅయ్యేవారు. అలాంటి నీతి, నిబద్ధత కలిగిన రాజకీయాలు ఎన్టీఆర్ హయాంలో టిడిపి, కాంగ్రెస్‌ల మధ్య కనిపించాయి. ఎన్టీఆర్ హయాం వరకు ప్రజాస్వామ్య విలువలు బతుకుతూనే వచ్చాయి. రాజకీయాలలో ప్రజలకు మంచి చేయాలనే తపన కంటే ఎదుటి పార్టీని బలహీనపరచాలి, వ్యూహాత్మకంగా దెబ్బ తీయాలనే అప్రజాస్వామిక ధోరణికలిగిన నాయకుల తీరు ఎక్కువైపోయింది. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాల మధ్య ఇలాంటి ధోరణి కనిపించేది. అప్పుడు పార్టీల సిద్ధాం తాలు కనుమరుగవుతూ వ్యక్తుల మధ్యవైరుధ్యాలే కనిపించేలా పరిస్థితులు మారుతూవచ్చాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



సిఎంగా ఉన్న కాలంలో ప్రతిపక్షంలో ఉన్నటిడిపి ఎమ్మెల్యేల నియోజకవర్గాల నిధుల విడుదలలో వివక్షచూపడం,తమ పార్టీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం లాంటి కక్షసాధింపుచర్యలు మొదలయ్యాయి. దీనితో వారివారి నియోజకవర్గాల అభివృద్ధి జరగకపోతే వారి ఏలికలోఉండే నియోజకవర్గాల ప్రజలముందు దోషిగా నిల్చోవలసి వస్తుందని భావించి గత్యంతరం లేక అధికార పార్టీలోకి ప్రతిపక్షపార్టీలో గెలిచిన ఎమ్మెల్యేల చేరికలుండేవి. అయితే అప్పట్లో వైఎస్ఆర్ లాంటి నాయకులు సిద్ధాంతాలకు ఎక్కువ విలువనిచ్చే విధంగా ఉండటంతో ప్రతిపక్ష పార్టీలోని ఎమ్మెల్యేలైనా ఆయనను కలిసి తమ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరితే కొంతమేరకు సహకరించేవారే తప్ప పార్టీల ఫిరాయింపులను అంతగా ప్రోత్సహించేవారుకాదని పలువురు నాయకులు తెలుపుతుంటారు. ఇక అనంతర పరిస్థితులను పరిశీలిస్తే రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఏర్పడ్డ ప్రభుత్వాలు తెలంగాణలో బిఆర్ఎస్, ఆంధ్రాలోటిడిపిలు ఒకరిపైఒకరు ఆధిపత్యాన్ని ప్రదర్శించే రాజకీయక్రీడల్లోనే అధిక దృష్టి కేంద్రీకరించాయి. ఎమ్మెల్సీల కొనుగోలులో ఓటుకు నోటు కేసుఇందుకు ఉదాహరణ. అందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ టిడిపిని నామరూపాలులేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగి టిడిపి నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలను మొత్తం గుండుగుత్తగా పార్టీ ఫారియంపులను ప్రోత్సహించి బిఆర్ఎస్‌లో చేర్చుకుంది.ఇందుకు టిడిపిలో గెలిచిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఇవ్వాల్సిన నిధులకు పూర్తిగా కోత విధించి, వారివారి వ్యాపారాల్లో లొసుగులపై ఫోకస్ చేసినట్లు అప్పట్లోవార్తలు చక్కర్లుకొట్టాయి.అలాగే అప్పట్లోప్రధాన ప్రతిపక్షంగా 19స్థానాలు గెలిచిన అసెంబ్లీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ టార్గెట్‌చేసేసి మెజార్టీ ఎమ్మెల్యేలను నయాన్నో, భయాన్నో లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకుంది బిఆర్ఎస్. దీనితో కనీస ప్రతిపక్ష హోదా లేకుండా కాంగ్రెస్ గతపదేళ్లలో అధమస్థానానికి పడిపోయింది. ఆంధ్రాలోనూ పార్టీ ఫిరాయింపులు ఊపందుకున్నది. ఇదివరకు ప్రజాసేవ చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నవారే రాజకీయాల్లోకి వచ్చేవారు. గతంలో ఆస్తులు కూడగట్టుకోవడం అటుంచితే ప్రజాసేవలో ఆస్తులు పోగొట్టుకున్నవారు కూడాఉన్నారు. అయితే రానురాను పరిస్థితుల్లో మార్పులువచ్చాయి. అధికార ప్రభుత్వాలు వ్యాపారులను వేధించడం మొదలైనప్పటి నుంచి ప్రభుత్వాల నుంచి తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు వ్యాపార దిగ్గజాల కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో ఏదైనా పార్టీలోఉండాలనే తలంపు అధికమైంది.అలా రాజకీయ రంగప్రవేశం చేసి తమ వ్యాపారాలను కాపాడుకునే వ్యాపారవేత్తల విజయగాథలు,ఇతర వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా నిలవడంతో అధికార ప్రభుత్వాలకు కోటానుకోట్లను చందాలు ఇవ్వడంకంటే తామే ఒక ఎమ్మెల్యేనో,ఎంపినో అయిపోతేపోలా అనే ఆలోచన వ్యాపారవర్గాల్లో పెరిగిపోయాయి. వ్యాపారవేత్తలు రాజకీయాలోకి రావడం ఎప్పుడైతే అధికమైందో అప్పటి నుండి రాజకీయాల్లో వ్యాపార ధోరణి పెరిగిపోయింది. ఫిరాయింపులకు మరోకారణంరాజకీయాల్లో పెరిగిపోయిన బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు. ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేసేసి వారి వ్యక్తిగత విషయాలపై లేదా వ్యాపార సంబంధాలపై, ఇతర విషయాలపై ఫోకస్ చేసి బ్లాక్ మెయిల్ చేసి పార్టీల ఫిరాయింపులకు దారి తీయడం లాంటి చర్యలు గత 10సంవత్సరాలలో అత్యధికంగా జరిగాయని ఆరోపణలున్నాయి. ఈ ఫిరాయింపులకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే ముందుమారాల్సింది పార్టీల అధినేతలు.

# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై1:** కొత్త నేర,న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీలేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్ర తలకు భంగం కలిగించే చర్యలుశిక్షార్హమైనవి అని వెల్లడించారు. కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్రవాహన దొంగతనానికి సంబంధించినది హోంమంత్రి తెలిపారు. దీనికి ముందు ఢిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దీనిపై మంత్రి స్పష్టత ఇచ్చారు. కొత్త న్యాయచట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో తొమ్మిదిన్నరగంటలు, రాజ్యసభలో ఆరుగంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపిలకు కూడా లేఖ రాశాం అన్నారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే తాము న్యాయానికి పెద్ద పీట వేశామని మరోసారి గుర్తుచేశారు. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి.




# పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,జులై 1:** ప్రతిపక్షాల గొంతు నొక్కడమే లక్ష్యంగాచేసుకుని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీల ఎంపిలు ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈప్రభుత్వం దుర్వినియోగంచేస్తోందని వారు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలపై మోడీప్రభుత్వ వ్యవహార శైలికి నిరసనగా సోమవారం పార్లమెంటుప్రాంగణంలో ఇండియా కూటమికి చెందిన ఎంపిలు ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసం వారిపై కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగించడం ఆపాలని ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. అయితే అవినీతిచేసిన వారు బిజెపిలో చేరితే వారికి అవినీతి చేసుకునేందుకు లైసెన్సు ఇస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ఆందోళనల్లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతోపాటు ఆమ్ ఆద్మీపార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఆయనకు ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనితో కేజ్రీవాల్ బెయిల్ రద్దుచేయాలంటూ ఢిల్లీ హైకోర్టును ఈడీ ఆశ్రయించింది. ఆయన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించింది. ఇంకోవైపు అరవింద్‌కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టుచేసింది. జులై 12వ తేదీవరకూ కేజ్రీవాల్‌కు ఢిల్లీకోర్టుజ్యుడిషియల్ కస్టడీ విధించింది. మరోవైపు ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ గతవారం అరెస్టుచేసిన సంగతి తెలిసిందే.

# 90 శాతం కాపీ పేస్ట్.. ఎంపిలను సస్పెండ్ చేసి తీసుకొచ్చారు

## కొత్త న్యాయ చట్టాలపై ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ, జులై 1:** గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. ఫలితంగా భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అధికార పక్షం చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం కొత్త చట్టాలను బలవంతంగా అమల్లోకి తెచ్చారని ఆరోపిస్తున్నాయి. ఎన్నికల్లో రాజకీయంగా, నైతికంగా దెబ్బతిన్న ప్రధాని మోడీ, బిజెపి రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. అయితే నేటి నుంచి అమలవుతున్న మూడు నేర న్యాయ చట్టాలను 146 మంది ఎంపిలను బలవంతంగా సస్పెండ్ చేసి ఆమోదించారనేది అసలు వాస్తవం. కానీ, భారత పార్లమెంటరీ ఈ బుల్డోజర్ న్యాయం ఆధిపత్యాన్ని ఇండియా కూటమి ఆమోదించబోదు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. గత శీతాకాల సమావేశాలనుద్దేశించి ఖర్గే పై వ్యాఖ్యలు చేశారు. రెండు సభల్లో చాలామంది విపక్ష ఎంపిలను అప్పట్లో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి సంబంధించి విపక్షాలు చేపట్టిన నిరసన మధ్య అప్పటి సస్పెన్షన్లు కొనసాగాయి. ఆ సమయంలోనే కొత్త న్యాయచట్టాలు పార్లమెంట్ ఆమోదం పొందాయి. మరోవైపు కొత్త న్యాయచట్టాల్లో 90,00 శాతం పాత వాటి నుంచి కాపీ కొట్టారని సీనియర్ కాంగ్రెస నేత పిచిదంబరం తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న చట్టాల్లో కొన్ని సవరణలు చేస్తే సరిపోయేదని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాల్లో మెరుగులు దిద్దినప్పటికీ వాటిని సవరణల రూపంలో తీసుకురావాల్సిందన్నారు. అయితే కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొన్ని విషయాల్లో స్థాయి సంఘాలు సైతం తమ అభ్యంతరాలు తెలియజేశాయని పేర్కొన్నారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు. వీటిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసేందుకు దీర్ఘ కాలంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సి రావొచ్చని తెలిపారు. కొత్త చట్టాలను తృణ మూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఓబ్రియన్ రాజ్యాంగ విరుద్ధమైన, క్రూరమైనవిగా అభివర్ణించారు. ఇండియా కూటమి నుంచి కొంతమంది వీటిపై పార్లమెంట్ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు. చట్టాలపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సవివరమైన లేఖను కూడా అందించినట్లు వెల్లడించారు. మరోవైపు వీటిని తేవడంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్ద పీట వేశామని చెప్పారు. భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారన్నారు. దీంతో ఇక వలసపాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగు కానున్నాయని తెలిపారు. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని పేర్కొన్నారు.



# ధన్‌ఖడ్, ఖర్గే సంభాషణ.. సభలో నవ్వులే నవ్వులు!



**న్యూఢిల్లీ, జులై1:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగడం సాధారణంగా చూస్తుంటాం. ఈ క్రమంలో రాజ్యసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేల మధ్య వాడివేడి సంభాషణ జరిగిన రెండు రోజులకే వారి మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణతో సభలో నవ్వులు విరిసాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించేందుకు విపక్ష నేత మల్లిఖార్జునఖర్గే లేచి నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మోకాళ్ల నొప్పుల కారణంగా ఎక్కువ సేపు నిలబడి ఉండలేకపోతున్నానని ఛైర్మన్ అనుమతిస్తే కూర్చొని మాట్లాడతానని విజప్తి చేశారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ సభలో ప్రసంగించేటప్పుడు మీరు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ ఇబ్బందిగా ఉంటే మీరు కూర్చున్న చోట నుంచే మాట్లాడవచ్చు. ఆ నిర్ణయం మీదే అని బదులిచ్చారు. కూర్చొని చేసే ప్రసంగం, నిలబడి మాట్లాడి చేసేంత ఉద్రేకంగా ఉండదని ఖర్గే నవ్వుతు చెప్పారు. విపక్ష నేత మాటలతో ఛైర్మన్ కూడా ఏకీభవించడంతో ఇద్దరూ నవ్వులు చిందించారు. ఈ విషయంలో నేను మీకు సాయం చేస్తాను అని ఛైర్మన్ ధన్‌ఖడ్ అన్నారు. ఛైర్మన్ కూడా కొన్ని సందర్భాల్లో తమకు సాయం చేశారని దాన్ని తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని ఖర్గే పేర్కొనడంతో సభ మొత్తం నవ్వులతో నిండిపోయింది. తమ నవ్వులతో సభ్యులు నన్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఛైర్మన్ కూడా తోడయ్యారు అని ఖర్గే మళ్లీ వ్యాఖ్యానించారు. తాను కూడా ఒక్కోసారి అలాగే మాట్లాడతానంటూ ధన్‌ఖడ్ చమత్కరించారు. ఇలా ధన్‌ఖడ్, ఖర్గేల మధ్య కొనసాగిన సంభాషణలతో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కూడా చిరునవ్వులు చిందించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా సభలో వాతావరణం వేడెక్కింది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. యూనివర్సిటీలు, ఎన్‌సిఇఆర్‌టీతోపాటు ఇతర విద్యా సంస్థల్లో వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్ల నియామకాలపై ఆర్ఎస్ఎస్ ప్రమేయం ఉంటోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఈ సంస్థ దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. దేశ ప్రగతి కోసం శ్రమిస్తున్న ఎంతో మంది గొప్పవారు దీనిలో ఉన్నారు. అలాంటివారు ఆర్ఎస్ఎస్‌లో భాగమవడం నేరమా? అని ప్రశ్నించారు.

# సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్‌కు ఐదేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ,జులై1:** హక్కుల కార్యకర్త ఉద్యమ నాయకురాలు మేధా పాట్కర్‌కు పాతికేళ్లనాటి క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ఐదు నెలల సాధారణ జైలు శిక్ష చెపుతూ ఢిల్లీలోని సాకేత్‌కోర్టు న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా మేధా పాట్కర్ తన పరువుకు భంగం కలిగించారని పేర్కొంటూ ఆమెపై క్రిమినల్ పరువునష్టంకేసు దాఖలుచేసారు. తనప్రతిష్టను ప్రజల్లో కించపరిచే విధంగా ఆమె వ్యవహరించారని పేర్కొంటూ ఈ కేసు దాఖలయింది. దిగువకోర్టు ఐదేళ్ల జైలుతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్‌కు రూ.10 లక్షలు పరిహారంగా కూడా చెల్లించాలని, ఆయన ప్రతిష్టకుభంగం కలిగించినందుకు ఈ జరిమానా చెల్లించాలని అన్నారు. అయితే ఆమె అప్పీలు చేసుకునేందుకు వీలుగా కోర్టు సిఆర్‌పిసి 389(3) ప్రకారం ఆమెకు విధించిన శిక్షను ఆగస్టు ఒకటవ తేదీ వరకూ సస్పెన్షన్‌లో ఉంచింది. ఢిల్లీలోని సాకేత్ మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్ రాఘవ్‌శర్మ ఈ ఏడాది మేనెలలోనే శిక్షార్హురాలిగా పేర్కొంటూ తీర్పును రిజర్వు చేసారు. 2000వ సంవత్సరంనుంచి సక్సేనాతో మేధాపాట్కర్ ఈకేసును ఎదుర్కొంటున్నారు. తనపైనా, నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా సక్సేనా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడంపై ఆమె కేసుదాఖలుచేసారు. అప్పటికి సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. దీనిపై సక్సేనా కూడా రెండుకేసులు దాఖలుచేసారు. తనపై ఒక టివిచానల్ చర్చలో తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా మేజిస్ట్రేట్ తన తీర్పులు మేధాపాట్కర్ సక్సేనాపై చేసిన వ్యాఖ్యలు ఆయన పరువుకు భంగం కలిగించేవే కాకుండా ప్రజల్లో ఆయనపట్ల వ్యతిరేకభావం పెంపొందించేవిగా ఉన్నాయన్న వాదనతో ఏకీభవించారు.

# ఇయు అధ్యక్షస్థానంలోకి హంగేరీ..!

## రష్యాతో అంటకాగడంపై ఇయులో ఆందోళన



**బుడాపెస్ట్,జులై 1:** రొటేషన్ పద్ధతిలో కొనసాగుతున్న ఐరోపాకూటమి అధ్యక్ష స్థానం ఈసారి హంగేరి చేపడుతోంది. రష్యాకు స్నేహపూర్వకంగా ఉండే హంగేరీ ఈసారి యూరోపియన్ యూనియన్ (ఈయూ) సారథ్యం చేపడుతుండటంపై కూటమి దేశాల్లో ఆందోళన వ్యక్తం అవోతంది. నేషనలిస్టు ప్రధాని విక్టర్ ఓర్బాన్ 2010నుంచి నేటివరకూ ఈ మధ్య ఐరోపా దేశానికి ప్రధానిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సరళీకృత ప్రజాస్వామ్యం నుంచి కఠిన తరహా ప్రజాస్వామ్యవ్యవస్థవైపు తన పాలన సాగించారన్న భావన కూటమి దేశాల్లో ఉంది. అంతేకాకుండా మానవహక్కుల హననం, శాంతిభద్రతలపరంగా తరచూ బ్రస్సెల్స్‌తో వివాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్న వేళ ఐరోపా కూటమిలో రష్యాతో స్నేహంచేస్తున్న ఏకైక దేశంగా హంగరీ నిలిచింది. గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు హంగెరీదేశం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తోందని ఒక తీరాక్మనంకూడాచేసింది. ఇలాంటిపరిణామాల నేపథ్యంలో ఆరునెలలపాటు యూరోపియన్ కూటమికి ఎలా అధ్యక్ష స్థానంతీసుకుంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. 27 దేశాల కూటమికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు తాము సిద్ధమేనని వెంటనే విధుల్లోకి వస్తామనిహంగేరి చెపుతోంది. అన్ని సభ్యదేశాలతోను మంచి సబంధాలు కొనసాగిస్తామని హంగేరియన్ యూరోపియన్‌యూనియన్ వ్యవహారాల మంత్రి జానోస్ బోకా చెప్పారు. జూన్ మధ్యస్తంలోనే ఆయన ఈయూ అధ్యక్ష బాధ్యతల్లో నిర్వర్తించే ప్రణాళికలను విడుదలచేసారు. ఈసారి హంగేరి తన అధ్యక్ష హోదాలో ఐరోపాను మరోసారి గొప్ప కూటమిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఇదే మా నినాదం అని ప్రకటించింది. 2011లో హంగేరి ఈయూ అధ్యక్షస్థానంలో కొనసాగింది. ఈయూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు వీలుగా హంగేరి ప్రధాని ఓర్బాన్ కీలకయూరోపియన్ దేశాలన్నింటిలోను గత వారంలోనే పర్యటించారు. అక్రమ వలసలు అరికట్టడం, పాశ్చాత్య బాల్కన్స్ దేశాలపరంగా మరో అడుగు ముందుకువెళ్లి ఈయూ సభ్యత్వం కల్పించడం వంటి కీలక అంశాలున్నాయి. ఇందుకు సం బంధించి ఈయూ అధ్యక్ష స్థానంలో ఏడు ప్రాధాన్యతలను సిద్ధంచేసుకున్నట్లు ఓర్బాన్ తెలిపారు. ప్రభుత్వకొనుగోళ్లు, శరణార్థులుగా వచ్చి ఆశ్రయం తీసుకునే వారిపట్ల అనుసరించే విధానం, ఎల్జీబిటిక్యూ హక్కులు వంటి వాటి ఈయూ స్తంభింపచేసిన నిధులను విడుదల చేయాలన్న ప్రధాన లక్ష్యంతోకూడా హంగేరీ ఉంది.

# ఇప్పటికీ ప్రజల వద్దే 7581 కోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు

## రిజర్వుబ్యాంకు తాజా నివేదిక వెల్లడి



**ముంబయి,జులై1:** రెండువేలరూపాయల కరెన్సీ నోట్ల చెలామణీని ఉపసంహరించిన తర్వాత 97.87శాతం నోట్లు తిరిగి వచ్చేసాయని, కేవలం 7581 కోట్లు మాత్రమే ఇంకా ప్రజలవద్ద ఉన్నట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. 2023 మే 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 3.56 లక్షలకోట్ల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఆనాటినుంచి ఈ ఏడాది జూన్ 28వ తేదీవరకూ చూస్తే 7581 కోట్లు మాత్రమే ఇప్పటికీ ప్రజలవద్ద ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. దీన్నిబట్టిచూస్తే 97.87శాతం నోట్లు చెలామణినుంచి వెనక్కి వచ్చేసాయని ఆర్బీఐ ప్రకటన విడుదలచేసింది. 2023 అక్టోబరు ఏడో తేదీవరకూ అన్ని వాణిజ్య బ్యాంకుల శాఖల్లోను వీటిని ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పించింది. అలాగే రిజర్వుబ్యాంకు 19 ప్రాంతీయ కార్యాలయాల వద్ద కూడా ఈ ఉపసంహరణ సౌకర్యం ఏర్పాటుచేసింది. అన్ని రిజర్వుబ్యాంకు కార్యాలయాల్లో కూడా రెండువేల రూపాయల కరెన్సీనోట్లను జమచేసుకునేందుకు అనుమతించారు. అలాగే పోస్టాఫీసుల ద్వారా కూడా రెండువేల రూపాయల నోట్లను ఆర్బిఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తూ తమ ఖాతాల్లో జమచేయాలని కోరుకుంటున్నారు. దేశంలో అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, గువాహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం నగరాల్లో రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయా లున్నాయి. రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను 2016 నవంబరులో రిజర్వుబ్యాంకు చెలామణిలోకి తెచ్చింది. వెయ్యిరూపాయల నోట్లు, 500 రూపాయల నోట్ల స్థానంలో వీటిని అమలుకు తెచ్చిన సంగతి తెలిసిందే.

# చోప్రా సంఘటనపై నివేదిక కోరిన బెంగాల్ గవర్నర్

## జంటను రోడ్డుపై కొట్టిన జెసిబి తాజిముల్ అరెస్ట్



**కోల్‌కత్తా,జులై 1:** బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో బహిరంగంగానే ఎమ్మెల్యే అనుచరుడు ఒకజంటపై చేసిన దారుణ దాడిపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ సివి ఆనందబోస్ మమతా బెనర్జీని కోరారు. ఈ సంఘటన వైరల్ విడియోలుచేసి ఎంతో షాక్ అయ్యానని, ఇది అత్యంత దారుణమైన సంఘటన అని పేర్కొంటూ తక్షణమే ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదుచేసి ఎమ్మెల్యే అనుచరుడుగా భావిస్తున్న తాజ్‌ముల్‌ను అరెస్టుచేసారు. ఆతడిని స్థానిక టిఎంసి నేత అని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ఈ జంట అక్రమ సంబంధం నెరపుతున్నట్లు వివాదం రేగడంతో వెంటే కంగారూ కోర్టు నిర్వహించి ఇద్దరినీ కర్రతో చితకబాదిన సంగతి తెలిసిందే. ఆదివారమే పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. ఆతడు తనంత తాను ఆప్రాంతంలో డాన్‌గా చెప్పుకుంటుంటాడని, అయితే టిఎంసి నాయకులు మాత్రం తాజిముల్‌కు పార్టీలో ఎలాంటి పదవిలేదని చెపుతున్నారు. విడియో ఆధారంగానే పోలీసులు కేసునమోఎదుచేసారు. ఉత్తరదినాజ్‌పూర్ జిల్లాలోనే దిఘల్‌గాంవ్ గ్రామానికి చెందిన తాజిముల్ ఇలా వీధిపంచాయితీలు నిర్వహిస్తూ ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. తనకు చెందినఅన్ని ప్రాంతాల్లోను ఇలాగే కంగారూ కోర్టులు నిర్వహించి వివాదాలు పరిష్కరిస్తుంటాడని, స్థిరాస్థి లావాదేవీలనుంచి సహజీవనం కేసుల వరకూ అన్నీ ఆయనే పరిష్కరిస్తుంటాడని, భౌతికంగా దాడులుచేయడంతోపాటు ఆతడు జరిమానాలు కూడా విధిస్తుంటాడని స్థానిక నాయకులు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ఆతడిని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ప్రతిపక్షం లేకుండా చేసుకున్నాడని అందుకే ఆతడిని ప్రత్యర్థులందరినీ పతనంచేసిన నేతగా జెసిబి అని పిలుస్తారన్నారు. ఈ సంఘటనలో బాధితులు, వారి కుటుంబాలుకూడా ఫిర్యాదులుచేసేందుకు భయపడుతున్నట్లు తేలింది. మొత్తం లఖిపూర్ పంచాయితీ ప్రాంతం ఆతడు, ఆతని టీమ్ కంట్రోల్‌లో ఉంటుందని, ఆప్రాంతాన్ని ఏలుతున్నాడని, ఎమ్మెల్యే మద్దతు ఉన్నందున ఎవ్వరూ ఏమీ చెప్పలేకపోతున్నారని సిపిఎంజిల్లా అధ్యక్షుడు అనారుల్ హక్ అన్నారు. చోప్రా టిఎంసి ఎమ్మెల్యే హమిదుల్ ఇస్లామ్ మాట్లాడుతూ పోలీసులు చర్యలు తీసుకున్నారని, ఈసంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై బహిరంగంగా ఒక జంటను ఇలా కొట్టడం దారుణమన్నారు.



# యుద్ధం చేస్తామంటే విడుదల చేస్తాం

## ఖైదీలకు ఉక్రెయిన్ అవకాశం

**కీవ్, జులై 1:** దాదాపు రెండున్నరేళ్లుగా రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్.. యుద్ధ భూమిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. సైన్యాన్ని పటిష్టం చేసేందుకు ముమ్మరంగా నియామకాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే తొలిసారిగా జైలులోని ఖైదీలను కూడా సైన్యంలోకి తీసుకొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు చేస్తోంది. మాస్కోకు వ్యతిరేకంగా యుద్ధంలో చేరుతామనే వారిపై కేసులో కొట్టేసి జైలు నుంచి విడుదల చేస్తామని ఉక్రెయిన్ ఆర్మీ ఖైదీలకు ఆఫర్ ఇచ్చింది. 'ఈ నిర్బంధ జీవితానికి ముగింపు పలకండి. కొత్త జీవితాన్ని ప్రారంభించండి. ఇందుకోసం మీరు చేయాల్సింది ఒకటే..! మీ మాతృభూమిని కాపాడుకునేందుకు ఫ్రంట్‌లైన్‌లో పోరాడాలి' అని ఆర్మీ రిక్రూటర్లు ఖైదీల్లో ప్రేరణ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖైదీలను విడుదల చేసి వారిని సైన్యంలో తీసుకునేందుకు ఉక్రెయిన్ గత నెల పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లును ఆమోదించింది. ఇప్పటికే 3000 మంది ఖైదీలను పైలట్ ప్రోగ్రామ్ కింద మిలిటరీ యూనిట్లలోకి తీసుకోగా ఇప్పుడు మరో 27 వేల మంది కోసం కొత్త రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. ఖైదీలకు పడిన శిక్షణు సమీక్షించి.. వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించిన తర్వాతే వారిని ఇంటర్వ్యూ చేస్తోంది. అత్యాచారం, హత్య వంటి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారిని అనర్హులుగా ప్రకటించింది. ఇంటర్వ్యూలో ఎం పికైన వారికి ఆర్మీ క్యాంపుల్లో సాధారణ శిక్షణ ఇవ్వనుంది. ఆయుధాలను ఎలాపట్టుకోవాలి, యుద్ధ పరికరాలను ఎలా ఉపయోగించాలి అన్నది నేర్పించిన తర్వాత యుద్ధ విధుల్లోకి పంపించనుంది. ఈ ప్రోగ్రామ్‌కు ఖైదీల నుంచి మంచి స్పందన వస్తోంది. రష్యాతో యుద్ధం కారణంగా ఉక్రెయిన్ సైన్యంలో ప్రాణనష్టం భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎంతమంది సిబ్బందిమరణించారనే విషయాన్ని కీవ్ అధికారికంగా ప్రకటించినప్పటికీ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ఫ్రంట్‌లైన్ కమాండర్లు చెబుతున్నారు.

# పారిస్‌లో నడిరోడ్డుపై కూలిన విమానం..ముగ్గురు మృతి



**పారిస్, జులై 1:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఓ చిన్న విమానం నడిరోడ్డుపై కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయ పడ్డారు. పారిస్‌కు తూర్పున నోఇయసిల్‌లో గల ఎ4 మోటర్ వేపపై విమానం కూలిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న ఈ తేలికపాటి విమానం విద్యుత్ వైర్లను తాకడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. గాయాల పాలైన వారిని ఎయిర్ అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈప్రమాదంలో ఏ4 మోటార్‌వే ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మంత్రి కొండా సురేఖతో అటవీ పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ భేటీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన అహ్మద్ నదీమ్ సోమవారం సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ నదీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనం పెంపుదల, కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న కార్యక్రమాలు ఈ ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. కాగా, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కొత్త మెంబర్ సెక్రటరీగా నియమితులైన బి.రవి మంత్రి కొండా సురేఖను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలిలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు, నిధులు, కేంద్ర ప్రభుత్వ సహకారం, తదితర అంశాలపై మంత్రి సురేఖ ముఖ్య కార్యదర్శితో చర్చించారు.



## సిఎం రేవంత్‌తో యంగోన్ కార్పొరేషన్ బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో యంగోన్ కార్పొరేషన్ సీఈవో,చైర్మన్ కిహాక్ సంగ్ బృందం సోమవారం సాయంత్రం భేటీ అయింది. ఈ సందర్భంగా పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు.

## అధిక డొనేషన్లు వసూలుచేస్తున్న అటానమస్ ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### టిఎఫ్ఆర్‌సి చైర్మన్‌కు ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్(ఐఎస్‌యూ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో టాప్ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలుగా పేరున్న అనేక కాలేజీల్లో అటానమస్ గుర్తింపు తెచ్చుకున్న కాలేజీలు అధిక డొనేషన్లు వసూలు చేస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ చైర్మన్‌కి ఐఎస్‌యూ జాతీయ అధ్యక్షులు పాపని నాగరాజు సోమవారం విజ్ఞప్తి చేశారు. అధిక డొనేషన్లు తీసుకుంటున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు. పేరున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అటానమస్ పేరుతో రూ. లక్ష నుంచి మొదలుకొని రూ. 26 లక్షల వరకు మేనేజ్‌మెంట్ కోటా కింద దోచుకుంటున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయా కాలేజీలు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించకపోవడం వలన స్కిల్ డెవలప్‌మెంట్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించే పరిస్థితిని కల్పించాయన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల అడ్మిషన్లపై పూర్తిస్థాయిలో నిఘా యంత్రం ప్రయోగించి చర్యలు తీసుకోవాలని నాగరాజు డిమాండ్ చేశారు.

## ద.మ.రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజనీర్‌గా సౌరభ్ బందోపాధ్యాయ



పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న సౌరభ్ బందోపాధ్యాయ

**హైదరాబాద్ (తార్నాక), జులై 1, ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సి పల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజనీర్ (ఐఆర్ ఎస్ఎస్ఈ)గా సౌరభ్ బందోపాధ్యాయ సోమవారం పదవీబాధ్యతలను స్వీకరించారు. బందో పాధ్యాయ ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ 1990 బ్యాచ్‌కి చెందిన వారు. ఈయన భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజి నీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. 21 సంవత్సరాల వయస్సులోనే మొదటి ప్రయత్నంలోనే యూనియన్ పబ్లిక్ సర్విస్ కమిషన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆయన పదవి కాలంలో రైల్వేలో 250 స్టేషన్లలో ఆధునిక సిగ్నలింగ్ సిస్టమ్‌లను ప్రారంభించారు.

## బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలి

### 5న వామపక్ష పార్టీల నిరసన కార్యక్రమాలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని తెలంగాణలోని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం సమావేశమైన వామపక్ష పార్టీల నేతలు తీర్మానించినట్టు వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు రమ అధ్యక్షతన రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. సమావేశంలో సీపీఎం తరపున ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున ఈటీ నరసింహ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నుంచి రమ, రాంచందర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి గోవర్ధన్, ఎంసీపీఐ నుంచి వనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర మరియు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నాలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.




## ఎస్‌బిఐలో 69వ బ్యాంక్ డే ఉత్సవాలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ పరిధిలో 69వ స్టేట్ బ్యాంక్ డేని ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా చెట్ల పెంపకంతో సహా అనేక కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలను సిజిఎం రాజేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. బ్యాంక్ దినోత్సవం నేపథ్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద చేశారు. అలాగే బ్యాంక్ అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా పదవీ విరమణ చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను సత్కరించారు. అనంతరం విధులు, బాధ్యతలు, వినియోగదారుల సేవలపై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ బ్యాంక్ విజయంలో సిబ్బంది అచంచలమైన నిబద్ధత, అవిశ్రాంత ప్రయత్నాలు, అంకిత భావం కీలకమన్నారు. ఆర్థిక సేవలలో అగ్రగామిగా ఎస్‌బిఐ స్థానాన్ని నిలబెట్టడానికి ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని కోరారు. రాష్ట్రంలో ఎస్‌బిఐకు 2 కోట్లకు పైగా ఖాతాదారులు ఉన్నారన్నారు. బ్యాంకు రాష్ట్రవ్యాప్తంగా 1,321 కార్యాలయాలతో ఖాతారులకు సేవలందిస్తూ వారి మద్దతుతో మరింత ఎత్తుకు ఎదిగిందని తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్ డొమైన్‌లో టెక్నాలజీ ఆధారిత ఆవిష్కరణలతో హైదరాబాద్ సర్కిల్ ముందుంజలో ఉందన్నారు.

# నిస్వార్థంగా సేవ చేయడానికి ఎంచుకునేది వైద్యవృత్తి

## 24 అంతస్తుల ఆస్పత్రి కట్టడంకాదు.. సేవలు ముఖ్యం

### త్వరలో అన్ని విభాగాల హెచ్‌ఓడిల ప్రక్షాళన

### నీట్ నిర్వహణ అధికారం కేంద్రానిదా, రాష్ట్రాలకా? చర్చ జరగాలి

### డాక్టర్స్ డే దినోత్సవాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** అత్యంత పవిత్రమైన, అంకితభావంతో నిస్వార్థంగా సేవ చేయడానికి ఎంచుకు నేది వైద్య వృత్తి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సీఎం, ఇతర రాజకీయ నాయకుల చరిత్రలు చదువుతామనీ, అదే కోవకు చెందిన వ్యక్తి డా.బీసీ రాయ్ అని కొనియాడారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (టిపిహెచ్‌డిఎ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర నివాసంలో డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ పది రోజుల్లో ఉస్మానియా, గాంధీ, కాకతీయ హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేసుకుని రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం పరిశీలన కోసం సెక్రెటరీని పంపామని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు హెచ్ఆర్ కూడా ముఖ్యమనీ ప్రస్తుతం ఇంబలెన్స్‌లో ఉన్న హెచ్ఆర్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. రోగి ఎన్ని నిమిషాలలో హాస్పిటల్‌కు వెళుతున్నాడు ? తీవ్రత ఎక్కువగా ఉంటే ఇతర హాస్పిటల్‌కు ఎంత సమయంలో చేరుకుంటాడు అనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. హాస్పిటల్‌కు 24 అంతస్తులు కట్టడం కాదు, సేవలు ఎలా అందుతున్నాయనేది ముఖ్యమనీ, 13 అంతస్తులు ఉండాలనే నిబంధన ఉందనీ, దానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని విభాగాలలో ఇప్పటికే హెచ్‌వోడీల ప్రక్షాళన జరుగుతోందనీ, నిర్ణయాలు త్వరలోనే జరుగుతాయని వెల్లడించారు. హెచ్‌వోడీలతో సరైన విధంగా పని చేయించుకుంటామనీ, సీనియార్టీని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. బంధు ప్రీతి, కుల ప్రీతి కావాలా ? సీనియార్టీ, కమిట్‌మెంట్ ఉన్న వారు వద్దా...? వారు ఎక్కడికి పోవాలి అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు తరువాత హెచ్‌వోడీ పోస్టులు అసలు లేనే లేవనీ, వారి స్థానంలో ఇన్‌చార్జిలు పని చేస్తున్నారని తెలిపారు. నీట్ పరీక్షను కేంద్రం నిర్వహించాలా ? లేక రాష్ట్రాలకు ఇవ్వాలా అనే అంశంపై హెల్తీ చర్చ జరగాలి అని ఈ సందర్భంగా మంత్రి దామోదర వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కత్తి జనార్దన్ మాట్లాడుతూ వైద్యుల రిక్రూట్‌మెంట్‌లో వయసుకు ప్రాధాన్యత ఇస్తూ సీనియార్టీ పాయింట్లు కలపాలనీ, పబ్లిక్ హెల్త్ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, మిగతా శాఖలలో ఉన్న వైద్యుల పోస్టులను కలిపి పోస్టుల సంఖ్యను పెంచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.పూర్ణచందర్, డా.రాంబాబు, డా.ప్రవీణ్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి పబ్లిక్ హెల్త్ డాక్టర్లు పాల్గొన్నారు.

# ఇకపై వేగంగా ధరణి దరఖాస్తుల పరిష్కారం

### తహసీల్దార్లకు లాగిన్ అధికారం

### పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొన్ని జిల్లాల్లో అమలు

### త్వరలో నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణలో ధరణి దరఖాస్తులు ఇకపై వేగంగా పరిష్కారం కానున్నాయి. ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పెరిగిపోతుం డటంతో రెవెన్యూ శాఖ కీలక సంస్కరణలను తీసుకు రావాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ల నుంచి పలు అధికారాలను విభజించి తహసీల్దార్లకు అప్పగించిన ప్రభుత్వం అదే మార్గంలో త్వరలో మరిన్ని సంస్కరణలు చేపట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం సాగు భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లతో పాటు భూ సమస్యల పరిష్కార బాధ్యతలను తహసీల్దార్లు, సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు నిర్వహిస్తున్నారు. అయితే, రోజూ ఉదయం నుంచి వరకు రిజిస్ట్రేషన్ల సేవలతోనే వారి సమయం గడచిపోతోంది. భూ సమస్యలు ఇతర ప్రోటోకాల్ సేవల పరిశీలన పనులు భారంగా తగ్గుతున్నాయి. భూ సమస్యల పరిష్కారంలో వేగం తగ్గిపోతోంది. ఈ క్రమంలోనే మండల స్థాయిలో పనిని విభజించి ధరణి సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేయాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ధరణి రిజిస్ట్రేషన్లు, డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించి కార్యాలయ నిర్వహణ, సమస్యల పరిష్కారం, ఇతర అధికారిక విధులు, కార్యాలయ పర్యవేక్షణ అధికారాన్ని తహసీల్దార్లకు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇది నిజమైతే తహసీల్దార్లకు మాత్రమే ఉన్న ధరణి లాగిన్‌ను డిప్యూటీ తహసీల్దార్లకు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కాగా, 2020 నవంబర్ నుంచి తహసీల్దారు కార్యాలయాలు వేదికగా సాగు భూముల రిజిస్ట్రేషన్లు ప్రభుత్వం ప్రారంభించింది. ధరణి ఆపరేటర్ మినహా కొత్త సిబ్బందిని ఎవరినీ కేటాయించలేదు. కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు జిల్లాల ఏర్పాటుతో ఉన్న వారినే పంచారు. దీంతో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడింది. భూ సేవలే కాకుండా ధ్రువీకరణ పత్రాలు, ప్రకృతి విపత్తుల నిర్వహణ, విచారణలు, పంచనామాలు, ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక వంటి 36 రకాల సేవలను తహసీల్దారు కార్యాలయమే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రెవెన్యూ శాఖ కీలక సంస్కరణలను తీసుకు రావాలని భావిస్తోంది. ధరణి పోర్టల్ లాగిన్లను తహసీల్దార్లతో పాటు డిప్యూటీ తహసీల్దార్లకు పూర్తి స్థాయిలో ఇచ్చే ముందు కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నడిపించి పరిశీలించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, గత 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 24,778 ధరణి దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కాగా, ఇంకా 2,34,626 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. వీటిలో అత్యధికంగా 36,463 పెండింగ్ దరఖాస్తులతో రంగారెడ్డి మొదటి స్థానంలో ఉండగా, నల్లగొండ 21693, సంగారెడ్డి, 16824, వికారాబాద్ 14,556, భువనగిరి 10,132, సిద్దిపేట 10077, మల్కాజ్‌గిరి 10 వేల దరఖాస్తులతో ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. పెండింగ్ దరఖాస్తులు అత్యధికంగా తహసీల్దార్లు, ఆర్డీవోల వద్ద ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై రెండు రోజుల క్రితం సమీక్షా సమావేశం నిర్వహించిన సిసిఎల్‌ఏ నవీన్ మిత్తల్ దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తహసీల్దార్లు వెంటనే పరిష్కరించాలనీ, అదనపు కలెక్టర్లు, కలెక్టర్లు సైతం తమ వద్ద పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని కోరారు. 15 రోజుల్లో పెండింగ్ దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలనీ, మ్యుటేషన్, సక్సేషన్ దరఖాస్తులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నవీన్ మిత్తల్ ఆదేశించారు.

## 6 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలను ఈ నెల 6 నుంచి ప్రారంభించనున్నారు. పరీక్షలు ఈ నెల 15 వరకు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన దరఖాస్తు గడువు జూన్ 30తో ముగిసింది. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రేపటి(జులై 3 బుధవారం) నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 15న నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. మే నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుంతో జూన్ 30 వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 6 నుంచి 15 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఉన్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## సివిల్స్-2024 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ఐఎఎస్, ఐపీఎస్‌తోపాటు ఇతర అఖిల భారత ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన సివిల్స్-2024 ప్రిలిమ్స్ ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. జూన్ 16న దేశవ్యాప్తంగా సివిల్స్-2024 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.
మెయిన్స్‌కి అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను యూపీఎస్సీ విడుదల చేసింది. వారి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ప్రిలిమ్స్ పరీక్షకి హాజరైన అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులు, ఆన్సర్ కీని కమిషన్ వెబ్‌సైట్‌లో అపలోడ్ చేసినట్టు కమిషన్ సోమవారం ప్రకటించింది. ఐఎఫ్ఎస్ పరీక్షకి అర్హత సాధించిన వారి జాబితాను యూపీఎస్సీ సోమవారం విడుదల చేసింది.

# సాహితీ శిఖరం ఆచార్య ఇనాక్

### ప్రారంభమైన 'సాహితీ సమాలోచన సప్తాహం'

### కథానిక రచనలో ఇనాక్ దిట్ట : విజయభాస్కర్



జ్యోతిని వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్, విజయభాస్కర్, కొలకలూరి మధుజ్యోతి, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 1, ప్రభాత వార్త:** నాడు సమాజంలో ఉన్న వివక్షతల వ్యతిరేక పరిస్థితులు నుంచి ఆచార్య కొలకలూరి ఇనాక్ శిఖరంలా ఎదిగిన గొప్ప ఆదర్శమూర్తి అని పూర్వ సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆచార్య ఇనాక్ కథానిక సాహిత్యంపై ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ప్రసంగించారు. విజయభాస్కర్ మాట్లాడుతూ ఒక వ్యక్తిగా, శక్తిగా, అధ్యాపకుడిగా, ఆచార్యులుగా వివిధ స్థాయిలో రాణిస్తూ తనతో పాటు తన చుట్టూ ఉన్న వారిని ప్రోత్సహించారన్నారు.
తెలుగులో వెలువడిన వ్యాసాలను పరిశోధన అంశం గ్రహించడం ఇనాక్‌లో ఉన్న సృజనాత్మ కతకు నిదర్శ నమని అన్నారు. ద్రవీడియన్ విశ్వవిద్యా లయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యంలో ఎంతో గొప్ప గొప్ప సందేశాలను అందించేలా ఉంటాయన్నారు. మట్టిపొరల్లో నుంచి మొలకగా వెలువడి మొక్కగా వటవృక్షంగా ఎదిగిన ఇనాక్ తాను రాసిన ప్రతి అక్షరం కన్నీటి చుక్క అని చెప్పారని అన్నారు. వ్యావహారిక భాషలో పరిశోధన చేయటం సమగ్ర విషయ సేకరణ వ్యాస పరిణామ గ్రంథంలో ద్యోతకమవుతుందన్నారు. నృత్య గురువు తులసీ శిష్య బృందం నిర్వహించిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

# తమిళనాడులో తెలంగాణ రవాణా శాఖ అధికారుల పర్యటన

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం తమిళనాడులో పర్యటిస్తోంది. ఇప్పటికే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించగా, తమిళనాడుకు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేయనుంది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించనున్నారు. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. అధ్యయనం చేసిన అంశాలను త్వరలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పిస్తామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# కొత్త చట్టాలు పోలీసులతోపాటు అందరికీ తెలియాలి

### పోస్టర్లు, ఎస్ఓపిలను విడుదల చేసిన డిజిపి రవిగుప్తా



**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల గురించి పోలీసు శాఖ రూపొందించిన వాల్ పోస్టర్లు, స్టాండర్ట్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)లను డిజిపి రవి గుప్తా సోమవారం విడుదల చేశారు. డిజిపి కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమలో ఆయన మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, బారతీయ సాక్ష్య అధినియంల గురించి రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులతో పాటు ప్రజలందరికి తెలియాల్సిన అవసరం వుందని తెలిపారు. ఇందుకోసం పోలీసు శాఖ రూపొందించిన పోస్టర్లు, ఎస్ఓపిలు అన్ని పోలీసు స్టేష న్లలో విధిగా ప్రదర్శించాలని పోలీసు అధికారులను డిజిపి ఆదేశించారు. ఈ పోస్టర్లు ఇంగ్లీష్‌తో పాటు తెలుగులో వున్నాయని ఆయన అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల ృతో పాటు ఎస్ఓపిల గురించి కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం వుందని డిజిపి తెలిపారు. మొత్తం 43 ఎస్ఓపిలు వీటిలో 31 ప్రొ ఫార్మాలు వున్నాయని ఆయన చెప్పారు. కొత్త చట్టాలు ప్రజలకు మేలు చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తు అధికారులు ఒకే విధమైన విధానాలను పాటించేందుకు స్పష్టత వుం టుందని ఆయన తెలిపారు. ప్రాసిక్యూషన్ డైరెక్టర్ సహకారంతో సిఐడి ద్వారా ఎస్ఓపిలను అభివృద్ధి చేశామని, ఈ విషయంలో సిఐడి అదనపు డిజిపి శిఖా గోయల్, నిజామాబాద్ కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్, ఎసిబి జాయింట్ డైరక్టర్ రితిరాజ్, ప్రాసిక్యూషన్ డైరక్టర్ వైజయంతిలు కృషి చేశారని డిజిపి రవి గుప్తా వెల్లడించారు. ఇ ందుకుగానూ వీరిని ఆయన అభినందించారు. కొత్త చట్టాలపై దర్యాప్తు అధికారులకు మార్గ నిర్దేశం చేసేందుకు సిఐడి విభాగంలో ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఇది సోమవారం నుంచి ప్రారంభమైందని, నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు. కొత్త చట్టాల అమలుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అందరు పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిఎ డైరక్టర్ అభిలాష్ బిస్త్, రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు రిక్రూట్‌మెం ట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, మల్టీ జోన్ 2 ఐజి సుధీర్‌బాబు, పి అండ్ ఎల్ ఐజి రమేష్, డిఐజి కో..ఆర్డినేషన్ డాక్టర్ గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయిని తరలిస్తూ పట్టుబడిన ముగ్గురికి రిమాండ్

### 30 కిలోల గంజాయి, 3 ఫోన్లు, వాహనాలు స్వాధీనం

**హైదరాబాద్ (రామచంద్రాపురం), జులై 1, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని మెహదిపట్నం నుంచి పటాన్‌చెరు వైపు గంజాయిని తరలిస్తూ ముగ్గురు పోలీసుల వలలో పడ్డారు. ఇందుకు సంబంధించి రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... జూన్ 30న రాత్రి సమయంలో లింగంపల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ స్కూటీని, ఆటోను తనిఖీ చేయగా ఆటోలో 30 కిలోల గంజాయి లభ్యమయిందన్నారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా వెనుకాల స్కూటీపై వస్తున్న ఇద్దరు గంజాయిని పటాన్‌చెరు ప్రాంతంలోని కార్మికులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని డ్రైవర్ తెలుపడంతో స్కూటీపై ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని ముగ్గురు నుంచి 3 సెల్ ఫోన్లు, 30కిలోల గంజాయిని, ఆటో, స్కూటీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# నీట్ లీకేజిలపై ఉభయసభల్లో విపక్షకూటమి ధ్వజం



కూటమి ఎంపిలు రాహుల్‌తో సహా పార్లమెంటు కాంప్లెక్స్‌లో నిరసన ప్రదర్శననిర్వహించారు. కొత్తగా అమలులోకి వచ్చిన నేరచట్టాలు, నీట్ పేపర్‌లీక్ వివాదాలు, కేంద్ర దర్యాప్తుసంస్థలను దుర్వినియోగం చేయడం వంటి అంశాలపై నిరసన నినాదాలుచేస్తూ ప్రదర్శననిర్వహించారు. నీటిపై తాము ఒకరోజంతా చర్చకు అనుమతించాలని దేశవ్యాప్తంగా యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో కీలకద ర్శ జరగాలని ప్రతిపాదించామని అయితే ప్రభుత్వం ముందుకురావడంలేదని రాహుల్ గాంధీ అన్నారు. నీట్ లీకేజీవల్ల సుమారు రెండుకోట్లమంది విద్యార్థులు దెబ్బతిన్నారని, పేపర్ లీకులు 70 సార్లుజరిగాయని, ఈ అంశంపై ప్రత్యేక చర్చకు అనుమతిస్తే సంతోషిస్తామని రాహుల్ అన్నారు. రాహుల్ ప్రశ్నలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందిస్తూ సభ కొన్ని వ్యవస్థీకృత నిబంధనలప్రకారం సాంప్రదాయాలను అనుసరించి నడుస్తుందని, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించడం మినహా ఇతర అంశాలను లేవనెత్తకూడదని అన్నారు. అనురాగ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఎన్డీయే పదేళ్లకాలంలోచేపట్టిన అభివృద్ధి, ఆర్థిక అంశాలను ఏకరువుపెట్టారు. ఇటీవల తన విపక్షనేతగా నియామకం జరిగినతరవాత ఎలాంటి బాధ్యతలు లేకుండా అధికారం అనుభవించారని ఠాకూర్ రాహుల్‌నుద్దేశించి విమర్శించారు. పార్లమెంటు సమావేశాల్లో రాహుల్ ఇకపై బాధ్యతగా ఉండాలని, గతంలో మాదిరిగా సమావేశాలకు గైర్హాజరవుతామంటే బాధ్యతారాహిత్యం అవుతుందని గుర్తుచేశారు. అయితే ఠాకూర్ ప్రసంగించినంత సేపు రాహుల్‌సభలో లేరు. నీటిపేపర్ లీకులపై చర్చకు స్పీకర్‌ప్రాధాన్యత నివ్వకపోవడంతో విపక్షాలు పెద్దపెట్టున నిరసన ప్రకటించాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టేముందు నీటిపేపర్ లీక్‌పై చర్చజరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీనితో సభ అనివార్యంగా వాయిదా పడింది. రాజ్యసభలో ఖర్గే మాట్లాడుతూ 146 మంది ఎంపిలను సస్పెండ్‌చేసి ఏకపక్షంగా ఆమోదింపజేసిన అమలుకు తెచ్చినటేర చట్టాలు నేటినుంచి అమలుకు వస్తున్నాయని హెచ్చరించారు. ఏకపక్షంగా ప్రిసైడింగ్ అధికారులు మైక్రోఫోన్లు స్విచ్ ఆఫ్‌చేసే అధికారాలున్నాయా అంటూ ధ్వజమెత్తారు. అయితే ఓంబిర్లా మాట్లాడుతూ ఎలాంటి రిమోట్‌కంట్రోల్ ఉండదని, మైకులను స్విచాఫ్‌చేయడం ఉండదని తగిన ఆదేశాలు లేకుండా స్విచ్ ఆఫ చేయరన్నారు.

## రాష్ట్రపతి ప్రసంగంలో ఎలాంటి దిశానిర్దేశం లేదు: ఖర్గే

**న్యూఢిల్లీ, జులై 1:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలోను, నీట్ వైఫల్యాలపైనా పార్లమెంటు ఉభయసభల్లో అధికార ప్రతిపక్ష సభ్యులమధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం నడిచింది. ఒకదశలో లోక్‌సభను మధ్యాహ్నం 2.10 గంటలవరకూ వాయిదావేశారు. ఇండియా కూటమి సభ్యులు నీట్ వివాదంపై సభనుంచి వాకౌట్‌చేశారు. బిజెపి ఎంపి అనురాగ్‌ఠాకూర్ ద్రౌపదిముర్ము ప్రసంగంపై తీర్మానవరంగా ధ్రువ లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రసంగంలో ఎలాంటి దిశానిర్దేశం లేదని, ఎలాంటి నవీనదృక్పథం లేదని విమర్శించారు. కాపీ పేస్ట్ స్పీచ్‌లాగే కొనసాగిందని, ప్రభుత్వం రాసిచ్చిన స్క్రిప్ట్‌నే చదివినట్లుగా ఉన్నదన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలగురించి తన ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. అలాగే పార్లమెంటు ఆవరణలో

## సిబిఐ అరెస్టును సవాల్‌చేస్తూ హైకోర్టుకు కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జులై 1:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఢిల్లీ హైకోర్టు తలుపుతట్టారు. ఎక్సైజ్ పాలసీ కేసులో సిబిఐ తనను అరెస్టుచేసి రిమాండ్‌చేయడాన్ని ఆయన సవాల్‌చేశారు. తీహార్‌జైలులో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈనెల 21న అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. తర్వాత రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి విచారణ కోసం ఐదురోజులు కస్టడీకి కోరింది. కోర్టుమూడురోజుల కస్టడీ ఇచ్చింది. గతనెల 29న ఆయనను సిబిఐ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా కోర్టు 14రోజుల జుడిషియల్‌కస్టడీ విధించింది. ప్రస్తుతం కస్టడీలో జైలులో తీహార్‌జైలులో ఉన్నారు. ఈక్రమంలో కేజ్రీవాల్ సిబిఐ అరెస్టును సవాల్‌చేశారు. మద్యంపాలసీకేసులో గడచిన మార్చిలో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేసింది. ఇటీవలే ఢిల్లీలోనిస్పెషల్‌కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్‌ను ఇచ్చింది. బెయిల్‌పై ఈడీ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు కేజ్రీవాల్ బెయిల్‌పై మధ్యంతర స్టే విధించింది. తర్వాత ఆయనను సిబిఐ అరెస్టుచేసిన విషయం తెలిసిందే.మరోవైపు కేజ్రీవాల్ అరెస్టుపై ఆమ్ ఆద్మీపార్టీ మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాలమేరకే ఆయనను సిబిఐ అరెస్టుచేసిందనిఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యతిరేకంగా ఈడీ వద్ద ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని కోర్టు ఉత్తర్వుల్లో వెల్లడించిందన్నారు. కేసులో ఆరోపించిన సొమ్ములు ఇప్పటివరకూ రికవరీ చేయలేదని గుర్తుచేశారు.



## పవర్ గ్రిడ్ సిజిఎంగా అఖిలేష్ పారక్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఎస్ఆర్‌టిఎస్-1) సిజిఎంగా అఖిలేష్ పారక్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ నేపాల్‌లోని పవర్ గ్రిడ్ కన్సల్టెన్సీ ప్రాజెక్టులను, సదరన్ రీజియన్-1లో సిజిఎంగా పనిచేశారు. ఈ రీజియన్ పరిధిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలోని కొంత భాగంలోని సబ్ స్టేషన్లు, ప్రాజెక్టులతో కూడిన బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రీజినల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. దాదాపు 37 సంవత్సరాలుగా ఈ విభాగంలో అనుభవం ఉంది. తొలుత పవర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా 1993లో తన ప్రొఫెషనల్‌ను ప్రారంభించారు. పవర్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్, ఓ అండ్ ఎం అసెట్ మేనేజ్‌మెంట్, కమర్షియల్ ఆపరేషన్స్ ప్రాజెక్టు ఎన్విరాల్‌మెంట్ తదితర ట్రాన్స్‌మిషన్ రంగంలోని అన్ని విభాగాల్లో పనిచేశారు.

# గాంధీ ఆస్పత్రిలో అర్ధరాత్రి హైడ్రామా

### ఉద్రిక్తంగా మారిన ఆమరణ నిరాహార దీక్ష

### కొత్త చట్టం ప్రకారం 110 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్ (సికిందరాబాద్), జులై 1 ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రిలో గత ఎనిమిది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌తో పలువురు కాంగ్రెస్ నాయకులు చేపట్టిన చర్చలు విఫలం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వచ్చి నిరుద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన తర్వాతే దీక్ష విరమిస్తామని మోతీలాల్ నాయక్ చెప్పినట్లు సమాచారం. ఈ తరుణంలో సోమవారం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు మోతీలాల్‌కు మద్దతుగా గాంధీ ఆసుపత్రికి వస్తున్నారనే ప్రచారం జరుగుతుండగా ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ నేతృత్వంలో పెద్దసంఖ్యలో మోహరించిన పోలీసు బలగాలు గాంధీ ఆసుపత్రి ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. మధ్యాహ్నం సమయంలో దాదాపు వందమంది నిరుద్యోగ యువత పోలీసుల కన్నుగప్పి అలుమ్ని భవనం వద్ద గేట్లు దూకి లేడీస్ హాస్టల్ నుంచి ఆసుపత్రి ప్రాంగణంలోకి దూసుకు వచ్చారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**వెనుక మార్గం నుంచి బల్మూరి..**

ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో హైడ్రామా జరిగింది. నిరాహారదీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌తో చర్చలు జరిపేందుకు రాత్రి 9గంటలకు ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యూఐ తెలంగాణ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ గాంధీ ఆసుపత్రికి వస్తున్నట్లు సమాచారం అందడంతో నిరుద్యోగులు పెద్దసంఖ్యలో గాంధీ ఆసుపత్రికి చేరుకున్నారు. రాత్రి 11.45 గంటలకు గాంధీకి వచ్చిన బల్మూరి వెంకట్, రియాజ్, మానవతారాయ్ తదితరులను అడ్డుకునేందుకు నిరుద్యోగులు ప్రయత్నించగా పోలీసుల సహాయంతో రెండవ అంతస్తులోని ఐఎంసీ వార్డుకు చేరుకుని మోతీలాల్‌తో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వచ్చి హామీ ఇస్తే సంఘం నాయకులతో చర్చించి దీక్ష విరమిస్తానని చెప్పడంతో చర్చలు విఫలం అయ్యాయి.



**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి అరెస్ట్..**

నిరుద్యోగ యువతకు మద్దతుగా దీక్ష చేపట్టిన మోతీలాల్ నాయక్‌కు మద్దతుగా గాంధీ ఆసుపత్రికి వచ్చిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య, టీజీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని, అరెస్టులకు భయపడేది లేదన్నారు. దేశవ్యాప్తంగా సోమవారం నుంచి అమలు చేసిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్)చట్టం ప్రకారం గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన 110 మందిపై కేసులు నమోదు చేసినట్లు చిలకలగూడ డివిజన్ ఏసీపీ వి.జయపాల్‌రెడ్డి, చిలకలగూడ ఇన్స్‌పెక్టర్ అనుదీప్‌లు తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి ఇద్దరు ఎమ్మెల్సీలు

### వరంగల్‌లో బిఆర్ఎస్‌కు బీటలు

**ప్రభాతవార్త, వరంగల్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, బండ ప్రకాశ్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలో వారు కారు దిగి హస్తం పార్టీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే జిల్లాకు చెందిన కడియం శ్రీహరి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో పాటు పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, సీనియర్ నేతలు కారు దిగి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, శనివారం సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ సారయ్యతో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కొంత సేపు ఏకాంతంగా చర్చించినట్లు తెలిసింది. తాజాగా సోమవారం ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ కూడా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో వీరిద్దరు పాటు ఒకేసారి 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను చేర్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## అంగన్‌వాడీల్లో 65 యేళ్లకు తప్పనిసరిగా రిటైర్‌మెంట్

### మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్లకు విధిగా రిటైర్మెంట్ అమలు చేయాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ స్పష్టం చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి 65 ఏళ్లు నిండిన వారు విధుల నుండి తప్పు కోవాలని తెల్చిచెప్పింది. ఈ వయో పరిమితి దాటితే ఇక అంగ్వాన్వాడీ కేంద్రాలకు రావద్దని పేర్కొంది. అంతేకాకుండా అంగన్వాడీల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ నుండి కూడా వారి పేర్లను తొలగించాలని వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆ శాఖ డైరెక్టర్ మేమోను జారీ చేశారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల సంక్షేమ అధికారులు, సీడీపీఓలు, రీజినల్ జాయింట్ డైరక్టర్లను ఆదేశించారు. ఈ విధంగా పదవీవిరమణ చేసిన అంగన్వాడీ సిబ్బందికి ప్యాకేజీ అమలు చేయనున్నారు. ఈ ప్యాకేజీ కింద టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు.

## బాబ్లీ గేట్లు ఎత్తారు..

## ఎస్సారెస్పీకి 1.205 టిఎంసిల నీటి విడుదల

### అప్రమత్తమైన గోదావరి పరివాహక ప్రాంతం

**హైదరాబాద్, జులై 1,ప్రభాతవార్త:** గోదావరి నదిపై మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలో నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు సోమవారం ఉదయం పదిన్నరకు ఇరు రాష్ట్రాలకేంద్రీయజలసంఘం అధికారుల సమక్షంలో ఎత్తి దిగువకు నీటిని గోదావరిలోకి వదిలారు. కేంద్ర జలసంఘం ఒప్పందం మేరకు ప్రాజెక్టు గేట్లను జులై 1 నుంచి ప్రతి సంవత్సరం తెరిచి వుంచుతారు. బాబ్లీ ప్రాజెక్టుకు మొత్తం 14గేట్లు వుంటాయి. వీటిని ఎత్తడంతో బాబ్లీలో నిల్వ ఉన్న 1.205 టిఎంసిల నీరు దిగువకు వస్తున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1091అడుగుల ఎత్తులో 80.5టిఎంసిల నీటిని నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం 10.188టిఎంసిల నీరు మాత్రమే ఎస్సారెస్పీలో ఉంది. ఆదివారం 1059.60 అడుగుల ఎత్తులో నీరు ఉంది. శ్రీరామసాగర్ ఎగువ నుంచి 3762 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తే ముందు పోలీసులు రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా గత రెండు రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో చెందిన తెలంగాణ,ఆరె ప్రాంతంలో చెందిన ప్రజలను అప్రమత్తం చేశారు. గేట్లు తెరిచే ముందు రైతులు పశువుల కాపర్లు ఎవరూ లేరని నిర్ధారించుకొని సైరన్లను మోగించి నీటిని విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద నీరు రాష్ట్రంలోకి ప్రవేశించి దిగువన ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టువైపు గోదావరి ప్రవాహం వస్తుంది. ఈ యేడాది జూన్1 నుంచి ఇప్పటి వరకు బాబ్లీ ప్రాజెక్టు తరువాత ఉండే గోదావరి క్యాచ్‌మెంట్ ఏరియానుంచి కేవలం 3.875 టిఎంసిల నీరు మాత్రమే ఎస్సారెస్పీలోకి వచ్చిచేరింది. సరస్వతి కాల్వ నుంచి నీటిని విడుదల చేస్తున్నారు.

# ఎపిలో భారీగా పెన్షన్ల పంపిణి

### పెనుమాకలో స్వయంగా పెన్షన్ డబ్బు లబ్ధిదారులకు అందించిన ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 1, ప్రభాతవార్తప్రతినిధి:** 'నేనుండగా మీకు కష్టం రానివ్వను, ఎప్పుడు మీకు అండగాబాటులో ఉంటా,ఎన్నికల్లో గెలిచింది నేను కాదు, మీరు' అంటూ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం పెనుమాకలో ఇంటింటికి తిరుగుతూ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి పెన్షన్లు అందించేందుకు.తమ వాకిళ్లకు తెలుసుకునేందుకు నేరుగా తమ ఇంటికే తన కుమారుడు,మంత్రి లోకేష్‌తో కలిసి రావడంతో లబ్ధిదారులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్‌భరోసా కార్యక్రమం పండుగ వాతావరణంలో ఆరంభమైంది. 65లక్షల18వేల496 మంది వివిధ పింఛనిదారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటి పింఛన్లు పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.మంగళగిరి నియోజకవర్గం పెనుమాక ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఆయన నేరుగా తమ కాలనీలోకి రావడం అక్కడి నివాసితులను ఆశ్చర్య చకితులను చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్,ఇతర అధికారులతో కలిపి పూరిగుడిసెలో



లబ్దిదారులచ్చిన టీ సేవిస్తున్న సిఎం చంద్రబాబు

ఉన్న లబ్దిదారు బాణావతిపాములు నాయక్ ఇంటికి వెళ్లారు. పాములు నాయక్‌కు వృద్ధాప్య, ఆయన కుమార్తె ఇస్లావత్ బాయికి వితంతు, భార్య సీతాబాయికి రాజధానిలో భూమి లేని పేదలకు ఇచ్చే పెన్షన్ లభిస్తుంది. వారు ముగ్గురు లబ్దిదారులకు స్వయంగా పింఛను అందజేశారు. లబ్దిదారుల కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు.వారి స్థితిగతులను తెలుసుకుని తీవ్రంగా చలించారు.నేను మంచెంపైతే ఇయన కూర్చుని,వారిచ్చిన టీని ఎంతో ఆత్రతగా తాగారు.అయిదేళ్ల మీరు ఎన్ని కష్టాలు అనుభవించారో,'స్వయంగా చూస్తున్నానంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు.ఇక మీకు సమస్యలుండవు., మీకు ఇల్లు నిర్మించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వారికి చెప్పారు.కొండదు పేదరికంలోనే పుట్టి అందులోనే చనిపోతున్నారు.వారి జీవితాలు మారాలన్నారు.దానికి ఏం చేయాలో అనే అంశంపై ఆలోచన చేస్తున్నారు.పిల్లల్ని బాగా చదివిస్తే మీ జీవితాలు బాగుపడతాయన్నారు. ఇస్లావత్ బాయి పిల్లలను చదువుకోవాలని చంద్రబాబు సూచించారు.

## స్థానిక గిరిజన అభ్యర్థులతోనే ఏజెన్సీఉద్యోగాలను భర్తీ చేయాలి



**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 1, ప్రభాతవార్త :** వి.దాస్‌రాం నాయక్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వి.దాస్‌రాం నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డిఎస్సీ మరియు జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 100శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలనే డిమాండ్‌తో సోమవారం ఎస్టీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి వి.దాస్‌రాం నాయక్, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా.దయానందస్వామిలు హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం జనరల్ డిఎస్సీని ప్రకటించడం మూలంగా షెడ్యూల్ ఏరియా ప్రాంతంలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిడిఏలలోని బ్యాక్‌లాగ్ ఖాళీ పోస్టులను పెసా చట్టం ప్రకారం స్థానిక గిరిజన అభ్యర్థులతోనే 100శాతం భర్తీ చేయడం, 29 ప్రభుత్వ శాఖలలో 100శాతం రిజర్వేషన్ అమలు, ఎస్టీ ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు లావణి భూములకు పట్టాలను ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ సర్వి రెడ్డికి అందజేశారు.

## 5న విద్యా సంస్థల బంద్‌కు ఎఐఎస్ఎఫ్ పిలుపు

### ఎన్‌టిఎను రద్దు చేయాలి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** ఈ నెల 5న తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల బంద్‌కు అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పిలుపునిచ్చింది. అసమర్థ ఎన్‌టిఏను రద్దు చేయాలని, నీట్, నెట్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవలే ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలనే డిమాండ్లతో ఈ నెల 5న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

# నీట్‌ను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

### రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం

### అడ్డుకున్న పోలీసులు.. విద్యార్థి నేతల అరెస్ట్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** విద్యార్థి, యువజన సంఘాల నేతల రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ,ఎన్టీఏను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థి యువజన ఐక్య కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ అపాయింట్ మెంట్ కోరారు. అయితే అపాయింట్‌మెంట్ ఇవ్వడం గవర్నర్ నిరాకరించడంతో రాజ్‌భవన్ ముట్టడికి నేతలు బయలుదేరారు. ఈసందర్భంగా పీపుల్స్ ప్లాజా నుంచి రాజ్‌భవన్ వరకు ర్యాలీగా బయలుదేరిన నేతలను ఐమ్యాక్స్ సర్కిల్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే వారిని గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌కు తరలించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థి నేతలు మాట్లాడుతూ పరీక్షా ప్రశ్నా పత్రాల లీకేజీలు భారతదేశంలో సర్వసాధారణం అయ్యాయని, పోటీ పరీక్షల నిర్వహణలో టెస్టింగ్ ఏజెన్సీలు విఫలమయ్యాయన్నారు. ఈవిషయాలపై స్పందించాల్సిన దేశ ప్రధాని మౌనంగా ఉండటాన్ని చూస్తే బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఈఅకతంలు జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తప్పు చేసింది కాబట్టి ఎన్‌టిఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్‌ను తొలగించారని గుర్తుచేశారు. ఆదేవిధంగా దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై నిర్లక్ష్య పూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నీట్ సమస్యపై సిబిఐ దర్యాప్తు సరిగ్గా జరడం లేదన్నారు. కావున సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి సమక్షంలో విచారణ జరిపించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో



ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, విద్యార్థి జనసమితి అధ్యక్షులు అరుణ్‌కుమార్, కోటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డిపిఎస్ చట్టంలో మార్పులపై శిక్షణ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** దేశంలో కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాల అమలు, జరిగిన మార్పులపై నార్కొటిక్ నాబ్ కమిషనర్ ఎక్సైజ్ శాఖకు ఎన్‌డిపిఎస్ చట్టంలో వచ్చిన మార్పులపై సోమవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎన్‌డీపీఎస్ మాదక ద్రవ్యాలు పట్టుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇతర మార్పులపై టీజీ నాబ్ శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా ఏడు సంవత్సరాలు మించి శిక్ష కలిగిన కేసు నమోదు చేస్తే సంబంధిత కేసులో పూర్తి స్థాయిలో వీడియో తీసి న్యాయమూర్తి ముందు ఎలా ఉంచాలి అనే అంశంపై, నేర పరిశోధన సమయంలో, సంబంధిత నేరానికి సంబంధించిన డ్రగ్స్ పట్టుకున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ జూమ్ శిక్షణలో ఎక్సైజ్ శాఖ నుంచి జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న 139 ఎస్ఐలు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.

# విద్యుత్ లీకేజీలకు చెక్

### థర్మోవిజన్ కెమెరాలు ద్వారా రెడ్‌హాట్స్

### కరెంటు బిల్లుల చెల్లింపునకు థర్డ్ పార్టీ యాప్‌లకు నో

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాలో లీకేజీలకు ప్రధాన కారణమవుతున్న సమస్యలకు చెక్ పెట్టే దిశగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యుత్ సరఫరా లీకేజీల రెడ్ హాట్స్‌ను గుర్తించేందుకు సరికొత్త సాంకేతికతను అవలంబించనున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూకీ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఇందుకు అత్యాధునిక థర్మోవిజన్ కెమెరాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా వాతావరణం మరియు, అధిక లోడ్ పరిస్థితుల కారణంగా ప్రత్యక్ష విద్యుత్ పరికరాలు, విద్యుత్ లైన్లలో వదులుగా ఉండే కాంటాక్ట్‌లు (రెడ్ హాట్)లను గుర్తించేందుకు ఈ సరికొత్త సాంకేతికతను అవలంబిస్తున్నట్లు వివరించారు. ఈ కెమెరాలు ఓవర్‌హెడ్ లైన్లు, లగ్‌లు, బ్రేకర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, క్లాంప్‌లలో వదులుగా ఉండే పాయింట్లను గుర్తిస్తాయని వెల్లడించారు. ఇదువల్ల విద్యుత్ సరఫరా సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా అటువంటి అంతరాయాలను నివారించడానికి అధికారులు అవసరమైన నిర్వహణను షెడ్యూల్ చేయవచ్చన్నారు. తద్వారా విద్యుత్ సరఫరాలో అధిక విశ్వసనీయతను పెంచడానికి వీలుంటుందన్నారు.

**కరెంటు బిల్లుల చెల్లింపునకు థర్డ్ పార్టీ యాప్‌లకు నో**

ఇక నుండి థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా కరెంటు బిల్లుల చెల్లింపులను నిలిపివేయాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. విద్యుత్ ఛార్జీల వసూళ్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ చేసిన కీలక సూచనలు చేసింది. విద్యుత్ బిల్లుల చెల్లింపులలో థర్డ్ పార్టీ అప్లికేషన్‌లకు అనుమతి ఇవ్వవద్దని స్పష్టం చేసింది. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ థర్డ్ పార్టీ అప్లికేషన్ పేమెంట్లకు సంబంధించి ఫోన్ పే, గూగుల్ పే, అమెజాన్ పే తదితర వాటి ద్వారా కరెంటు బిల్లుల చెల్లింపును నిలిపివేశాయి. ఇక నుండి ఆన్‌లైన్ కరెంటు బిల్లులు కట్టాలంటే విద్యుత్ పంపిణీ సంస్థల వెబ్ సైట్ లేదా వాటికి సంబంధించిన మొబైల్ యాప్ ద్వారానే చెల్లించాలని విద్యుత్ పంపిణీ సంస్థలు పేర్కొంటున్నాయి.

## మా ఊరంతా అడవేనట

### సచివాలయాన్ని ముట్టడించిన నారాయణపురం రైతులు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్ సాంకేతిక సమస్యలతో తమ భూములు కోల్పోతున్నామంటూ సోమవారం సచివాలయం ఎదుట మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన కేసముద్రం మండలం నారాయణపురం రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ధరణి పోర్టల్‌లో తప్పుల అంశంపై సీసీఎల్ఏ నవీన్ మిత్తల్ దృష్టికి సైతం తీసుకెళ్లామని, జిల్లా కలెక్టర్, ధరణి కమిటీ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశామని, అయినా ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# 'విడాముయర్చి' ఫస్ట్ లుక్ విడుదల

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రెస్టీజియస్ మూవీ 'విడాముయర్చి'. ఈ క్రేజీ కాంబోలో సినిమా అనగానే అభిమానులు సహా అందరిలో సినిమాపై భారీ అంచనాలు మొదలయ్యాయి. అసలు సినిమాలో అజిత్‌లుక్ ఎలా ఉంటుంది. మూవీ ఎలా ఆకట్టుకోనుందంటూ అందరూ ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఆ సమయంలో వచ్చేసింది. అందరి అంచనాలను మించేలా 'విడాముయర్చి' సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'విడాముయర్చి' సినిమా ప్రారంభం నుంచి కోలీవుడ్ సహా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టాప్‌స్టార్స్, టెక్నీషియన్స్ అందరూ ఈ సినిమాలో భాగమయ్యారు. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్ట్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్.. 'విడిముయర్చి' సినిమాను నిర్మిస్తున్నారు. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్‌ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్‌కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి ముగ్గురు ఆడియెన్స్ మెప్పించనున్నారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కాసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం. తమిళ్‌కుమారన్ మాట్లాడుతూ 'మా బ్యానర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా విడాముయర్చి చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను ఇప్పుడు చేయటం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉంది. అజిత్‌తో సినిమా చేస్తున్నామని ప్రకటించినప్పటి నుంచి అభిమానులు, ప్రేక్షకులు వారిసపోర్ట్‌ను అందిస్తున్నారు. వారికిచక్కటి సినిమాను అందించటమే మా లక్ష్యం. అందుకనే మా టీమ్ ఎంతగానో కష్టపడుతుంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆగస్ట్ నెలలో సినిమా చిత్రీకరణను పూర్తి చేస్తాం. తర్వాతే సినిమారిలీజ్ ఎప్పుడు ఉంటుందనే దాని గురించి అధికారికంగా తెలియజేస్తాం' అన్నారు. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ ఇప్పటికే చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను సిద్ధం చేశారు. ఓ ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇంకా ఈచిత్రానికి సుందర్‌స్టంట్స్‌ను కంపోజ్ చేస్తుండగా, అనువర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేస్తున్నారు.



# భారీ బడ్జెట్‌తో 'నవ దళపతి'

వైవిధ్యమైన చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న కథానాయకుడు సుధీర్‌బాబు. నవదళపతిగా అభిమానుల మన్ననలను అందుకుంటున్న ఈయన, ఓ సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఇది భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందనుంది. ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఆడియెన్స్ అందించేలా, లార్జర్ దేన్ లైఫ్ స్టోరీ లైన్‌తో ఇంతకు ముందెన్నడూ చూడని డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కబోతున్న ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యత ఉంది. వెంట్ కళ్యాణ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జూన్ 14న విడుదలైన హరోం హర చిత్రంతో సుధీర్‌బాబు రీసెంట్‌గా సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. అందులో యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ కథనంకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. రుస్తుం, టాయ్‌లెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రేరణ ఆరోరా సమర్పణలో ఇప్పుడు సుధీర్ బాబు చేయబోతున్న పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రంగా రూపొందనుంది. తర్వలోనే చిత్ర యూనిట్‌తో బాలీవుడ్ హీరోయిన్ జాయిన్ కానుంది. త్వరలోనే మేకర్స్ ఈ వివరాలను తెలియజేస్తారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది శివరాత్రి సందర్భంగా మార్చిలో విడుదల చేయనున్నారు. లోతైన కథలో రానున్న ఈ చిత్రంలో కుట్ర, పన్నాగాలు కలగలిసిన చెడుకి, మంచి జరిగే యుద్ధంగా ఇండియన్ సినిమాల్లో ఓ మైల్ స్టోన్ మూవీలా బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రంగా ఇది తెరకెక్కనుంది. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ, నేను ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఏడాది పాటు టీమ్‌తో ట్రావెల్ అవుతున్నాను. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఎప్పుడెప్పుడు వద్దామా అని చాలా ఆతృతగా ఎదురు చూస్తున్నాను. వరల్డ్ క్లాస్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ప్రేక్షకులకు అందించటానికి ప్రేరణ ఆరోరా, ఆమె టీమ్ సభ్యులు ఎంతగానో కష్టపడుతున్నారు. ఇది ప్రేక్షకుల మనసుకు హత్తుకుంటదనే గట్టి నమ్మకం ఉంది అన్నారు. ప్రేరణ ఆరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ నిర్మిస్తున్నారు. మన పురాణాలతో అనుసంధానం చేయబడిన ఎన్నో రహస్యాలను ఇది వెలికితీస్తుంది. ఈ సినిమా ఓ ప్రత్యేక అనుభూతి కలిగిస్తుంది. సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగస్ట్ 15న విడుదల చేయనున్నారు.



# 'తిరువీర్'కు బెస్ట్ యాక్టర్ అవార్డ్

కెరీర్ ప్రారంభం నుంచి విలక్షణ పాత్రలు, వైవిధ్యమైన సినిమాలు చేస్తూ నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న తిరువీర్. మసూద, పరేషాన్ వంటి చిత్రాలతో వెర్సటైల్ యాక్టర్ అందరి దృష్టిని ఆకర్షించారు. మసూద సినిమాలో తిరువీర్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు తిరువీర్ ప్రెస్టీజియస్ అవార్డును దక్కించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్అవార్డ్స్ వేడుక ఘనంగా జరిగింది. లెజెండ్రీ యాక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. గ్రహీత నందమూరి తారక రామారావు పేరు మీద సినిమాల్లో వివిధ కేటగిరిలకు అవార్డులను అందజేశారు. వీటిలో మసూద చిత్రంలో అద్భుతమైన నటనకుగానూ తిరువీర్ బెస్ట్ డెబ్యూ యాక్టర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇది ఆయన కెరీర్‌లో మరిచిపోలేని మైల్‌స్టోన్. మసూద సినిమా హారర్ థ్రిల్లర్. తిరువీర్‌తో పాటు సంగీత, కావ్య కళ్యాణ్ రామ్, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి ప్రధాన పాత్రల్లో నటించారు. సాయికిరణ్.వై దర్శకుడిగా పరిచయం అయ్యారు. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు.



# గౌరికృష్ణకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్'

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటీనటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఆర్వీ రమణమూర్తి, రాఘవి మీడియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నందమూరి మోహన్‌కృష్ణ, నందమూరి మోహనరూప, మురళీమోహన్, తెలుగు చలన చిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు దామోదర్‌ప్రసాద్, ప్రసన్నకుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి విజేతలకు అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో 'మా ఊరి పొలిమేర2' చిత్రానికి గాను బెస్ట్ ప్రొడ్యూసర్‌గా స్పెషల్ జ్యూరీ అవార్డును నిర్మాత గౌరీ కృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత గౌరీకృష్ణ మాట్లాడుతూ 'బెస్ట్ ప్రొడ్యూసర్‌గా ఇంతటీ ప్రెస్టీజియస్ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. మా చిత్రానికి వర్క్ చేసిన ప్రతి ఒక్కరూ చాలా కష్టపడ్డారు. ముఖ్యంగా సత్యం రాజేష్‌కి థ్యాంక్స్. అలాగే ఈ సక్సెస్‌లో భాగమైన నటీనటులు టెక్నీషియన్స్ అందరికీ స్పెషల్ థ్యాంక్స్' అని చెప్పారు.






# 'చావు కబురు చల్లగా' పూజా షురూ


షైన్ స్క్రీన్స్ 8వ చిత్రం, 'చావు కబురు చల్లగా' ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి డైరెక్టర్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా పూజా కార్యక్రమాలతో అఫీషియల్‌గా ప్రారంభమైయింది. డిఫరెంట్ వరల్డ్, యూనిక్ ప్రిమైజ్‌లో సెట్ చేయబడిన ఈ హార్రర్-మిస్టరీ మూవీ ఇప్పటికే ఆసక్తికరమైన లుక్‌తో సంచలనం సృష్టించింది. ఈ మూవీలో యాక్షన్ -హాల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, ఎవర్ ఛార్మింగ్ అనుపమ పరమేశ్వరన్ లీడ్‌రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ గ్రిప్పింగ్ నెగెటివ్ అందించబోతున్నారు. ఇద్దరు యాక్టర్స్ తమ కెరీర్‌లో ఇంతకు ముందెన్నడూ పోషించని పాత్రలతో సినిమాలపై ఎక్సయిట్మెంట్‌ని పెంచుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ జులై 11న ప్రారంభమై శరవేగంగా సాగనుంది. ట్యాలెంటెడ్ కాస్ట్ అండ్ క్రూతో పాటు యూనిక్ స్టోరీ లైన్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. కాస్ట్ అండ్ క్రూడిటేల్స్: షైన్ స్క్రీన్



ప్రొడక్షన్ నెం: 8, శ్రీమతి అర్చన ప్రెజెంట్స్, నిర్మాత: సాహు గారపాటి, రచన అండ్ దర్శకత్వం: కౌశిక్ పెగళ్లపాటి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, డీవీపీ: చిన్మయ్ సల్మాస్కర్, ప్రొడక్షన్ డిజైన్: మనీషా ఎ దత్, ఆర్ట్ డైరెక్టర్: డి శివకామేష్, ఎడిటర్: నిరంజన్ దేవరమానే, ఫైట్స్: జాషువా మాస్టర్, సహ రచయిత: దరహాస్ పాలకొల్లు, కో-డైరెక్టర్: లక్ష్మణ్ ముసులూరి, క్రియేటివ్ హెడ్: కనిష్క.జి, ప్రొడక్షన్ డిజైనర్: లంకా సంతోషి తదితరులు.

# క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'కోడి బుర్ర'

ఒకరికి ఒకరు, రోజాపూలు, స్నేహితులు, రాగల 24 గంటల్లో వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్ కొత్త మూవీ 'కోడి బుర్ర' హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి వీ4 క్రియేషన్స్ బ్యానర్‌లో కంచర్ల సత్యనారాయణ రెడ్డి, గట్టు విజయ్‌గౌడ్, చిన్ని చందు, వట్టం రాఘవేంద్ర, సముద్రాల మహేష్ గౌడ్ నిర్మిస్తున్నారు. చంద్ర శేఖర్ కానూరి దర్శకత్వం వహిస్తున్నారు. శృతి మీనన్, ఆరుషి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మహావీర్ మరో కీ రోల్ పోషిస్తున్నారు. కోడి బుర్ర సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ క్లాప్ నివ్వగా దర్శకుడు భరత్ కమ్మ స్క్రిప్ట్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, కోడి బుర్ర చిత్రాన్ని మా మిత్రులు నిర్మిస్తున్నారు. మంచి కథను, ఈ సినిమా కోసం ఎంచుకున్నారు. ప్రేక్షకుల్ని ఈ మూవీ ఆకట్టుకుని ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాం. హీరో శ్రీరామ్, హీరోయిన్ శృతి మీనన్, నిర్మాతలైన నా మిత్రులు, ఇతర టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారని అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, కోడిబుర్ర సినిమా క్రైమ్ థ్రిల్లర్ కథతో మీ ముందుకు రాబోతోంది. ఈ సినిమా టైటిల్ వినగానే మీకు ఒక ఐడియా వచ్చి ఉంటుంది. వీ4 క్రియేషన్స్‌లో ఈ సినిమా చేయడం సంతోషంగా ఉంది. శృతి మీనన్ తమిళ, మలయాళ భాషల్లో సినిమాలు చేసింది. ఆరుషి మంచి రోల్ చేస్తుంది. మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్‌కు థ్యాంక్స్ అన్నారు. హీరోయిన్ శృతి మీనన్ మాట్లాడుతూ, నేను తమిళ, మలయాళంలో సినిమాలు చేశారు. కోడి బుర్ర చిత్రంతో తెలుగులోకి అడుగు పెడుతున్నాను. తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రంతో పరిచయం కావడం సంతోషంగా ఉంది. కోడి బుర్ర సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అన్నారు. నిర్మాత గట్టు విజయ్ మాట్లాడుతూ, కోడి బుర్ర సినిమాను లాంఛనంగా ప్రారంభించుకున్నాం. ఈ నెల 22వ తేదీ నుంచి షూటింగ్‌కు వెళ్తున్నాం. హీరో శ్రీరామ్ ఈ కథ విన్న వెంటనే సింగిల్‌లో ఓకే చేశారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఒక మంచి మూవీ తో మీ అందరిముందుకు త్వరలోనే వస్తామని అన్నారు. హీరోయిన్ ఆరుషి మాట్లాడుతూ, కోడిబుర్ర చిత్రంలో నాకు నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్, డైరెక్టర్‌కు థ్యాంక్ అన్నారు.



# నిధి శెట్టికి భారీ అవకాశాలు

ఇంత గ్యాప్‌తో ఈ దూకుడేంది అమ్మడు? అయితే తాజాగా అమ్మడికి కేజీఎఫ్ రిలీజ్ అయిన రెండేళ్ల తర్వాత అవకాశాలు పుంజుకోవడం ఇంట్రెస్టింగ్. 'కేజీఎఫ్' హిట్‌తో కన్నడ బ్యూటీ నిధి శెట్టి పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. రెండు భాగాలు భారీ విజయం సాధించడంతో నిధి కెరీర్కి తిరుగుండదనుకున్నారంతా. అన్ని భాషల్లోనూ అవకాశాలు తథ్యమన్నారు. కానీ అమ్మడి కెరీర్ అలా సాగలేదు.. పాన్ ఇండియా సక్సెస్ ఉన్నా? పేరుకే తప్ప అవకాశాల పరంగా వెనుకబడే ఉంది. అయితే తాజాగా అమ్మడికి కేజీఎఫ్ రిలీజ్ అయిన రెండేళ్ల తర్వాత అవకాశాలు పుంజుకోవడం ఇంట్రెస్టింగ్. అవును ఇప్పుడు నిధికి వరుసగా తెలుగులో ఛాన్సులు అందుకుంటుంది. బెల్లంకొండ కొత్త ప్రాజెక్ట్.. హీరోయిన్ ఎవరో తెలుసా? ఇప్పటికే 'తెలుసు కదా' అనే ఓ సినిమా చేస్తుంది. ఇది సెట్స్‌లో ఉంది. ఇంతలోనే టాలీవుడ్ హంక్ రానా హీరోగా నటించనున్న కొత్త సినిమాలోనూ ఈ భామనే హీరోయిన్‌గా తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం రానా హీరోగా కిషోర్ అనే కొత్త కుర్రాడు దర్శకత్వంలో ఆర్కా మీడియా వర్క్స్ ఓ సినిమా నిర్మించేందుకు రెడీ అయింది. టాలీవుడ్‌లో కొందరు పేరున్న భామల్ని పరిశీలించినప్పటికీ వాళ్ల కన్నా నిధి అయితే ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా సూటువుతుందని దర్శకుడు భావించడంతో ఆమె ఎంట్రీ షురూ అయింది.



# 'ది బర్త్‌డే బాయ్' టీజర్

ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచి మారింది. కొత్తదనంతో కూడిన న్యూఏజ్ సినిమాలకు వాళ్లు పట్టం కడుతున్నారు. అందుకే దర్శకులు కూడా వారి పల్స్‌ను పట్టుకుని విభిన్నమైన కథలతో, వైవిధ్యమైన సినిమాలను తెరకెక్కిస్తున్నారు. తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతుంది. రవికృష్ణ సమీర్ మళ్లీ, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్‌డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మోహర్ రమేష్ విడుదల చేశారు. టీవీలో స్నేహితులు బాలుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఓపెన్‌అయిన టీజర్, ఆ తరువాత పలు ఎంటర్‌టైనింగ్ సన్నివేశాలతో కొనసాగుతుంది. టీజర్ చూస్తుంటే కొత్తదనంతో కూడిన సినిమాలా అనిపిస్తుంది. టీజర్ చూసిన ప్రతిఒక్కరూ సినిమా చూడాలనే ఉత్సకతను కలిగించేలా టీజర్‌కట్ వుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక కామెడీడ్రామా. చిత్రంలోని ప్రతిపాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతిపాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా వుంటుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఐదుగురు స్నేహితులకు ఎదురైన అనుభవాలు, వాటి పర్యవసనాలు చాలా ఆసక్తికరంగా వుంటాయి. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతోంది. ఒక మంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ నెల 19న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అన్నారు. రవికృష్ణ, సమీర్‌మళ్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకామని, రాజాఅశోక్, వెంకటేష్, సాయి అరుణ్, రాహుల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఐ.భరత్, డీఓపీ:సంకీర్త్‌రాహుల్, సంగీతం: ప్రశాంత్‌శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఆర్‌వంశీ. జి, ఎడిటర్: నరేష్ ఆడుపా, సింక్ సౌండ్ డిజైన్: సాయిమణిధర్‌రెడ్డి, సౌండ్ మిక్సింగ్: అరవింద్‌మీనన్, మేకప్ చీఫ్: వెంకట్‌రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు తదితరులు.



# ఎక్స్‌పైరీ తేదీ చూస్తున్నారా?



మార్కెట్లో ఏ వస్తువు కొన్నా.. దానిపై తయారీ తేదీ, గడువు తేదీలు కచ్చితంగా రాసుంటాయి. అవి ఎప్పుడు తయారయ్యాయి? ఎంతకాలం వరకు వినియోగించడానికి సురక్షితం? అనే విషయాల్ని ఇవి తెలియజేస్తాయి. అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్/ యూజ్ బై అని కూడా కొన్నిటి మీద రాసుంటుంది. చాలామంది ఇది, గడువు తేదీ ఒకటేనేమో అని పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు. లేబుల్‌ని సునిశితంగా పరిశీలిస్తే ఆ తేడాను ఇట్టే పసిగట్టేయచ్చంటున్నారు. మరి, అదేంటో తెలుసుకుందాం..

**రెండాంటి మధ్య తేడా ఏంటంటే...** మార్కెట్లో కొనే ఉత్పత్తులపై తయారీ, గడువు తేదీలు ఉంటాయన్న విషయం తెలిసిందే! అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్‌ని కూడా ఆయా సంస్థలు లేబుల్‌పై పేర్కొంటాయి. కానీ ఇది, గడువు తేదీ ఒకటేనేమోనని అనుకుంటారు కొందరు. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ అంటే...** ఒక ఉత్పత్తిని ఎన్ని రోజుల తర్వాత అస్సలు వాడకూడదో తెలియజేసే కాల పరిమితి. ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోవడమే కాదు.. అది హానికరం కూడా అని దీని అర్థం.

**అదే షెల్ఫ్ లైఫ్ విషయానికొస్తే..** ఉత్పత్తిని తెరిచిన తర్వాత.. దాని లేబుల్‌పై పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా సరైన నాణ్యతా ప్రమాణాలతో దాన్ని నిల్వ చేయడం/భద్రపరచడం చేస్తే అది ఎంత కాలం సురక్షితంగా ఉంటుందని తెలియజేసే సూచిక ఇది.

ఉదాహరణకు 12ఎం అని ఉంటే.. దానికి 12 నెలల షెల్ఫ్ లైఫ్ ఉందని అర్థం! సాధారణంగా దీన్ని ఉత్పత్తిపై 'యూజ్ బై' లేదా సెల్ బై అనే పదాలతో సూచిస్తారు.

షెల్ఫ్ లైఫ్ దాటినప్పుడు ఒకవేళ గడువు తేదీ మీరకపోయినా ఆయా ఉత్పత్తుల్ని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఆహారం, మందులు, కాస్మెటిక్స్. వంటి ఉత్పత్తుల్ని ఉపయోగించే క్రమంలో ఈ రెండు తేదీల్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. తద్వారా ఆహారం, అందంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

**నిల్వ చేయడమూ ముఖ్యమే!...** అయితే మార్కెట్లో కొన్ని ఉత్పత్తి ఏదైనా సరే.. వాటిపై పేర్కొన్న గడువు, షెల్ఫ్ లైఫ్ తేదీలకు అనుగుణంగా మన్నాలంటే దాన్ని నిల్వ చేసే లేదంటే భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు



తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే వాటి నాణ్యత తగ్గిపోయే ఆస్కారం ఉందంటున్నారు ఇందులోసం ఆయా ఉత్పత్తులపై పేర్కొన్న లేబుల్స్‌ని సునిశితంగా పరిశీలించాలంటున్నారు. ఉదా: ఫ్రిజ్‌లో పెట్టే ఉత్పత్తుల్ని లేబుల్‌పై పేర్కొన్న ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడం ముఖ్యం అలాగే ఆహారం, మందుల్ని ఫ్రిజ్‌లో లేదంటే బయట ఉంచినా.. సరైన నిల్వ ప్రమాణాల్ని పాటించాలి. ◻

# కృత్రిమ కాళ్లతో యోగా పాఠాలు !



**భవిష్యత్తుపై ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకోవాలనే ఆలోచనలతో ఆమె జీవితం అందంగా సాగిపోతోంది. అప్పుడే దురదృష్టవశాత్తూ ఓ ప్రమాదంలో తన రెండు కాళ్లనూ కోల్పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా అయితే, నిరాశలో కూరుకుపోతారు. జీవితం ఇక ముగిసిపోయిందనుకుంటారు. కానీ, హైదరాబాద్‌కి చెందిన అర్పితా రాయ్ మాత్రం కృత్రిమ కాళ్ల సాయంతో లేచి నిలబడటమే కాదు.. యోగాసనాలూ వేస్తోంది. శిక్షకురాలిగా మారి పదిమందికీ నేర్పిస్తోంది. ఆ స్ఫూర్తి ప్రయాణాన్ని తెలుసుకుందాం.**

కాళ్లు తడవకుండా సముద్రాన్నీ, కన్నీళ్లు కార్చకుండా జీవితాన్నీ దాటలేం.. మరి కష్టమొచ్చిందని జీవన ప్రయాణాన్ని ఆపేస్తే ఎలా? అందుకే, రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా నా బతుకే తలకిందులైన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రెండు కాళ్లూ లేకపోయినా నా అంతట నేను లేచి నిలబడగలుగుతున్నా. యోగా టీచర్‌గా మారి మరెంతో మంది జీవితాల్లో స్ఫూర్తి నింపాలనే లక్ష్యంతో సాగుతున్నా. మా స్వస్థలం పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంలోని బ్యారక్‌పూర్. కోల్‌కతాకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మా ఊరు. 2006 ఏప్రిల్ 21. ఆ రోజు సాయంత్రం ఇంటికి అవసరమైన సరకులు తేవాలని స్నేహితుడి బండి మీద బయలుదేరా. ఇక కాసేపట్లో గమ్యం చేరుకుంటాం అనుకుంటుండగా వేగంగా వచ్చిన ఓ బైక్ మమ్మల్ని గుద్దేసింది. ఆ వేగానికి రోడ్డు మీద పడిపోయాం. ఆ వెనకే వస్తోన్న లారీ నా రెండు కాళ్లమీదుగా వెళ్లడంతో నుజ్జయి పోయాయి. వెంటనే ఓ హాస్పిటల్‌కి తీసుకెళ్తే ప్రాథమిక చికిత్స చేసి, పెద్దాసుపత్రికి పంపించారు. అయితే, రెండు కాళ్లకూ ఆపరేషన్ చేయాలంటే లక్షల్లో డబ్బులు కావాలన్నారు. నాకంటే ఏడాది పెద్దయిన అన్నయ్యే మా కుటుంబానికి ఆధారం. చాలా కష్టపడితేనే కానీ డబ్బులు సర్దుబాటు కాలేదు. ఇందుకు పన్నెండు రోజుల సమయం పట్టింది. ఈలోగా గాంగ్రిన్ ఇన్ఫెక్షన్ ఎనభై శాతం ఒంటికి పాకేసింది. వాస్తవానికి ప్రమాదం జరిగిన వెంటనే శస్త్రచికిత్స చేస్తే ఒక కాలైనా ఉండేదేమో! కానీ రెండు కాళ్లూ మోకాలి కింది వరకూ తీసేయాల్సి వచ్చింది. మత్తు దిగాక విషయం తెలిసి గుండెలవిసేలా ఏడ్చా. కానీ, ఫలితం ఉండదని అర్థ మైంది. ఆపై నాలుగు నెలలకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యా.

**ఎవరి మీదా ఆధారపడొద్దని...** అందరు ఆడపిల్లల్లానే నాకూ కొన్ని కలలు ఉండేవి. ఎయిర్ హోస్టెస్‌గానో, మోడల్‌గానో రాణించాలని అనుకునేదాన్ని. ఆ దిశగా దారులు వేసుకుంటోన్న సమయంలోనే ఈ యాక్సిడెంట్ అంతా తలకిందులైంది. కొందరు జాలి చూపించేవారు. ఇంకొందరేమో నేనెప్పటికీ కుటుంబానికి భారమే అంటూ నిట్టూర్పులు విడిచేవారు. ఇవన్నీ నా మనసుకి బాధ కలిగించేవి. అయినా, ఎన్నాళ్లిలా ఏడుస్తూ కూర్చుంటా.. అందుకే నెమ్మదిగా వాస్తవాన్ని అంగీకరించడం మొదలుపెట్టా. వైద్యులు నా శరీరాకృతి దెబ్బతినకుండా ఉండటానికి రోజూ ఓ గంట నిలబడమన్నారు. పంటిబిగువునన బాధను భరిస్తూ చాలా కష్టంగా అలవరుచుకున్నా. మామూలు మనిషిని కావడానికి చక్రాల కుర్చీలోనే వెళ్లి ఉద్యోగ ప్రయత్నాలు చేశా. చివరికి ఓ కాల్ సెంటర్‌లో చేరా. నాకు ఇతరులపై ఆధారపడటం ఇష్టం ఉండేది కాదు. దీనికోసం నా శరీరం ఫ్లెక్సిబుల్‌గా ఉండాలని భావించా. ఇందుకు యోగా ఉపయోగపడుతుందని చెప్పడంతో కృత్రిమ కాళ్లతో సాధన చేయడం ప్రారంభించా.



**ఫొటోల్లో కాళ్లు కనిపించకుండా..** అంతా నీవల్ల కాదన్నారు. కానీ, ప్రయత్నలోపం ఉండకూడదని గట్టిగాఅనుకున్నా. మొదట చిన్నగా ఆరంభించా. ఆపై కిష్టమైె ఆసనాలూ వేయగలిగా. కొన్ని భంగిమ్మర వేయడం సాధారణ వ్యక్తులకైనా కష్టమే. అలాంటి వాటిపైనా నేను పట్టు సాధించగలగడం చూసి అంతా ఆశ్చర్యపోయేవారు. వాటిని ఇన్‌స్టాలో పోస్ట్ చేసేదాన్ని కొత్తల్లో నా కాళ్లు కనిపించకుండా స్కర్ట్‌లు, వదులు పానయంటు వేసుకుని ఉన్న ఫొటోలను మాత్రమే క్రాప్ చేసి అప్‌లోడ్ చేసేదాన్ని కానీ, తరవాత నన్ను నేను అంగీకరించగలిగితేనే ఇతరులూ ఇష్టపడతారని అర్థం చేసుకున్నా. అంతా అభినందించడంతో నాలో మరింత ఉత్సాహం వచ్చింది. నేనూ ఇతరులకూ బోధించ గలనన్న నమ్మకం వచ్చాక ఉపాధ్యాయ కోర్సులు చేశా. తరవాత యోగా టీచర్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డా. అలా 2019 నుంచి ఔత్సాహికులకు యోగా పాఠాలు నేర్పించడం ఆరంభించా. ఒకరిద్దరితో మొదలైన ఈ తరగతుల్లో కొవిడ్ ముందు నాటికి ఇద్దరు దివ్యాంగులతో సహా పాతికమంది విద్యార్థులు ఉండేవారు. వారీ విషయాన్ని మరికొంతమందితో చెప్పడంతో క్రమంగా ఆసంఖ్యపెరిగింది. అయితే, నేనిప్పుడు వినియోగిస్తున్న కృత్రిమ కాళ్లు మాన్యువల్ రకాలు. మైక్రోప్రాసెసర్, అండ్ అడ్వాన్స్‌డ్ లింబ్స్ ఖరీదైనవి కావడంతో ఇప్పటివరకూ కొనుక్కోలేక పోయా. భవిష్యత్తులో వాటి సాయంతో మరిన్ని అద్భుత ప్రయోగాలు చేయగలుగుతానని నమ్ముతున్నా. మరో పక్క యోగా సైకాలజీ, గైడెడ్ మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు పూర్తి చేశా. ఓ కార్పొరేట్ కంపెనీలో ఫుల్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా. మరో పక్క సాధారణ వ్యక్తులతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులూ, దివ్యాంగులు, కృత్రిమ కాళ్లతో నడిచే వ్యక్తుల కోసం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నా. సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్‌ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) పోలీసులకూ వర్క్‌షాపులు నిర్వహించా. దేశవిదేశాల్లోని వారికీ ఆన్‌లైన్ కాలేజీ, యోగా సమావేశాల్లో మోటివేషన్ స్పీచ్‌లనూ ఇస్తున్నా. ◻

# వానల్లో పెద్దవాళ్ల కోసం !

**ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.**

✦ కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరువెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.



✦ వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగుపడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు.

✦ వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్‌లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. ◻

# ఆకుకూరల గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణీ లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పుడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరేవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాపులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాపులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి. ◻

# లుక్ మార్చేద్దామా !

యువత అంటేనే సరదాలు, ఫ్యాషన్‌లు. తరచూ ఏదో ఒక పార్టీ ఉండనే ఉంటుంది. ఇలాంటప్పుడు అందరిలోనూ స్టైలిష్‌గా కనిపించాలని చేసే ప్రయత్నాలు ఒక్కోసారి సంతృప్తినివ్వవు. ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించి చూడమంటున్నారు నిపుణులు.


◆ పార్టీలకు ఎప్పుడూ ఒకే తరహా డ్రెస్సింగ్ స్టైల్ కచ్చితంగా బోర్ కొట్టేస్తుంది. ఫ్యాషన్ ట్రెండ్స్‌లో కాలానుగుణంగా వచ్చే మార్పుల్ని పసిగడితే చాలు. మీరు అప్‌టూడేట్‌గా ఉన్నట్లే. రానున్నవన్నీ వానలే కాబట్టి కాస్త ముదురు రంగుల్ని పూల డిజైన్లనీ ఎంచుకోండి. ఇవి పగటి పూటకైతే బాగుంటాయి. సంప్రదాయ కార్యక్రమాలకు పెప్లమ్ టాప్ లాంగ్ స్కర్ట్ చక్కటి ఎంపిక. రాత్రిళ్లు జరిగే వేడుకల్లో బ్లాక్ కో ఆర్డ్ సెట్ ధరించి గోల్డ్ మెటాలిక్ బెల్ట్ పెట్టేస్తే చాలు. మీ లుక్ అదుర్స్. లేదంటే గోల్డ్, సిల్వర్ షైనింగ్ లాంగ్‌గౌన్, దానికి జతగా లాంగ్ ఫ్లోరల్ ప్రింటెడ్ టాప్ కూడా వేసుకోవచ్చు.



◆ చాలామంది దుస్తుల మీద పెట్టిన శ్రద్ధ చెప్పుల మీద పెట్టరు. మీరూ ఆ తరహానే అయితే మారాలినసందే. వస్త్రధారణకు తగ్గట్టుగా చెప్పులను ఎంపిక చేసుకోవాలి. ప్యాంటు, షార్టులు వేసుకున్నప్పుడు బూట్లు, స్నీకర్స్ బాగుంటాయి. అలాగే డ్రెస్‌ల మీదకు హీల్స్ బాగా నప్పుతాయి. మీరు కట్టుకున్నవి సంప్రదాయ రకాలైతే జ్యూతీలకు మించినవి లేవు.

◆ దుస్తులెంత ఆకర్షణీయంగా ఉన్నా.. కాస్తయినా మేకప్ చేసుకోకపోతే ఇబ్బందే ఇప్పుడు గ్లాసీ, నేచురల్ మేకప్‌లే ట్రెండ్. వాటికోసం సింపుల్ ప్రొడక్ట్స్ వచ్చేశాయి. అలాంటివి ఎంచుకోండి అలాగే పెదాలకు లిఫ్‌స్టిక్, కళ్లకుకాజల్ మాత్రం మరచిపోకండి. ◻

# వీర హనుమ



రామభక్త హను మంతుడికి మాత్రమే ఉందని అందుకు పురికొల్పారు. ఇక మారుతి తన శక్తిని మననం చేసుకుని, వానరులకు ధైర్యం కలిగించేలా మహా రూపం ధరించాడు. ఒక దూత పాటించాల్సిన ఉత్తమ లక్షణాలను సముద్రాన్ని దాటడంలో చూపాడు. అతిథ్యం స్వీకరించమని కోరిన మైనాకుణ్ణి సున్నితంగానే తిరస్కరించి, ఆపై దీవించి సంతృప్తిపరిచాడు. కార్యదక్షతను పరీక్షించడానికి వచ్చిన నాగమాత సురసు యుక్తితో మెప్పించి ఆశీర్వాదం పొందాడు. తన వేగాన్ని నిరోధించబోయిన సింహికను సంహరించాడు. లంకలో అడ్డొచ్చిన లంకినిని దండించి, సీతమ్మ చెంతకు వెళ్లాడు. చూడగానే కంగారు పడక ఆమేనని తెల్చుకుని ధైర్యమిచ్చేలా శుభవచనాలు పలికాడు. శ్రీరాముడి దూతనని పరిచయం చేసుకుని రామయ్య గుర్తులు చెప్పి సీతమ్మ ఆశలకు జీవం పోశాడు. ఆమె వెలిబుచ్చిన సంశయాలకు చాలా వినయంగా 'అమ్మా! ఇటువంటి పనులకు అతి మామూలువారిని పంపిస్తారు. అతి సామాన్యుణ్ణి నేను. సుగ్రీవుడి దగ్గర నాకంటే అధికులు, నాతో సమానులు ఉన్నారే గానీ నాకంటే తక్కువ ఎవరూ లేరు. త్వరలోనే రామలక్ష్మణులు వానరసేన సమేతంగా లంకపై దండెత్తి రావణ సంహారం చేస్తారని సీతమ్మకు భరోసా కలిగించాడు. కార్యసాధనుడు ఎలా ఉండాలో చూపించాడు. రావణాసురుడి పుత్రుణ్ణి, మంత్రి ప్రహస్తుడి కుమారుణ్ణి అడ్డొచ్చిన వారిని సంహరించాడు. చాకచక్యంగా వ్యవహరించి రామణసభకు చేరుకుని లంకేశుడుకి రామ హెచ్చరికలు వినిపించి, రాక్షసుల ఆగడాలను తిప్పికొట్టి మరొక్కసారి సీతమ్మకు అభయం కల్పించాడు. ఆమె ఆశీర్వాదం తీసుకుని ఇవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. 'చూశాను సీతమ్మను'.. అనే ఒక్క మాటతో జాంబవ, సుగ్రీవ, అంగద వానర సైన్యానికి ఉత్సాహం కలిగించి, రామలక్ష్మణులకు ఉపశమనం కలిగించాడు. ఇలా సుందరకాండలో అడుగడుగునా వీరత్వం, సమయస్ఫూర్తి, వినయవిధేయుతలు ప్రదర్శించి వినయ విధేయ వీర హనుమగా నిలిచాడు. ◻

ఆధ్యాత్మికం

# నీటి పరి శుభ్రతకు ..



తాగ డానికి, వంటకు ఉపయోగించే నీళ్లు పరిశుభ్రంగా ఉంటేసగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివారించడానికి వాటర్ క్యాన్ తెప్పించుకుంటాం కదా! దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్లు పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవు తుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందిచ్చారు హానికరం కాదు. దీన్ని శుభ్రపరచ డమూ సులువే. ◻

# ఆరోగ్యానికి 'సూపర్ సిక్స్'

**ఆహారం ప్రపంచంలో అత్యున్నతమైనవిగా. సూపర్‌ఫుడ్స్‌కి పేరు. అసలు వీటిని ఎవరు, ఎప్పుడు ప్రచారంలోకి తెచ్చారో తెలియదు కానీ ఈ జాబితాలో చాలానే ఉన్నాయి. అకైబెర్రీ, అవకాడో, కాలే, మాచా వంటివి ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలం. అయితే, అదే స్థాయిలో న్యూట్రియంట్లను నింపుకొన్ని దేశీయన సూపర్‌ఫుడ్స్ ఏంటో చూద్దాం.**

**సూపర్‌ఫుడ్స్,,** ఈ మధ్యకాలంలో బాగా వినబడుతోన్న పదం. వీటిల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయనీ, దీర్ఘకాలిక వ్యాధుల్ని అదుపులో ఉంచుతాయనీ చెబుతున్నారు. అలాంటి వాటిల్లో ఎక్కువగా విదేశీ రకాలే కనిపిస్తున్నాయి కానీ, వాటికి దేశీయ ప్రత్యామ్నాయాలూ ఉన్నాయంటారు పోషక నిపుణులు.

**అకై బెర్రీ-ఉసరి..** చూడడానికి అచ్చం నల్లనద్రాక్షలా ఉండే అకై బెర్రీ, ఉసిరి రెండు ఒకే రకమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న శక్తివంతమైన సూపర్‌ఫుడ్‌లు. విటమిన్ సి నిల్వల్లో అకై బెర్రీని మించిన ప్రయోజకారి ఉసిరి. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఉసిరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలూ నిండుగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల్నే కాదు.. కాలేయ ఆరోగ్యం, అధికబరువుని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది.





**మాచా మునగ ...** మాచా అనేది నీడలో పెరిగే లేత తేయాకుని సంప్రదాయ పద్ధతుల్లో చేసే పొడి. తీపి, చేదు, వగరు కలగలిపిన రుచిలో ఉండే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి సెల్ డ్యామేజీని నిరోధించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలోనూ కీలకంగా పనిచేస్తాయి. దీనికి భారతీయ ప్రత్యామ్నాయాన్ని మునగాకు అందిస్తుంది. ఇందులో కీలక విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో పాటు తోణ శక్తినిందించే గుణాలూ ఎక్కువే. అందుకే దీన్ని పోషకాల పవర్‌హౌస్ అని పిలుస్తారు.

**చియా సీడ్స్-సబ్జాగింజలు..** చియా గింజల్నే మెక్సికన్ సీడ్స్ అని కూడా అంటారు. వీటిల్లో ఫైబర్, ఒమేగా-3 సమృద్ధిగా ఉంటాయి. ఒంట్లో వ్యాధినిరోధకతను పెంచుతాయి. ఈ గింజలు జిగురుగా ఉండటం వల్ల వీటినెక్కువగా స్మూతీలు, సాధారణ పుడ్డింగ్‌లను చిక్కబరచడానికి వాడతారు. అయితే వీటి కంటే ఖరీదు తక్కువగా ఉండే సబ్జా గింజల్ని దేశీయ సూపర్‌ఫుడ్‌గా వినియోగించొచ్చని అంటున్నారు నిపుణులు. ఎక్కువ ప్రొటీన్, తక్కువ కెలొరీలు ఉన్న ఇవి ఒంట్లో వేడిని నియంత్రించడంతోపాటు అవసరమైన శక్తినీ ఇస్తాయి. ఈ గింజల్లో ఐరన్ ఫైబర్ పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థ పనితీరునీ మెరుగుపరుస్తాయి.



**కాలే- పాలకూర ...** కాలే సూపర్ ఫుడ్ మాత్రమే కాదు. వంటకాలకు ప్రత్యేక రుచినీ అందిస్తుంది. దీనికి ప్రత్యామ్నాయం అదే విధమైన పోషకాలు, రుచితో ఊడిని ఇండియన్ సూపర్‌ఫుడ్ పాలకూర. విటమిన్ ఎ,సి,కెలతో పాటు ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. బచ్చలికూర కూడా కాలేకు గొప్ప ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అదే విధమైన ఆరోగ్య ప్రయోజనాలనూ, రుచినీ అందిస్తుంది.



**క్వినోవా- ముతక గోధుమ రవ్వ ...** ప్రొటీన్, ఫైబర్‌లు ఎక్కువ ఉండే క్వినోవాను తీసుకోవడం మంచిదే కానీ, దానికి ప్రత్యామ్నాయంగా ముతక గోధుమ రవ్వనూ వాడుకోవచ్చు. ఇందులో మెగ్నీషియం, ఐరన్, బి విటమిన్లతో పాటు ప్రొటీన్, ఫైబర్, పలు రకాల ఖనిజ లవణాు దండిగా ఉంటాయి. క్వినోవాలనే ముతక గోధుమ రవ్వ కూడా తొమిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రొటీన్ ఆహారం. శాకాహారులు మంచి ఎంపిక.



**మకా వేర్లు :** పెరూ దేశానికి చెందిన మకా వేర్లు అంతర్జాల ట్రెండింగ్ ఆహారాల్లో సూపర్‌ఫుడ్‌గా దూసుకుపోతున్నాయి. ఇవి మెనోపాజ్ దశలో హార్మోన్ల అసమతుల్యతను సరిచేయగలవు. మెదడు ఆరోగ్యాన్నీ, జీవనక్రియల్నీ మెరుగుపరుస్తాయి. మన దేశంలో దొరకడం కాస్త కష్టమే. లభించినా ఖరీదు ఎక్కువే. అయితే దీనికి ప్రత్యామ్నాయంగా శతావరిని వాడొచ్చు. దీన్నే ఆస్పరాగస్ అని కూడా అంటారు. ఇది మాకా వేర్లకంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ థయామిన్, విటమిన్ సి.ఇ.కె. క్యాల్షియం, ఇనుము మాంగనీస్ వంటి పోషకాలు ఎక్కువ. ఒత్తిడి, కుంగుబాటుల్ని అదుపులో ఉంచుతుంది. అజీర్తి, గుండెల్లో మంట మూడ్ స్వింగ్స్ వంటివాటిని తగ్గి)స్తుంది. ◻



# వరల్డ్‌కప్ ఆఫ్ ది టోర్నీగా 12 మంది

## అత్యధికంగా భారత్ నుండి ఆరుగురికి స్థానం

### అఫ్ఘానిస్థాన్ నుండి ముగ్గురు ఎంపిక



**ఢిల్లీ:** ఇటీవల దిగ్విజయంగా ముగిసిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రటించింది. ఈ ఎడిషన్‌లో వివిధ దేశాలకు చెందిన జట్లు నుండి టీ 20 వలర్డ్ కప్ టోర్నీలో ప్రతిభ కనపరచిన మొత్తం 12 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఇందులో అత్యధికంగా టీమిండియాకు చెందిన ఆరుగురు ప్లేయర్లు ఉండటం విశేషం. తర్వాత ఆఫ్ఘనిస్థాన్ జట్టు నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇంకా వెస్టిండీస్, ఆస్ట్రేలియా,దక్షిణాఫ్రికా నుండి ఒక్కొక్క రు ఉన్నారు. టీమిండియా నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్ పాండ్య, అక్షర పటేల్, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్‌కు టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో స్థానం దక్కిందిన వీరితో పాటు రషీద్ ఖాన్, ఫజల్లా ఫరూకీ, అన్రీచ్ నోకియా, మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్, రహ్మానుల్లా గుర్బాజ్ ఉన్నారు. కాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టోర్నీలో అదరగొట్టాడు. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ టోర్నీలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 157.70 స్ట్రైక్ రేట్‌తో 257 పరుగులు చేశాడు. అందేలో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా సూపర్-8లో ఆస్ట్రేలియాపై ఆడిన మ్యాచ్‌లో 41 బంతల్లో 92 పరుగులతో ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలెట్‌గా నిలిచింది. టిమిండియా ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్య ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా హీరో అయ్యాడు. ఈ టోర్నీలో ఆల్ రౌండర్‌గా తన పాత్ర అద్భుతంగా పోషించాడు. 144 పరుగులు బాదాడు. అంతే కాకుండా బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్టు పడగొట్టాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ టోర్నీలో 100+పరుగులు, 10+వికెట్టు తీసిన ఏకైక భారత్ ప్లేయర్‌గా పాండ్య నిలిచాడు. అలాగే ఆఫ్ఘనిస్థాన్ ప్లేయర్ రహనుల్లా గుర్బాజ్ ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్థాన్‌కు శుభారంభాలు అందిసూన మంచి స్కోర్లు నమోదు చేశాడు. ఆఫ్ఘన్ ఆడిన 8 మ్యాచ్‌ల్లో 281 పరుగులు చేసి టాప్‌లో నిలిచాడు. వెస్టిండీస్‌కు చెందిన నికొలస్ పూరన్ ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు తమ జట్టు సెమీస్‌కు చేరకపోయినా, గ్రూప్ దశలో పూరన్ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. ఈ టోర్నీలో 228 పరుగులతో రాణించాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై 98 పరుగులు ఇన్నింగ్నే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉంది. భారత్ కు చెందిన మిస్టర్ 360 ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ టీమిండియాకు మిడిలార్డర్‌లో కీలకంగా మారాడు. ఈ టోర్నీలో 199 పరుగులతో రాణించాడు. ముఖ్యంగా సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 47 పరుగుల ఇన్నింగ్స్ జట్టుకు ఎంతో ఉపయోగపడింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ బ్యాట్, బంతితో ఆకట్టుకున్నాడు. ఏకంగా 164 స్ట్రైక్ రేట్‌తో 169 పరుగులు చేశాడు. ఇటు బౌలింగ్ లోనూ స్టోయినిస్ తన మార్క్ చూపించాడు. బంతితో రాణిస్తూ 10 వికెట్టు పడగొట్టాడు. భారత్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ కీలకమైన మ్యాచ్‌ల్లో జట్టును ఆదుకున్నాడు. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 3 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టిన అక్షర్, ఫైనల్‌లో జట్టు ఆపదలో ఉన్నప్పుడు బ్యాటింగ్‌కు దిగాడు. ఈ మ్యాచ్‌లో 47 పరుగులు బాది జట్టు మంచి స్కోర్ సాధించడంలో కీలకమయ్యాడు. మొత్తంగా 92 పరుగులు, 9 వికెట్లు పడగొట్టాడు. ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఈ టోర్నీలో అద్భుతాలు సృష్టించింది. కెప్టెన్సీలో ఆకట్టుకున్న రషీద్ బౌలర్‌గానూ తన కర్తవ్యం నిర్వర్తించాడు. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. టీమిండియా ఛాంపియన్‌గా నిలవడంలో జస్ప్రిత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైనప్పుడల్లా నేనున్నా అంటూ బ్రేక్ ఇచ్చాడు. ఈ టోర్నీలో 4.17 ఎకనమీతో బౌలింగ్ చేసి 5 వికెట్లు నేలకూల్చాడు. దీంతో బుమ్రాకు మ్యాన్ ఆఫ్ టోర్నీ అవాడ్డు దక్కింది. భారత్‌కు చెందిన మరో పేసర్ గన్ అర్షదీప్ సింగ్ టీమిండియా తరపున ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. 7.16 ఎకనమీతో 17 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇక ఆఫ్ఘనిస్థాన్ బౌర్ ఫజల్లా ఫరూకీ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా అర్షదీప్‌తో సమానంగా నిలిచాడు. ఫరూకీ ఈ టోర్నీలో 17 వికెట్టు పడగొట్టి ఆఫ్ఘనిస్థాన్ విజయాల్లో కీలకంగా మారాడు.

# రాయల్ ఛాలెంజర్స్ కోచ్‌గా దినేశ్ కార్తిక్



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 కోసం తమ జట్టులోన మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తిక్‌ను రాయల్ ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గాను, మెంటార్‌గా నియమిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. 'మా కీపర్‌కు మళ్లీ జట్టులోకి స్వాగతం. దినేశ్‌ను ఇప్పటి నుండి కొత్త రోలలో చూడబోతున్నారు. క్రికెట్ నుండి మనిషిని దూరం చేయవచ్చు కానీ, మనిషి నుండి క్రికెట్‌ను కాదు. మా జట్టు బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా ఎంపికయ్యాడు. అతడు మా జట్టులో 12వ మెంబర్' అని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం పేర్కొంది. కాగా దినేశ్ కార్తిక్ 2024 ఐపీఎల్ సీజన్‌లోనే ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాడు.

# 6 నుండి జింబాబ్వేతో టి 20 సిరీస్

## టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసిన వారం రోజుల్లోనే టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కోసం భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వే పర్యటించనుంది. జింబాబ్వే క్రికెట్ జట్టుతో తలపడే టీమిండియాకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. ఈ నెల 6వ తేదీ నుండి ఈ పర్యటన మొదలు కానుంది. జింబాబ్వేలోని హరారే వేదికగా ఈ నెల 6, 7, 10, 13, 14 తేదీల్లో ఆ దేశ జట్టుతో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీరిస్ కోసం సీనియర్లు హార్థిక్ పాండ్య, సూర్య కుమార్ యాదవ్, రుషిబ్ పంత్, అక్షర్ పటేల్‌కు విశ్రాంతి కల్పిస్తూ టీమిండియా జట్టు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో వారిని జింబాబ్వేతో తలపడే భారత్ జట్టులో పరిగణలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సీనియర్ల గైర్హాజరీతో శుభమన్ గిల్ టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వరల్డ్ కప్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లలోని రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్ ఈ సిరీస్‌కు ఎంపికయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని సభ్యులు యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, సంజు శాంసన్ కూడా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే కొత్తగా జట్టులోకి వచ్చారు.

## అథ్లెటిక్స్ ఛాపియయన్‌లో..

# స్వర్ణాలతో మురిసిన తెలుగు రాష్ట్రాలు

**ఢిల్లీ:** జాతీయ సీనియర్ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు తెలంగాణకు ఒక స్వర్ణం, ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణం, ఒక రజతం లభించాయి. హర్యానాలోని పంచ్‌కులాలో జరిగిన మహిళల విభాగంలో ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హార్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల సమాహారమైన హ ఎప్టాథ్లాన్‌లో తెలంగాణ క్రీడాకారిణి అగసార నందిని పసిడి పతకాన్ని దక్కించుకుంది. నందిని ఓవరాల్‌గా 5,806 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది.

మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో అంతర్జాతీయ అథ్లెట్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజి జ్యోతి 100 మీటర్లు హార్డిల్స్ ఫైనల్ రేసును 13.06 సెకన్లలో ముగించి విజేతగా నిలిచింది. పురుషుల 200 మీటర్ల విభాగంలో ఆంధ్రప్రదేవ్‌కు చెందిన నలుబోతు షణ్ముగ శ్రీనివాస్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్లోన షణ్ముగ 20.95 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్తానాన్ని పొందాడు.




# భారత్ చేతికి టెస్ట్ ట్రోఫీ

## 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. బెంగుళూరులోని చెపాక్ వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో చివరి రోజు సోమవారం దక్షిణాఫ్రికా విధించిన 37 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని భారత్ మహిళల జట్టు వికెట్ నష్టపోకుండా ఛేదించింది. షెఫాలీ వర్మ 24 పరుగులు, సతీష్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచ మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి కంగా 603 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారత్ బ్యాటర్లలో షఫాలీ వర్మ 205 పరులుగులతో డబుల్ సెంచరీ చేసి చెలరగగా, స్మృతి మంధాన 146 పరుగులు, రిచా ఘోష్ 86 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం దక్షిణాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకు ఆలౌట్ కావడంతో పాలోన్ గండం దాటలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా 8 వికెట్లతో దెబ్బతీసింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో సునే లూస్ 109 పరుగులు, వోల్వార్ట్ 109 పరుగులుతో సెంచరీలు చేసి రాణించారు. భారత్ బౌలర్లలో దీప్తీ శర్మ, గైక్వాడ్, రాణా తలా రెండు వికెట్లు పడగొట్టగా, షఫాలీ వర్మ, హర్మాన్ ప్రీత్ కౌర్ తలా వికెట్ సాధించారు. ఈ క్రమంలో ఫాలో ఆడిన సఫారీలు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ స్వల్ప 37 పరుగుల లక్ష్యాన్ని ఊదిపడేసిన భారత్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో 10 వికెట్లతో సత్తా చాటిన స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# మహీంద్రా అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జులై 1:** దేశీయ దిగ్గజ వాహన తయారీ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ జూన్ 2024లో అమ్మకాల పరంగా బలమైన వృద్ధిని సాధించినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తం దాని వాహన అమ్మకాలు ఈ నెలలో 69,397 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇది ఎగు మతులతో సహా 11% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా వీటిలో ఎస్‌యువి వాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపించ డంతో దేశీయ మార్కెట్లో ఈ విభాగంలో 40,022 వాహానాలను విక్రయించారు. అంటే ఇది దాదాపు 23%వృద్ధి చెందింది. అదే మొత్తంగా ఎగుమతులతో కలిపి చూసుకుంటే ఈ విభాగంలో 40,644 వాహనాలను విక్రయించారు. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజయ్ నక్రా మాట్లా డుతూ, జూన్ చాలా ముఖ్యమైన నెల. గత యేడాది ఇదేనెలతో పోలిస్తే అమ్మకాలు 11% వృద్ధి చెందాయి. త్వరగా అన్ని కొత్త మోడల్‌లను వినియోగదారుల అభిరుచులకు అను గుణంగా విడుదల చేయడా నికి సిద్ధంగా ఉన్నాము. దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో అప్పటి వరకు కొత్త సాంకేతికతతో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని పలు మోడళ్లను తీసుకొస్తామనిచెప్పారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మహీంద్రా గ్రూప్ ఎండి, సిఇఒ అనీష్ షా మాట్లాడుతూ, కంపెనీ తన ఎలక్ట్రిక్ వెహికిల్ ఆర్మ్ మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ లిస్టింగ్ కోసం 2030 టైమ్‌ఫ్రేమ్‌ను పరిశీలి స్తోందని చెప్పారు.

# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, జులై 1:** వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధర గరిష్టంగా రూ.32 వరకు తగ్గింది. ఢిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగి వచ్చింది. కొత్త ధరలు సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రధాన నగరాల్లో వాణిజ్య సిలిండర్ కొత్త ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో రూ.1,872, విజయవాడలో రూ.1,832, విశాఖపట్నంలో రూ.1,704, ముంబైలో రూ.1,598, కోల్‌కతాలోరూ.1,756, చెన్నైలో రూ.1,809, బెంగళూరులో రూ.1,724, తిరువనంతపురం రూ.1,676గా ఉన్నాయి. కొన్ని నెలలుగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం విదితమే. జూన్ 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు సహా ఇతర వ్యాపారులకు దీంతో ఊరట లభిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్-సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీ నెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.855, విజయవాడలో రూ.844, విశాఖపట్నంలో రూ.811గా ఉంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 112 పాయిం ట్లు పెరిగి 24,123 పాయింట్ల వద్ద నిలివగా, బిఎస్ఇ సెన్సెక్స్ 443 పాయింట్లు పెరిగి 79,476 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. దాంతో మార్కెట్లు ఆల్‌టైమ్ హై చేరుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టరులన మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. టెక్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, టైటాన్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీల స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్‌బ్యాంకు, సన్‌ఫార్మా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి, హిండాల్కో, రిలయన్స్, సిప్లా వంటి కంపెనీల షేర్లు నష్టా ల్లోకి జారుకున్నాయి.

# సిల్వాన్ ప్లైబోర్డ్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లో సిల్వాన్ ప్లైబోర్డ్ కంపెనీ ఐపిఒకు వచ్చింది. కంపెనీ ఐపిఒ షేర్లు 20శాతం ప్రీమియం ధరతో ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇలో రూ.66 వద్ద మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ నమోదు చేశాయి. అలాగే లిస్టింగ్ జరిగిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు ఇంట్రాడేలో అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. వాస్తవా నికి కంపెనీ ఒక్కో షేరును గరిష్టంగా రూ.55 ధర వద్ద ఇష్యూ చేసింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 24 నుంచి జూన్ 26 వరకు తెరిచి ఉంచ బడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.28.05 కోట్లను సమీకరించింది. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సిల్వాన్ ప్లైబోర్డ్ షేర్లు దాదాపు 5శాతం పెరిగి రూ.69.20కి చేరుకున్నాయి. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తానినన కంపెనీ వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించిం ది. అలాగే ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.11 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇతర కేటగిరీలు 75.42శాతం సబ్‌స్క్రైబ్ అయ్యా యి. పెట్టుబడిదారుల కోసంలాట్ పరిమాణాన్ని కంపెనీ 2వేల షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.